సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 13

సోమవారం | 4 నవంబర్ 2024 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం తదియ రా.8.59, అనూరాధ ఉ.7.00 వర్జ్యం మ.12.54 నుంచి 2.35 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.08 నుంచి 12.53 వరకు

## టీబీ నివారణలో భారత్
# అద్భుత పురోగతి

● వినూత్న రీతిలో ప్రయత్నాల వల్లే టీబీ తగ్గుదల ● అంకితభావం, వినూత్న పద్ధతుల్లో కృషి ఫలితంగానే సాధ్యమైంది ● ఉమ్మడి స్ఫూర్తితో టీబీపై పోరాటాన్ని కొనసాగిస్తాం ● ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ స్పందన



6లో

టీబీ (క్షయ) నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృాఎషి చేస్తూనే ఉంటామని ఆయన వెల్లడించారు. అంకితభావం, వినూత్న రీతిలో ప్రయత్నాల ఫలితంగానే దేశంలో టీబీ తగ్గుదలకు కారణమని అన్నారు. ఇకపై కూడా ఉమ్మడి స్ఫూర్తితో టీబీ రహిత భారత్ కోసం పోరాడతామని అన్నారు.

## ఝార్ఖండ్‌లో అధికారంలోకి వస్తే..
# ఉమ్మడి పౌర స్మృతి

● యూనిఫాం సివిల్ కోడ్‌కు గిరిజనులను దూరంగా ఉంచుతాం ● అక్రమ వలసదారులతో గిరిజన జనాభా తగ్గిపోతోంది ● చొరబాటుదారులను తరిమి కొడతాం ● రాంచీ ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ● సంకల్ప్ పత్ర పేరుతో బీజేపీ మ్యానిఫెస్టో విడుదల


6లో

ఝార్ఖండ్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న చొరబాటుదారులను తరిమికొడతామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. సోరెన్ ప్రభుత్వ పాలనలో అక్రమ వలసదారుల సంఖ్య ఎక్కువ అవుతున్నందు వల్ల సంతాల్ పరగణాలో గిరిజన జనాభా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చట్టం తెస్తుందని తెలిపారు.

## కేంద్ర మంత్రి సురేశ్ గోపిపై కేసు

● అంబులెన్స్‌లో ఉత్సవానికి హాజరయ్యారని అభియోగాలు ● కేరళలో ప్రసిద్ధమైన ఉత్సవం త్రిశ్శూర్ పూరం ● కేంద్ర మంత్రి కోసం ఉత్సవానికి అంతరాయం కలిగించినట్లు ఆరోపణలు



6లో

## తండ్రి హంతకురాలితో ప్రియాంక

● వయనాడ్ ఉప ఎన్నిక ప్రేమ, ద్వేషాల మధ్య జరుగుతున్న పోరాటం ● కోపంతో ద్వేషంతో కాదు.. వినయం, ఆప్యాయతతో రాజ్యాంగాన్ని రాశారు ● దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం జరుగుతోంది : ప్రియాంక


6లో

## మరో తుపాను
# ప్రమాదం




● బంగాళాఖాతంలో అల్పపీడనం
● వాతావరణ పరిశోధనా శాఖ వెల్లడి

వరదల నుంచి కోలుకుంటున్న ఏపీకి మరో బ్యాడ్ న్యూస్. రెండు వారాల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడబోతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీనివల్ల కొన్ని జిల్లాల్లో సాధారణం నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## రెండో రాజధానిగా
# ఓరుగల్లు

● హైదరాబాద్ తర్వాత రెండో నగరం వరంగల్ ● రోడ్లు రైల్వే ఇతర మౌలిక వసతుల సైతం ఉన్నాయి ● త్వరలో ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుంది ● రెవెన్యూ, హౌసింగ్, పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


3లో

వరంగల్.. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత పెద్ద సిటీ. ఇక్కడ రోడ్లు, రైల్వే, ఇతర మౌలిక వసతులు ఉన్నాయి. కాస్త దృష్టిపెడితే.. ఎయిర్‌పోర్ట్ కూడా అందుబాటులోకి వస్తుంది. ఇలాంటి సిటీపై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వరంగల్లు రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్లు తెలంగాణ రాష్టనికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.

## బీసీ గణనపై అగ్రకులస్తుల పెత్తనమే



● చర్చనీయాశంగా మారిన మేడ్చల్ జిల్లా బీసీ గణన సమావేశం ● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, జంగయ్య యాదవ్ మినహా పాల్గొన్నది అగ్రకులస్తులే ● మండలి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డిలతో ● వేదికపై ఉన్నవారు రెడ్డి వెలమ, బ్రాహ్మణ నాయకులే

వివరాలు-3లో

## ఉపాధ్యాయులతోనే
# సమగ్ర సర్వే


3లో

● శ్రమకు తగిన వేతనం కూడా చెల్లిస్తాం ● పాఠశాల సమయం ముగిసాకనే సర్వే ● ఇంటికి వెళ్ళి అడగాల్సిన 50 ప్రశ్నలపై అవగాహన కల్పించాలి ● జిల్లాల కలెక్టర్లు, మంత్రులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్

## జమిలి ఎన్నికలకు
# మేం వ్యతిరేకం


6లో

● ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉంది
● డీఎంకేతోపాటు బీజేపీపై టీవీకే అధినేత విజయ్
● జిల్లా ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులతో తొలిసారి సమావేశం
● పార్టీ బలోపేతంపై 26 తీర్మానాల ఆమోదం

## ఇరాన్‌కు
# అమెరికా అడ్డు


6లో

● బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు గల్ఫ్‌కు పంపిన అమెరికా
● వ్యూహాత్మక బాంబర్లను పశ్చిమాసియాకు తరలింపు

అమెరికాకు చెందిన భారీ యుద్ధ విమానాలు బి-52 స్ట్రాటోఫొర్ట్రెస్‌లు పశ్చిమాసియాకు చేరుకున్నాయి. అమెరికా సైన్యానికి చెందిన సెంట్రల్ కమాండ్ ఈ విషయాన్ని ప్రకటించింది.

## రైతుల పంటను ప్రభుత్వమే
# కొనుగోలు చేస్తుంది

● రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.
● ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి
● రైతులకు అందుబాటులోకి రానున్న ధాన్యం గోదాములు



3లో

రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రము లోని పాల్ సబ్ పల్లి రోడ్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పిఎస్ సి ఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభోత్సవం చేశారు.

## భారత్ ఘోర
# ఓటమి

● 25 పరుగులతో కివీస్ విజయం
● మూడో టెస్టులోనూ భారత్ ఓటమి
● చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్

### భారత్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించిన కివీస్


9లో

న్యూజిలాండ్ చేతిలో 0-3 తో వైట్ వాష్ కు గురైన భారత జట్టు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కోల్పోయి రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 62.50 శాతంతో తొలి స్థానానికి చేరుకుంది. టీమిండియా 58.33 శాతంతో సెకండ్ ప్లేస్లో ఉంది. శ్రీలంక (55.56) మూడో స్థానంలో ఉంది. భారత్పై టెస్టు సిరీస్ను నెగ్గిన కివీస్ 54.55 శాతంతో నాలుగో ప్లేస్‌కు చేరింది. ఇక ఆ తర్వాత దక్షిణాఫ్రికా 54.17 శాతంతో ఐదో స్థానంలో కొనసాగుతోంది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఐదున రాష్ట్రానికి రాహుల్ రాక

- మహారాష్ట్ర ఝార్ఖండ్ ఎన్నికలు ఉన్నప్పటికీ తెలంగాణకు వస్తున్నారు
- ఇచ్చిన మాట ప్రకారం బీసీ కుల గణన ప్రారంభమవుతుంది
- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఈనెల 5వ తేదీన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి విచ్చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల ప్రచారం లో బిజీ షెడ్యూల్ ఉన్న తెలంగాణ కు రాహుల్ గాంధీ వస్తున్నారు. కుల గణన కు అత్యంత ప్రాధాన్యం ఉన్నందున రాహుల్ వస్తున్నారు, 5వ తేదీన సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ కు వస్తున్నారు. బిజీ షెడ్యూల్ ఉన్నందున రాహుల్ గంట సేపు మాత్రమే ఉంటారు.కుల గణన లో ఎలాంటి అంశాలు ఉండాలో సూచించాలన్నారు.కుల ఘనన అత్యంత ప్రాధాన్యత గా కాంగ్రెస్ పార్టీ స్వీకరించింది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో కుల ఘనన చేపట్టి ఆయా వర్గాల జనాభా ప్రకారం సంపద పంపిణీ జరగలన్నది రాహుల్ గాంధీ ఆలోచన. కులగణన ఎన్నో దశాబ్దాల తర్వాత జరుగుతున్నది.కుల ఘనన జరిగితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది.

ఇందులో అనేక ప్రశ్నలు పొందుపరచడం జరుగుతోంది.. ఇంకా ఎలాంటి అంశాలు ఉంటే సమగ్రంగా మరింత లోతుగా ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంతుంది..ఇలాంటి చరిత్మాక ప్రాధాన్యత గా ఉన్న కుల ఘనన కు అన్ని వర్గాలు సహకరించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు చాలా పట్టుదలతో ఈ కార్యక్రమాలను చేపడుతున్నారు తెలంగాణ కుల ఘనన దేశానికి ఆదర్శంగా ఉండాలని సూచించారు.



# రుణమాఫీని ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:రుణమాఫీ చేస్తానని, రైతుబంధు పెంచి ఇస్తానని వాగ్దానాలన్నీ చేసి, ఇవ్వాళ పెంచిన రైతు భరోసా కాదుకదా ఉన్న రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ ప్రభుత్వం. డాక్టర్ కె. లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డ్ సభ్యులు నేడు తేదీ 3 నవంబర్ 2024న హైదరాబాదులో ప్రకటన విడుదల చేశారు. రైతులకు రైతు బంధు రాదు, రుణమాఫీ పూర్తి కాదు, బోనస్ బోగస్ అయిపాయె, పంటలు కొనే దిక్కు లేదు. పత్తి రైతులకు మద్దతు ధర లేదు. రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే సమయంలో రేషన్ కార్డు ఆధారంగా ఇచ్చారా? మాఫీకి, దీనికి లింకు పెట్టడం ఏమిటి..? అధికారం కోసం రైతు భరోసా ఎకరానికి రూ. 15,000 ఇస్తామని మాయ మాటలు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక రైతు భరోసాను పక్కనబెట్టి రోజుకో మాట మాట్లాడుతూ రైతులను మోసం చేస్తోంది.కాంగ్రెస్ వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న రేవంత్ రెడ్డి.. ఆ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షలు ఎప్పుడూ నిర్వహించారో చెప్పే దమ్ముందా? గతేడాది శాసనసభ ఎన్నికలకు ముందు అక్టోబర్ లో అశోక్ నగర్ కు వచ్చి ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి విద్యార్థులకు నమ్మబలికారు. దాదాపు ఏడాది పూర్తైంది. రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చినందుకు అశోక్ నగర్ కు రావాలి. విద్యార్థులే వాళ్లకు సన్మానం చేస్తారు. జల్సాలపై జల్సాలు చేస్తూ తెలంగాణకు దమ్మిడీ ఉపయోగం లేని విదేశీ పర్యటనల్లో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల్లో 25 విదేశీ పర్యటనలు కాంగ్రెస్ నాయకులు చేశారు. రైతుబంధు ఇవ్వడానికి, రుణమాఫీ చేయడానికి పైసలు లేవు కానీ మీ విదేశీ పర్యటనలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయ్? అధికారంలోకి రాగానే అభయహస్తం దరఖాస్తుల పేరుతో హడావిడి చేసి కోటి మందికి పైగా ప్రజలను క్యూ లైన్లలో ఇబ్బందులు పెట్టిన రేవంత్ సర్కార్. అప్లై చేసుకున్న పది నెలలు అవుతున్నా ఇప్పటివరకు పథకాల అమలు లేదు. ఇచ్చిన అభయహస్తం దరఖాస్తులు ఏమయ్యాయో కూడా తెలియదు.

పథకాలను అమలు చేయకుండా రోజుకో డైవర్షన్ తెరపైకి తెస్తూ హైడ్రామా' చేస్తూ కాలయాపన చేస్తున్న చిట్టి నాయుడు. రైతుభరోసా కోసం అన్నదాతలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు, బ్యాక్‌లాగ్ పోస్టుల కోసం గురుకుల అభ్యర్థులు, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు. పసి పిల్లల నుంచి పండు ముసలి వరకు రోడ్లపైకి తీసుకురావడమేనా నువ్వు చెప్పిన ప్రజా పాలన? కొత్త ప్రాజెక్టులు నిర్మించకుండా..! ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా..! రైతుల రుణమాఫీ చేయకుండా..! రైతు భరోసా ఇవ్వకుండా..!! పోలీసులు ధర్నాలు చేయడం చరిత్రలో ఇదే మొదటిసారి కావచ్చు. గతంలో ఎన్నడూ కూడా ఇలాంటి ఘటనలు చూడలేదు.రాష్ట్ర సంపద సృష్టికి కాకుండా, కాంగ్రెస్ నాయకుల ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరం. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదం. పాలన చేతకాని అసమర్థులు రాష్ట్రాన్ని పాలిస్తుంటే ఇట్లనే ఉంటది. తేమ పేరుతో అడ్డగోలుగా కొర్రీలు పెట్టి పత్తి కొనకుండా నిరాకరించగా, అకాల వర్షాలతో రైతులకు మరిన్ని కష్టాలు తెచ్చాయి. 420 హామీల అమలు చేతకాక రోజుకో డ్రామా ఆడుతున్న తుగ్లక్ రేవంత్. కాంగ్రెస్ అసమర్థ పాలనలో చిన్న పిల్లల దగ్గరినుంచి పండు ముసలి వరకు ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం, ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామంటూ నిరుద్యోగులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసలు రంగు పది నెలల్లోనే బయటపడింది..కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగితలో దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితులు నెలకొనడమే దీనికి నిదర్శనం. కాంగ్రెస్ అంటేనే బోగస్ అని మరోసారి రుజువయిందని పేర్కొన్నారు.






# బీసీల యుద్ధం మొదలైంది

- ఓసీల ఓట్లు మాకు వద్దు
- మా ఓట్లు మీరు అడగవద్దు
- మా ఓట్లు మేమే వేసుకుంటాం అధికారంలోకి వస్తాం
- అగ్రకుల ఉన్నతాధికారులు బిసి అధికారులను వేధిస్తున్నారు
- రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను పెట్టి గెలిపించుకుందాం
- భవిష్యత్తులో తెలంగాణలో బీసీలదే రాజ్యాధికారం
- మోడీ కుల గణన చేస్తావా? రాజీనామా చేస్తావా?
- బ్రాహ్మణులు వైశ్యులు బీసీలతో కలిసి రావాలి
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో బీసీ యుద్ధం మొదలైందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో నిర్వహించిన బీసీ గర్జన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు తెలంగాణ రాష్ట్రంలో గత డెబ్బై సంవత్సరాలుగా బీసీలకు జరిగిన అన్యాయంపై ప్రసంగించారు రాజ్యాధికారంలో బీసీల వాటాను సాధించుకునేంతవరకు బీసీ కులాల అందరేకమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉద్వేగపూరితంగా ప్రసంగిస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ కులగనన చేస్తావా లేకపోతే ప్రధాని పదవికి రాజీనామా చేస్తావా అని సవాల్ విసిరారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం జనాభా బీసీలు ఉంటే రెడ్డిలు 43 మంది, వెలమలు 13 మంది ఎమ్మెల్యేలు ఉండడమేమిటి అని ప్రశ్నించారు. 60 శాతం జనాభా గల బీసీలు రాజ్యాధికార వాటాలో పనికిరారా అని ప్రశ్నించారు. రైట్ టు రీ కాల్ కు అగ్రకులాల ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని ప్రశ్నించారు. తనను ప్రజలు ఎమ్మెల్సీగా దిగిపొమ్మంటే ఈ క్షణమే రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఎవరి దయా దక్షిణం వల్ల తాను ఎమ్మెల్సీ కాలేదని బీసీ కులాల వారు ఓట్లేస్తేనే తాను ఎమ్మెల్సీగా గెలుపొందాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వన్లు ప్రవేశపెట్టడం మూలంగా ఓసి కులాల ఉన్న నిరుపేదలకు సైతం అన్యాయం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రశ్నిస్తే ప్రభుత్వం తమకు పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో అగ్రకులాల్లో ఉన్న సంపన్న వర్గాలు పేద వర్గాల ఉద్యోగాలు గద్దర్ల తన్నుకుపోతున్నారని ఆరోపించారు. అగ్రకులంలో ఉన్న బ్రాహ్మణులు వైశ్యులు బీసీ కులాలతో కలిసివస్తే తమకు రాజ్యాధికారంలో వాటాతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

బీసీల సమావేశం ఒక నియోజకవర్గానికే పరిమితం కాదని 19 నియోజకవర్గాల్లో సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీల హక్కుల విషయాన్ని సమాజం దృష్టికి తీసుకువస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల యుద్ధం ఇప్పుడే మొదలైందని ఇది అంతం ఆరంభమేనని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగఫలాలు దక్కాల్సిన ముఖ్య ఉద్దేశమే తమ పోరాటం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చిరంజీవులు, కోలా జనార్ధన్, మాజీ ఎమ్మెల్సీ నేతి విద్యాసాగర్, పూల రవీందర్, బీసీ నాయకులు చెరుకు సుధాకర్, ఆకుల లలిత, సంగెం సూర్యారావు, నిమ్మల వీరన్న, వెంకట రాజయ్య, సైదులు, కొండ దేవయ్య, ఆర్. చలపతిరావు, ఆకుల బాలకృష్ణ, గంగుల అంజలి, జమాల్ పూరి రాజు, ఈశ్వరయ్య, కోటయ్య, అర్జున్, మహేష్, అమృతం సత్యం దుర్గం రవీందర్, గుజ్జ కృష్ణ, వడ్డే జానయ్య, రాజు యాదవ్, మారం శ్రీనివాస్, ఒంటరి వెంకటేశ్వర్, జిల్లా రాములు, జయంతి, చామకూర రాజు జెర్రిపోతుల రాములు తదితరులు పాల్గొన్నారు.





# పీవీ నరసింహారావు పేరున జిల్లా ఏర్పడాలి

- అందరం కలిసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చింది
- గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలంగాణ ఉద్యమంలో ప్రజలది కీలక పాత్ర
- తెలంగాణ ప్రతిఫలాలు అందరికీ రావాలి
- సమస్యలు లేని తెలంగాణ కావాలి
- గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలు చెప్పే స్వేచ్ఛ ఉంది
- పౌర సమాజం ముచ్చట కార్యక్రమంలో
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అందరం కలిసి కొట్లాడుతూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీగా నియమితులైన తరువాత తొలిసారిగా హుజురాబాద్ విచ్చేసిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం "పౌర సమాజంతో మాట ముచ్చట" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పౌర సమాజం నుంచి వివిధ రంగాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని, తమ సమస్యలను, అభిప్రాయాలను ప్రొఫెసర్ కోదండరాంతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం ప్రజల సమస్యలు, అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరం కలిసి కొట్లడితేనే తెలంగాణా రాష్ట్రం వచ్చింది. అటుకులు బుక్కి నేనే తెచ్చిన అంటే అది అబద్ధం. కార్మిక, కర్షక, సబ్బండ వర్గాలు కొట్లడితేనే తెలంగాణ వచ్చింది. మనం అందరం కలిసి కొట్లాడితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కానీ గత పది సంవత్సరాలు మనం ఆ విషయం మరిచిపోయాం. గత ప్రభుత్వంలో మన పోరాట చరిత్రను గుర్తు చేసుకునే అవకాశం ఇవ్వలే.. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో గత పదేళ్లు మనమే పరాయి వాళ్ళం అయినాం. కానీ ఈ రోజు మనం మన చరిత్రను గుర్తు చేసుకునే అవకాశం ఉంది. ప్రజాస్వామ్య వాతావరణం కోసమే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నాం. ఈరోజు మనం నేరుగా సచివాలయానికి వెళ్లి మన సమస్యను చెప్పుకోవడానికి వీలు ఉంది. సభలో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో సమస్యల పరిష్కారం కోసంతో నేను, హరగోపాల్ గారు చర్చించాము. విద్యా కమీషన్ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి గారితో సుదీర్ఘంగా చర్చించాము. ఈ ప్రభుత్వంలో సంప్రదింపులు జరిపే స్వేచ్ఛా వాతావరణం ఉంది. మన సమస్యలను వినడానికి సిద్ధంగా ఉన్నారు. గత ప్రభుత్వపు అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రం తీవ్ర అప్పులపాలై ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద పైసలు అన్ని అటు మళ్లిస్తే నీళ్ళు రాలే కానీ అప్పు మీద పడ్డది. విద్యుత్ రంగంలో అప్పులే. అన్ని రంగాల్లో అప్పులు చేసారు. రాష్ట్రం మొత్తం అప్పుల పాలైంది. అప్పు తెచ్చిన వాటికి వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టు తో అప్పు మీద పడ్డది కానీ నీళ్లు రాలేదు. మిషన్ భగీరథ ద్వారా 50 వేల కోట్ల అప్పు మీద పడ్డది. ఎలక్ట్రసిటీ మీద తెచ్చిన అప్పు ఆ సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడింది. ఈ సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. మా వంతుగా వివిధ రంగాల్లో జరగాల్సిన పునఃనిర్మాణంపై విధివిధానాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సూచిస్తున్నాము. ఇవన్నిటినుండి బయటపడడానికి కృషి చేస్తున్నాం. పది నెలల్లో ప్రభుత్వానికి అవసరం అయ్యే సూచనలు చేశాం. గుప్పెడు మంది నాయకులు ఆస్తులు సంపాదించుకున్నారు. తెలంగాణ పునఃనిర్మాణానికి కావాల్సిన వాటి కోసం కృషి చేస్తున్నాం. అప్పులతో విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి జరిగే ఈ కృషిలో మనమందరం కలిసి ఉండాలి. ఇలాంటి సమావేశాలు హుజూరాబాద్ లో ఇంకా జరగాలి. మనకేం కావాలో మనమే ప్రభుత్వాన్ని అడుగుదాం. ఈ రోజుకు నాకు ఎమ్మెల్సీ పదవి అంటే అది నా వ్యక్తిగతం కాదు, మీ సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి అది ఒక సాధనం మాత్రమే. అంబేద్కర్ భవన నిర్మాణానికి నా వంతు సహకరిస్తాను, తోడ్పాటు అందిస్తాను." హుజూరాబాద్ లో సమావేశాలు నిర్వహించుకోడానికి భవన నిర్మాణం కోసం ఎమ్మెల్సీ నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. నలుగురు కలిసి మాట్లాడుకోవడం అనేది సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తుంది. సమాజానికి ఇలాంటి సమావేశాలు అవసరం. పీవీ జిల్లా సాధనకు ఇలాటి సమావేశాలు అవసరం అని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు.



# 9న సీ ప్లేన్ సర్వీస్ లాంచ్

- సీఎం చంద్రబాబు శ్రీశైలం పర్యటన
- శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలో ఉన్న స్థలాలకు మహర్దశ

నంద్యాల: సీఎం చంద్రబాబు శ్రీశైలం పర్యటన నేపథ్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఇప్పటికే సిఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నూతనంగా చేపట్టనున్న(సీప్లేన్) నీటి విమానం లాంచ్ లో భాగంగా సీఎం చంద్రబాబు విజయవాడ నుండి నల్గొండ ప్రాంతంలోని ఎస్.ఎల్.బి.సి వద్దకు చేరుకొని అక్కడి నుండి నీటి విమానంలో ప్రయాణించి శ్రీశైలం పాతాళగంగకు వద్ద ల్యాండ్ అవనున్నట్లు జిల్లా అధికారుల ద్వారా సమాచారం తెలుస్తోంది . నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 9న ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. శ్రీశైలం పాతాళగంగలోని కృష్ణానది , బెజవాడ ప్రకాశం బ్యారేజీ ల్యాండింగ్ పాయింట్లుగా సీ ప్లేన్ సర్వీసును లాంఛనంగా ప్రారంభించనున్నారు. దీంతో శ్రీశైలం ప్రాజెక్టుకు ఆ పరిధిలో ఉన్న స్థలాలకు మహర్దశ పట్టనుంది. ఈ ప్లేన్ సర్వీస్ కోసం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కృషి చేశారు. సీఎం చంద్రబాబు సందర్శించనున్న ప్రాంతాలలోని రోప్ వే, బోట్ తదితర ప్రాంతాలను సంబంధిత అధికారులను ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ రాజకుమారి. పాతాళగంగ చేరుకొని సీప్లేన్ వచ్చే ప్రాంతాన్ని బోట్ లో ప్రయాణించి జిల్లా కలెక్టర్ రాజకుమారి పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాటు త్వరగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు శ్రీశైలం మలన్న క్షేత్రంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టుగా శ్రీశైలాన్ని తిరుమల తరహాలో ఆధ్యాత్మికంగాను అటు పర్యాటకంగాను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఈ (సీప్లేన్) నీటి విమానం పర్యాటకంగా అభివృద్ధికి ఎంతగానో దోహదం చేసేందుకు ముందడుగుగా చెప్పవచ్చు. ఇప్పటికే సీప్లేన్ ఏర్పాటుకు కృష్ణా నదిపై అనువైన ప్రాంతాల కోసం ఏరోడ్రోమ్ ఎయిర్ పోర్ట్ అధికారులు, నీటిపారుదల, పర్యాటక, అటవీశాఖ అధికారులు కలిసి పరిశీలించారు.



# ఇరిగేషన్.. ఇండస్ట్రీ.. ఇదే మా నినాదం

- భోగాపురం - మూలపేట మధ్య కోస్టల్ కారిడార్
- జిల్లాలో టైటానియం కాంప్లెక్స్ ఏర్పాటుకు సన్నాహాలు
- వలసల నివారణే లక్ష్యం
- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం :వలసలను నివారించడమే ధ్యేయంగా శ్రీకాకుళం జిల్లా సమగ్రాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్పోర్టు, మూలపేట పోర్టులను అనుసంధానిస్తూ కోస్టల్ కారిడార్ నిర్మాణానికి డిపిఆర్ లు రూపొందిస్తున్నామని అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిపై గతంలో ఏ సీఎం కూడా జిల్లా అధికారులతో రివ్యూ చేసింది లేదని, జిల్లాలోని చాలా సమస్యల పరిష్కారానికి రివ్యూలో సీఎం తీసుకున్న నిర్ణయాలను వివరించారు. వివరాలు రామ్మోహన్ నాయుడు మాటల్లోనే.. ఇరిగేషన్, ఇండస్ట్రీ ఈ రెండు మా ప్రాధాన్యతలు. జిల్లాలో నాలుగు ప్రధాన నదులున్నాయి. వీటిపై గడిచిన ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. వంశధార పేజ్ 2, స్టేజ్ 2 పనులను జూన్ 2025 నాటికి పూర్తి చేయడమే లక్ష్యం. 19 టీఎంసీలు నీటిని నిలవచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. నాగావళి, వంశధార నదుల అనుసంధానం పూర్తి చేస్తాము. ఇందులో 5000 ఎకరాలు ముంపునకు గురికాకుండా కొత్త డిజైన్లు రూపొందించమని, భూసేకరణ సమస్యలు పరిష్కరించమని చెప్పాము. ఆఫ్షోర్ ప్రాజెక్టు కోసం నూతన డిపిఆర్ వెయ్యమన్నాము. పలాస మండలంలో కేదారిపురం వద్ద మూడు కిలోమీటర్ల పైప్ లైన్ వేసి పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు మంచినీటిని అందిస్తాము. బహుద నది పై పలు కీలక పనుల కోసం రూ.30 కోట్లు అవసరం. ఈదుపురంలో ఎత్తిపోతల పథకం, 11 ఓపెన్ హెడ్ చానల్స్, పైడిగం ప్రాజెక్టు అభివృద్ధికి ఈ నిధులు వెచ్చిస్తాం. జిల్లాకి టైటానియం కాంప్లెక్స్ :మూలపేట పోర్టు సమీపంలో పదివేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉంది. ఇక్కడ ఫార్మా హబ్, బయోటెక్ హబ్ నిర్మిస్తాం. ఏడాదిలో పోర్టు పూర్తవుతుంది. 20వేల కోట్ల టర్నోవర్ జరిగేలా బీచ్ సాండ్ ప్రాజెక్టులు కూడా అభివృద్ధి చేస్తాము. 20వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వస్తాయి. ఇసుక నుంచి ముఖ్య ఖనిజాలను వేరు చేసే టైటానియం కాంప్లెక్స్ ను ఇక్కడ స్థాపిస్తాము. మూలపేట సమీపంలో ఎయిర్పోర్టు నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎమ్ఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుచేసి సూక్ష్మ పరిశ్రమలను ప్రోత్సహిస్తాము.

# తెలంగాణలో జరిగే కులగణన దేశానికి ఆదర్శమయ్యేలా ప్రణాళిక జరగాలి

- హై కోర్ట్ ఆదేశాల మేరకు కులగణన కోసం డెడికేటెడ్ కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలి
- కుల గణనపై గాంధీభవన్‌లో నిర్వహించిన విస్తృత స్థాయి మేధావుల , సామాజిక కార్యకర్తల సమావేశంలో వెల్లడించిన బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో త్వరలో చేపట్టబోయే సామాజిక ఆర్థిక రాజకీయ కులగణన సర్వే పై వెల్లువవుతున్న అనుమానాలను నివృత్తి చేసే విధంగా సామాజిక కార్యకర్తలు కుల సంఘాల నాయకులు మేధావులతో గాంధీ భవన్లో విస్తృత స్థాయి సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయడంపై బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ హర్షం వ్యక్తం చేసారు.. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనివిధంగా విస్తృతమైన ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించి ప్రజాక్షేత్రం నుండి వెల్లువవుతున్న అనుమానాలను, ప్రస్తుత సమాచార సేకరణ ఫార్మాటులో చేయాల్సిన మార్పులను సమీక్షించుకోకపోవడం కులగణనపై ప్రభుత్వ నిబద్ధతపై స్పష్టపరుస్తుందన్నారు.. కులగణనను సంపూర్ణంగా విజయవంతం చేయడానికి తెలంగాణ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని మీడియాతో మాట్లాడుతూ తెలియజేశారు..ఇదే తరుణంలో హై కోర్ట్ ఆదేశాల మేరకు కులగణన కోసం డేడికేటెడ్ కమీషన్ ను సత్వరమే ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయంగా నష్టం జరిగినా కులగణన విషయంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టపరుస్తూ తన దృఢమైన సంకల్పంతో రాహుల్ గాంధీ తెలంగాణలో కులగణనను నిర్వహిస్తూ అందులో వెల్లడయ్యే అభిప్రాయాలను తెలుసుకోవడానికి ఈనెల 5వ తేదీన హైదరాబాద్కు విచ్చేస్తున్న తరుణంలో గాంధీ భవన్లో కమిటీకి తమ నివేదికను అందజేశారు. కులగణన జరుగుతున్న ప్రస్తుత సమయంలో సర్వే పూర్తి అయ్యేవరకు ప్రజలకు, ప్రభుత్వానికి అందుబాటులో ఉండేలా న్యాయ నిపుణులతో, సివిల్ సొసైటీ సభ్యులతో ఎక్స్పర్ట్ కమిటీలను ఏర్పాటు చేయాలని కమిటీకి తెలిపారు.. సర్వే కొనసాగుతున్నంత కాలం గాంధీ భవన్ కేంద్రంగా హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలన్నారు.. సర్వేకు సంబంధించిన అంశాలపై వ్యాసాల ద్వారా టీవీ,,పేపర్ సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారాన్ని కల్పించాలని కోరారు.. గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ప్రభుత్వం వెల్లడించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.. గత సర్వేలో 30 లక్షల మంది వివరాలు నిక్షిప్తం కాకపోవడాన్ని ప్రస్తుత ప్రభుత్వం పరిగణన లోకి తీసుకొని గతంలో జరిగిన తప్పులు మరలా దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానిగా బిసి ఉన్నప్పటికీ దేశంలో ఈడబ్ల్యూఎస్ కోటా ,మహిళా బిల్లులో ఎస్సీ ఎస్టీ మహిళలకు మాదిరిగా బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించడంలో మోడీ విఫలమయ్యారన్నారు.. గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అనేక పర్యాయాలు బీసీ రాజ్యాధికార సమితి కులగణన కోసం అనేక ధర్నాలు నిర్వహించినప్పటికీ, స్వయంగా ప్రధాని మోడీకి సదరు నివేదికను వ్యక్తిగతంగా కలిసి అందజేసినా ఇప్పటికీ జరగాల్సిన దేశ జనగణనలో బీసీల ఘనలను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేకపోవడాన్ని తీవ్రమైన నష్టంగా పరిగణిస్తున్నామన్నారు.. ఇదే తరుణంలో తెలంగాణ ప్రభుత్వం దేశ జనగణనలో ప్రత్యేకంగా బీసీ జనాభాను లెక్కించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధాని మోడీకి లేఖ రాయడం అభినందిందగిన విషయమని అన్నారు.. ఈ కార్యక్రమంలో అనేక కుల సామాజిక సంఘాలతో పాటు మేధావులు మరియు బిసి రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి పద్మావతి ప్రధాన కార్యదర్శి దుర్గేష్ , ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌కు పేర్ని స్ట్రాంగ్ కౌంటర్


- పవన్ బెదిరింపులకు వైసీపీ కార్యకర్తలు భయపడరు
- అధికారం లేకపోయినా వైసీపీ కార్యకర్తలు కాలర్ ఎగరేసుకుని బతుకుతున్నారు
- ఎన్ని కేసులు పెట్టినా వైసీపీ జెండాను వదిలేది లేదు
- జనసేన కార్యకర్తల గురించి పట్టించుకోండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పవన్ కల్యాణ్ తాజాగా వైసీపీకి చేసిన హెచ్చరిక పై ఆ పార్టీ నేతలు సీరియస్ గా స్పందిస్తున్నారు. పవన్ బెదిరింపులకు వైసీపీలో ఏ ఒక్కరూ భయపడేది లేదని తేల్చి చెబుతున్నారు. రాష్ట్రంలో మహిళల పైన జరుగుతున్న ఘటనల పైన పవన్ స్పందించకపోవటాన్ని ప్రశ్నిస్తున్నారు. టీడీపీ నేతలు జనసేన కేడర్ పైన దాడులు చేస్తుంటే వారి మానసిక క్షోభ పవన్ కు పట్టదా అని మాజీ మంత్రి పేర్ని నాని నిలదీసారు. పవన్ ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేసారు. ఉప ముఖ్యమంత్రి తాజాగా వైసీపీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల పైన పేర్ని నాని ఘాటుగా స్పందించారు. అధికారం లేకపోయినా వైసీపీ జెండా మోసిన కార్యకర్తలు దర్జాగా బతుకుతుంటే, జనసేన కార్యకర్తలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారని వ్యాఖ్యానించారు. టీడీపీ నేతలు జనసేన కార్యకర్తలతో కాళ్లు పట్టిస్తున్నారని, కొడుతున్నారని..పవన్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి వైసీపీ కార్యకర్తలను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ రోజు వేధించే వారికి తాము పది రెట్లు తిరిగి అధికంగా ఇస్తామని హెచ్చరించారు. అధికార మదంతో కూటమి నేతలు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఎంత కొట్టినా, తిట్టినా వైసీపీ జెండా మోయకుండా ఎవరూ ఆపలేరన్నారు. తమ పార్టీ కార్యకర్తల చిత్తశుద్ధి అలాంటిదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అరెస్టులు చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా.. వైసీపీ కార్యకర్తలు భయపడే వారు కాదని చెప్పారు. చంద్రబాబు, పవన్ తమ తల్లికి, చెల్లికి ఆస్తులు ఇచ్చారా అని పేర్ని నాని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఎంత మంది చెల్లెళ్లు ఉన్నారో ఎవరికైనా తెలుసా అంటూ నాని ఎద్దేవా చేసారు. తమకు ఎన్ని సీట్లు ఎన్నా లేకపోయినా పోరాడుతామని చెప్పుకొచ్చారు. వైసీపీ శ్రేణులను ఎంత వేధించినా తగ్గేదే లేదని పేర్ని నాని తేల్చి చెప్పారు.

# డ్రోన్ల సాయంతో అక్రమ ఇసుక రవాణాకు చెక్

- ఇసుక మాఫియా ఆగడాలకు బ్రేక్
- తెరమీదకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఇసుకాసురులకు ఎన్టీఆర్ జిల్లా పోలీసులు అడ్డుకట్టకు సర్వసన్నద్ధమయ్యారు. నంది గామ, కంచికచర్ల ప్రాంతాల్లో కృష్ణానదిలో అక్రమంగా ఇసుకను తోడి.. నిల్వ చేసి హైదరాబాద్కు తరలిస్తున్న ఇసుక మాఫియా ఆగడాలకు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజ శేఖర బాబు బ్రేక్ వేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెరమీదకు తీసుకువచ్చారు. డ్రోన్‌లతో పహారా కు రంగం సిద్ధం చేశారు. ఇసుక క్వారీలు, ఇసుక డంప్లు, అక్రమ రవాణ ట్రిప్పర్లపై నిఘా పెంచారు. క్షణ క్షణం ఈ అక్రమాలపై కంట్రోల్ కమాండ్ సెంటర్ నుంచి తనిఖీ చేస్తూ.. అధికారులను అలెర్ట్ చేసే పనిని ప్రారంభించారు. 17 చెక్‌పోస్టుల ఏర్పాటు..రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న ఉచిత ఇసుకను సామాన్య ప్రజలకు అందకుండా దళారులు అక్రమంగా దారి మళ్లించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని, అధిక ధరలకు అమ్ముతున్నారనే సమాచారంతో ఎన్టీఆర్ జిల్లా పోలీసులు అప్రమత్తం అయ్యారు. అక్రమ ఇసుక రవాణ నియంత్రణపై ఫోకస్ పెట్టారు. ఈ మేరకు టాస్క్ ఫోర్స్, ఎస్. బి, లా అండ్ ఆర్డర్ అధికారులు, సిబ్బందితో పలు ప్రత్యేక బృందాలను విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు నియమించారు. 17 చెక్ పోస్ట్ లను కూడా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఈ బృందాలతో పాటు సాంకేతికత పరిజ్ఞానం ఆధారంగా డ్రోన్ కెమెరాలతో పహారాకు రంగం సిద్ధం చేశారు. సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ..స్టాక్ యార్డులు, చెక్ పోస్ట్ ల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటన్నిటినీ కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేశారు. టిప్పర్ల జీపీఎస్ లను కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేశారు. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందిస్తారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ స్వయంగా కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తూ ఎక్కడా అక్రమంగా ఇసుక నిల్వలు లేకుండా , అక్రమ రవాణ జరగని రీతిలో అధికారులకు అప్రమత్తం చేస్తున్నారు. అనదికారిక ఇసుక డంప్ లను నిల్వ చేసినా, అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రాజ శేఖర బాబు హెచ్చరించారు.



## హరీష్‌కు పోటీగానే కేటీఆర్ పాదయాత్ర..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటూ ప్రకటించడంపై తాజాగా ఎంపీ అరవింద్ స్పందించారు. నిజామాబాద్ జిల్లాలోని పార్టీ కార్యాలయంలో అరవింద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో గాల్లో లెక్కలేస్తూ పరిపాలన సాగించిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి, కుటుంబ పాలన సాగించిన పార్టీగా బీఆర్ఎస్ కు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటూ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని, కేటీఆర్ పాదయాత్ర చేస్తే చీపుర్లు, చెప్పులతో స్వాగతం పలికేందుకు ప్రజలు రెడీగా ఉన్నారన్నారు. రాజకీయాలలో అహంకార భావం పనికిరాదని, కేటీఆర్ కు అహంకారం ఏం మేరకు ఉండాలో అంతకుమించి ఉందంటూ ఘాటుగా విమర్శించారు. కేటీఆర్ పాదయాత్ర చేపట్టే ముందు తనది పాదయాత్రనా లేక పదవుల యాత్రనా అంటూ స్పష్టం చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎక్స్పైరీ డేట్ వచ్చేసిందని, అందుకే హరీష్ రావు పాదయాత్ర ప్లాన్ చేసుకునే పనిలో ఉండగానే, కేటీఆర్ అందుకు పోటీగా పాదయాత్రకు సిద్ధమవుతున్నారన్నారు. కేటీఆర్ నిర్వహించే పాదయాత్ర కుటుంబ కలహాల పాదయాత్రగా అభివర్ణించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అఘాయిత్యాలు ప్రజలు ఇంకా మరువలేదని, బీజేపీ పాలిత రాష్ట్రాలలో తామిచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, హామీలను అమలు చేసే ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచి రూ.500 బోనస్ వెంటనే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు అరవింద్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం, నిజామాబాద్ జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జిల్లాకు స్కూలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఎంఐఎం పార్టీపై అరవింద్ తీవ్ర విమర్శలు చేశారు.



# ఉపాధ్యాయులతోనే సమగ్ర సర్వే

● శ్రమకు తగిన వేతనం కూడా చెల్లిస్తాం ● పాఠశాల సమయం ముగిసాకనే సర్వే ● ఇంటికి వెళ్లి అడగాల్సిన 50 ప్రశ్నలపై అవగాహన కల్పించాలి ● జిల్లాల కలెక్టర్లు, మంత్రులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వేపై రాష్ట్ర ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. కుల గణనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే ప్రకటించింది. నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ మొదలుకానుంది. అయితే ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేయనున్నారు అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరించడం పై జిల్లాల కలెక్టర్లు, మంత్రులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను సమర్థవంతంగా నిర్వహించాలని భావించిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. సమగ్ర ఇంటింటి సర్వే పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరుస రివ్యూలు చేస్తున్నారు. కులగణన కోసం స్కూల్ టైమింగ్ ముగిసిన తరువాత ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. పాఠశాల సమయం ముగిసిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు రోజుకు 5 నుంచి 7 ఇళ్లలో వివరాలను సేకరించేలా ప్లాన్ చేయాలని సూచించారు. సమగ్ర సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు తగిన వేతనం ఇస్తామన్నారు. వారు ప్రజల ఇంటికి వెళ్లి అడగాల్సిన 50 ప్రశ్నలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా సూపర్ వైజర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించి తగిన సూచనలు చేయాలన్నారు.నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే మొదలవుతుంది. గతంలో కేసీఆర్ హయాంలో తెలంగాణలో సమగ్ర కుటుంబసర్వే నిర్వహించారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ, నిజామాబాద్ లో ఇచ్చిన డిక్లరేషన్ ప్రకారం ఇంటింటి సర్వే చేపడుతోందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఒక్కో ఇంటికి వెళ్లి దాదాపు 50 ప్రశ్నలు అడిగి పూర్తి వివరాలు సేకరిస్తారు. దీన్ని సమగ్ర, సామాజిక, ఆర్థిక సర్వేగా పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో రెండు నుంచి మూడు వారాల్లో సర్వే పూర్తి చేస్తారు. ఆ వివరాలు వారం నుంచి పది రోజుల్లో కంప్యూటరీకరణ చేయనున్నారు.

# రెండో రాజధాని ఓరుగల్లు

● హైదరాబాద్ తర్వాత రెండో నగరం వరంగల్ ● రోడ్లు రైల్వే ఇతర మౌలిక వసతులు సైతం ఉన్నాయి ● త్వరలో ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుంది ● రెవెన్యూ, హౌసింగ్, పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వరంగల్.. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత పెద్ద సిటీ. ఇక్కడ రోడ్లు, రైల్వే, ఇతర మౌలిక వసతులు ఉన్నాయి. కాస్త దృష్టిపెడితే.. ఎయిర్పోర్ట్ కూడా అందుబాటులోకి వస్తుంది.

ఇలాంటి సిటీపై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వరంగల్ను రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ను తెలంగాణ రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. వరంగల్లో భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

చారిత్రాత్మక వరంగల్ నగర అభివృబుద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టిందని పొంగులేటి తెలిపారు. కాకతీయులు పాలించిన గొప్ప చరిత్ర ఉన్న వరంగల్ నగరాన్ని.. హైదరాబాద్కు ధీటుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని వివరించారు. భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఆలయ మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

ఇక్కడి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని చెప్పారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఎయిర్పోర్ట్ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు వివరించారు.

# తెలంగాణ అంధ కళాకారునికి అరుదైన గౌరవం..

● ప్రతిష్ఠాత్మక అవార్డుతో సత్కరించిన కర్ణాటక సర్కార్ ● రాజ్యోత్సవ అవార్డుతో పాటు 5 లక్షల నగదు పురస్కారం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణకు చెందిన ఓ అంధ కళాకారునికి అరుదైన గౌరవం దక్కింది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వం.. ప్రతిష్ఠాత్మకమైన రాజ్యోత్సవ అవార్డుతో సత్కరించింది. నవంబర్ 1వ తేదీన కర్ణాటక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని.. ఈ రాజ్యోత్సవ అవార్డును తెలంగాణ అంధ సంగీత కళాకారుడైన నర్సింహులు గౌడ్కు ప్రదానం చేసి ఆ రాష్ట్ర ప్రభుత్వం సత్కరించింది. బెంగళూరులోని విధానసభ ఆవరణలో శనివారం (నవంబర్ 02న) రోజు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ తదితరులు నర్సింహులు గౌడ్ను సత్కరించి రూ.5 లక్షల నగదుతో పాటు, 2 తులాల బంగారాన్ని కూడా అందజేశారు. సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలం డప్పూరుకు చెందిన నర్సింహులు(62).. అనారోగ్యం కారణంగా ఐదేళ్ల వయసులో కంటి చూపు కోల్పోయారు. సరిగ్గా విద్యాభ్యాసం మొదలయ్యే సమయంలోనే కంటి చూపు కోల్పోవటంతో పాఠశాల విద్యను అభ్యసించేందుకు చాలా ఇబ్బంది పడ్డారు నర్సింహులు. తాను విద్యను అభ్యసించేందుకు గానూ సరైన స్థలం కోసం మొదట చాలా కష్టపడ్డారు. అయితే.. నర్సింహులు పడుతున్న కష్టాన్ని గమనించిన.. తమ గ్రామానికి చెందిన గుండేరావ్ మహరాజ్ అనే ఓ వ్యక్తి.. తనను తీసుకెళ్లి మైసూరులోని అంధుల పాఠశాలలో చేర్పించాడు. ఇక.. అప్పటి నుంచి నర్సింహులు వెనకు తిరిగి చూసుకోలేదు. విజయవంతంగా పాఠశాల విద్యను అభ్యసించటమే కాదు.. పోస్ట్ గ్రాడ్యుయేషన్తో పాటు ఎల్ఎల్బీ కూడా నర్సింహులు పూర్తి చేశారు. కేవలం విద్యనే కాదు.. తనకు సంగీతం మీద ఉన్న అమితాసక్తితో.. కర్ణాటక సంగీతంలో మాస్టర్స్ చేశారు. అంతేకాకుండా.. హిందుస్తానీ సంగీతంలోనూ నర్సింహులు ప్రావీణ్యం పొందారు. అయితే.. నర్సింహులు స్వగ్రామమైన డప్పూర్.. బీదర్ పట్టణానికి కేవలం 15 కిలోమీటర్లే ఉండటంతో.. తరచూ బీదర్కు వెళ్లేవాడు. అక్కడి పిల్లలకు చదువు చెప్పడమే కాకుండా తనకు తెలిసిన సంగీత విద్యను కూడా బోధించేవారు. అంతేకాదు.. ప్రస్తుతం కుటుంబంతో కలిసి నర్సింహులు బీదర్లోనే స్థిరపడ్డారు. 20 ఏళ్లుగా ఆయన బీదర్లోనే ఉంటున్నారు. బీదర్లో సంగీత పాఠశాలను ఏర్పాటు చేసి పిల్లలకు వివిధ రకాల సంగీత రూపాలను నేర్పిస్తున్నారు. మరోవైపు.. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లోనూ వందలాది ప్రదర్శనలు ఇచ్చారు నర్సింహులు. నర్సింహులు గౌడ్కు అంబరీష్, ఉమారాణి, పవన్ అనే ముగ్గురు సంతానం ఉన్నారు. ఈ ముగ్గురు కూడా.. తండ్రి దగ్గర సంగీతం నేర్చుకున్నారు. వీళ్లు కూడా నర్సింహులు సంగీత బ్యాండంలో భాగమే. అయితే కర్ణాటక ప్రభుత్వం నర్సింహులును అరుదైన అవార్డుతో సత్కరించటం పట్ల డప్పూరు గ్రామం మొత్తం హర్షం వ్యక్తం చేసింది. ప్రభుత్వం సహకారం అందిస్తే తెలంగాణలోనూ ఇలాంటి సంగీత పాఠశాలను ఏర్పాటు చేస్తానని నర్సింహులు గౌడ్ చెప్తున్నారు.

## రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను

# రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

● రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ● ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి ● రైతులకు అందుబాటులోకి రానున్న ధాన్యం గోదాములు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రము లోని పాల్ సబ్ పల్లి రోడ్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పిఎస్ సి ఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతంలో చాలా మంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని , పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో గోదాం లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

రైస్ మిల్లర్లు, పిఎసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చూడాలని అన్నారు. ములుగు ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్నప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు.రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అదేవిధంగా ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని పేర్కొన్నారు. ములుగు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్ డ్యాం ల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం దాదాపు రాష్ట్రం వ్యాప్తంగా 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఐటీడీఏ నుంచి 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని , గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతోపాటు , పనులు అందరికీ ఉపయోగపడే విధంగా ఉండే విధంగా చూసుకోవాలని, చేసే ప్రతి పని అందరికీ ఉపయోగకరంగా ఉండాలని, పనుల విషయంలో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డి సి ఓ సర్దార్ సింగ్, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మెన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ గణనపై సమావేశంలో

# అగ్రకులస్తుల పెత్తనమే!

● చర్చనీయాశంగా మారిన మేడ్చల్ జిల్లా బీసీ గణన సమావేశం ● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, జంగయ్య యాదవ్ మినహా పాల్గొన్నది అగ్రకులస్తులే ● మండలి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డిలతో ● వేదికపై ఉన్నవారు రెడ్డి వెలమ, బ్రాహ్మణ నాయకులే

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ గణన ప్రిపరేషన్ మీటింగ్ లో అగ్రకులాలకు సంబంధించిన నేతలే పాల్గొనడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ గణన ప్రిపరేషన్ సమావేశంలో వేదిక పైన ఉన్న నేతలు 90 శాతం అగ్రకులాలకు చెందిన వారే ఉండడం విశేషం. పేరొకటి తీరొకటి అన్న విధంగా నెలకొంది కాంగ్రెస్ నేతల పరిస్థితి. బీసీ గణనను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో నిర్వహించే బీసీ గణన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ గణన ప్రిపరేషన్ మీటింగ్ ఏర్పాటు చేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విస్తృఎత స్థాయి సమావేశంలో భాగంగా కుల గణన సమావేశంలో మేడ్చల్ జిల్లా కొంపల్లి కెవిఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సమగ్రహ ఇంటింటి సర్వే కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు పాత్రలై కార్యక్రమన్ని విజయవంతం చేస్తూ కుల గనన ప్రతి ఇంటికి కుల గనన సర్వే నిర్వహించి అధికారులకు తోడ్పడాలని తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మరియు కుల గనన సర్వేలో ప్రతి ఒక్కరు పాత్రులై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయల్సిందిగా కోరుతున్నము.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మరియు జెడ్పిటిసి చైర్ పర్సన్ మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రధానంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలం, సత్యం శ్రీరంగం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు కొలన్ హన్మంత్ రెడ్డి, జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్సి, ఎస్టీ సెల్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి వి సి నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ లో ఓబీసీ నేత అయిన మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, పక్క నియోజకవర్గానికి చెందిన తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చైర్మన్ (ఓ బి సి) తూము వినయ్ కుమార్ లనైనా మేడ్చల్ జిల్లాలో జరిగిన బీసీ గణన సమావేశానికి ఆహ్వానించాల్సిందని బీసీ నాయకులలో చర్చ జరుగుతుంది.

అందులో సైతం అత్యధిక శాతం అగ్రకులాల కు చెందినవారే ఉండడం విశేషం. దీంతో కొందరు బీసీ గణన ప్రిపరేషన్ సమావేశంలో అగ్రకులాల నేతల వేదికపై ఉండడాన్ని నిరసిస్తూ ప్రశ్నించిన విషయాలు సైతం సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న బీసీ గణన విషయంలో బీసీ నాయకులను సైతం పరిగణలోకి తీసుకొని సమావేశాలు ఏర్పాటు చేస్తే బీసీ గణన సాఫీగా జరుగుతుందన్న విషయం ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని మేధావులు భావిస్తున్నారు. అయితే బీసీ గణనతోనైనా బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశాభావంతో ఉన్నారు బీసీ నేతలు.

## రాబోయే పదేళ్లు తెలంగాణలో

# ఇందిరమ్మ రాజ్యమే...



● స్మార్ట్ కార్డు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రామాణికం
● కులగణనతోనే రాజకీయ ఉద్యోగ విద్య రిజర్వేషన్ల సాధ్యం
● ప్రతి నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ విద్యాలయం
● ఎస్టి నియోజకవర్గంలో 15వేల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోవు 10 ఏళ్ల కాలంలో తెలంగాణలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, ఆదివారం ఇల్లందు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ అధ్యక్షతన నిర్వహించిన ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి చేసిన అప్పులను ఎగనామం పెట్టారన్నారు. వీటన్నింటిని సరి చేసుకుంటూ గత ప్రభుత్వ అప్పులను వడ్డీలను చెల్లిస్తూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలో అమలు చేస్తూ ముందుకు సాగుతుంటే ఓర్వలేని టిఆర్ఎస్ నేతలు ఆరోపాలు చేస్తున్నారన్నారు. ఎవరిని ఆరోపణ చేసిన అవమానాలు చేసిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలను వచ్చే నాలుగేళ్లలో అందజేసి మరో 10 ఏళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగే విధంగా పాలన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందించుకున్నారన్నారు. అందులో భాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని ఉద్దేశంతో ఒకే ఒక ప్రామాణిక కార్డుతో రేషన్ ఇందిర మైండ్లు పెన్షన్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను పొందేందుకు స్మార్ట్ కార్డును తీసుకువస్తున్నట్లు ఇందుకోసం ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసి అమలు చేస్తున్నామన్నారు ఈ స్మార్ట్ కార్డు ద్వారానే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చు అన్నారు. ప్రతి పేదవాడి కుటుంబంలోని పిల్లలంతా కార్పొరేట్ సాయి విద్యను అభ్యసించేందుకు ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయలతో 22 ఎకరాల విస్తీర్ణంలో ఇంటర్నేషనల్ ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ విద్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు త్వరలో ఇల్లందు నియోజకవర్గంలో సైతం ఈ పాఠశాల నిర్మాణానికి కృఎషి చేయనున్నట్లు తెలిపారు. ఇక త్వరలో పేదవాడింటికల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేస్తున్నామని తెలిపారు స్థానిక ఇల్లందు పినపాక భద్రాచలం కారేపల్లి నియోజకవర్గాలు ఎస్టి రిజర్వుడ్ స్థానాలని వీరు కోరిన విధంగా వెసులుబాటును బట్టి 5000 కాకుండా 15 వేల ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం తో మాట్లాడి మంజూరు చేయిస్తానన్నారు ఈ నాలుగేళ్ల కాలంలో 20 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందించి బడ్జెట్ కోసం కృఎషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు అంటే కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ ఇండ్లనేది గత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో 19 నిర్మాణం చేపట్టి ఈ ముద్రవేశారన్నారు. ఇక ఎన్నికల సమయంలో భవిష్యత్తు దేశ ప్రధాని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల గణన కార్యక్రమాన్ని చేపట్టారని ఈ కుల గణన పూర్తి చేసిన తర్వాత దీని ప్రకారం రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీపై తప్పుడు ఆరోపణ చేస్తున్న అధికారం కోల్పోయి మతిస్థిమితంతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులుకు చెంపపెట్టుగా ఇచ్చిన మాట ప్రకారం 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, 13వేల కోట్ల రూపాయల రుణమాఫీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో రాబోయే రెండు నెలల్లో రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో రైతాంగానికి కేటాయించని బడ్జెట్ నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 72 వేల కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించిన ఘనత తెలంగాణకు దక్కుతుందని తెలిపారు ఎవరిని కుట్రలు పన్నిన తెలంగాణలో కొనసాగేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీని ప్రజలు గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య తెల్ల వెంకటరావు పాయం వెంకటేశ్వర్లు రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్ గోపాల్ రెడ్డి మువ్వ విజయబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఎంపీపీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సెపక్ తక్రా అసోసియేషన్


# నూతన కార్యవర్గం ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షునిగా పెరిక సురేష్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా పెరిక సురేష్ కుమార్ ఎన్నికైయ్యారు. ఆదివారం ఫతేమైదాన్ లో జరిగిన ఎన్నికల్లో 21మందితో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ సెపక్ తక్రా అడ్వాక్ కమిటీ చైర్మన్ జగన్నాథ్స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి డీఎల్ నరసింహారావు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అబ్జర్వర్ ఓంకార్ యాదవ్, ఒలంపిక్ అసోసియేషన్ పరాగ్ వాద్వికార్ అబ్జర్వర్గా వ్యవహరించారు. కొత్త కార్యవర్గం నాలుగేళ్లపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సురేష్ కుమార్ మాట్లాడుతూ సెపక్ త్రాలో రాష్ట్రాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడానికి తన వంతు కృఎషి చేస్తానని పేర్కొన్నారు. నూతన అధ్యక్షునిగా సురేష్ కుమార్ తో వైస్ ప్రెసిడెంట్లుగా జగన్నాథ్స్వామి, శ్రీధర్, సంజీవ్రెడ్డి, కంచర్ల అనిత, జనరల్ సెక్రటరీగా శ్రీనివాస్రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా జితేంద్రనాథ్, జరీఫుద్దీన్, విజయ్ బాస్కర్రెడ్డి, శిరీష, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొరిడె శ్రీకాంత్, ట్రెజరర్గా మీనం వికేష్ కుమార్ , మరో 8మందిని ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎం.ఎస్ రాజుకు అభినందనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి లో సభ్యులుగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ను టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి వేజెండ్ల కిషోర్ బాబు ఘనంగా సత్కరించారు. టీటీడీ సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా వేజెండ్ల కిషోర్ బాబు మాట్లాడుతూ టీటీడీ పాలకమండలి సభ్యులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియమితులు కావడం అభినందనీయమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృఎషి చేసే ఎమ్మెస్ రాజు కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సముచిత స్థానాన్ని కల్పించడం అభినందనీయమన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4
సోమవారం 4 నవంబర్ 2024
suryaeditpage@gmail.com

## గుండె రెక్కలను విచ్చి పుష్పించే..!!



ప్రేమను పంచడానికి భాష అక్కర్లేదు
రెండో హృదయ ధ్వనుల సవ్వడి చాలు
కనిపించని రూపమై మురిపిస్తూ
కళ్ళకు కట్టినట్లు కనకంలా మెరుస్తోంది..
ఏ క్షణం పడుతుందో తెలియని విత్తనం
హృదయంలో వికసించే కమలంలా
గుండె రెక్కలను విచ్చి పుష్పించే
ప్రాణుల మధ్య పవిత్ర భావంగా నిలిచే...
ఎన్ని హృదయాలను తాకుతుందో
ఎన్ని జన్మ బంధాలను కొనసాగిస్తుందో
ఆఖరి మజిలీ వరకు తోడుగా నిలుస్తూ
అమృత పానం లా రుచిని పంచుతుంది...
హృదయం మాత్రమే చూడగల స్వప్నం
మౌనం మాత్రమే ఇప్పగలిగే మర్మం
మాటలకందని అనుభూతుల సమాహారం
ఆకలిని మరిపింప చేసేది ప్రేమ ఫలమే..
వయస్సుతో నిమిత్తము లేని యవ్వనం
కళ్లతో చూడని ప్రపంచాన్ని చూపిస్తూ
చెవులతో వినని సౌందర్యాన్ని వినిపిస్తూ
ప్రకృతిలో మమేకమై సాగిపోతూ ఉంది..
కాలంతో పని లేకుండా కలకాలం నిలుస్తూ
గుండె చప్పుళ్ళు వింటూంటే ప్రయాణం చేస్తూ
కలవని నింగి నేలను సముద్రంలా కలుపుతూ
కలకాలం జ్ఞాపకం లా జీవితంలో నిలిచిపోతుంది..
కనిపించని పదార్థం లా కలయ తిరుగుతూ
రెండు హృదయాల మధ్య దోబూచులాడుతూ
పవిత్రమైన మనసుతో సౌఖ్యం కోరుతూ
నిండు జీవితానికి వెన్నెల పందిరి లా
నిలుస్తుంది..

**కొప్పుల ప్రసాద్ 9885066235**


## దీపావళి శోభావళి



వచ్చింది దీపావళి
తొలగింది సంధ్యావళి
తెచ్చింది శోభావళి
మురిసింది జనావళి
ముక్కోపి ఆ లేమ
పురాణలకే గరిమ
చూపె! మహిళ మహిమ
ఆమెనే సత్యభామ
నరకాసురుని వధ
శ్వాస పీల్చెను వసుధ
తీరె సుజనుల భాద
తొలగి పోయెను వ్యధ
కొత్త అల్లుళ్ళ రాకడ
అత్తారిల్లోక పోకడ
టపాసుల తో గడబిడ
సరదాలతో వాడవాడ
దేశ మంతా పండుగ
గృహ సీమలు నిండుగ
తినుబండారాలు దండిగ
దీపాల వరుసలు మెండుగ
లక్ష్మీ పూజల కళకళ
పూజారులతో గలగల
వ్యాపారుల తళతళ
మెరిసే ధరణి మిలమిల
దీపావళి సంబరం
చేరెనుగా అంబరం
ఇలాగే కలకాలం
కలిసి ఉందాం అందరం

**నమిలకొండ నాగేశ్వర్ రావు**
**8688553470**

## ప్రేమ కుసుమం...యుద్ధ గాయం..



యుద్ధంతో రాజ్యాన్ని గెలవటం కాదు, శాంతితో హృదయాన్ని గెల వ టమే యోధత్వం .. యుద్ధాశ్వాల గిట్టల కింద నలిగిన శాంతి, ప్రేమ కుసుమాల సారం ప్రణయ హంపి. టైటిల్ లొ గొప్ప వైబ్రేషన్ ఉంది.. అవ్యక్త మధురానుభూతి అందులో దాగుంది.. కర్నూలు ప్రసిద్ధకథకులు మారుతి పౌరోహితం పేజీలపై పరచిన అక్షర దృశ్య కావ్యం ఈనవల.. సంబజ్జ గౌడ, ముద్దుకుప్పాయి, మన స్నేహితులైపోతారు.. ఆళియ రామరాయలు, బైరప్ప గౌడ, బైలాంబిక, తిరుమలమ్మ , వలంది మన పరిసరాల్లోనివారే అన్నం త సహజంగా పాత్రాచిత్రణ ఉ ంది.. మొదటి నుంచి చివరి పేజీ వరకు రాచరిక సోయగాన్ని, గతకాల వైభవాన్ని, ప్రణయ సౌంద ర్యాన్ని నింపారు. ఘనచరిత్ర బ్యాక్ డ్రాప్ గా ఈ నవలను రూపొందించటంవల్ల పాఠకులలో ఆసక్తి పెరిగింది. దానికితోడూ ప్రణయ గాధ అయినందున అదనపు ఆకర్షణ చేకూరింది.. మనకు తెలియని ఎన్నో కోణాల్లో నాటి రాచరిక జీవితాలను అప్పటి వ్యవస్థను కళ్లకుకట్టింది.. ఆ గాధను పునరావృతం చేసేందుకు రచయిత కాలయంత్రంలో ప్రయాణించారా అనిపిస్తుంది చదివినంతసేపూ పాఠకులకూ టైం మిషన్ అనుభవం ఎదురవుతుంది..

ఒక చక్కటి సందేశంతో మంచి ఇతివృత్తం నేపధ్యంగా దానిచుట్టూ పూలతలా అల్లుకున్న అందమైన ప్రేమకథ ఈ నవలకు అదనపుఆకర్షణ.. కానీ నావరకైతేఈ ప్రణయ హంపిని వాక్యాల్లోకి ఒంపిన రచయిత శైలే ప్రధాన ఆకర్షణ.. ఎంత మనసు పెట్టి రాశారో ప్రతి వాక్యాన్ని.

విజయనగర సామ్రాజ్య వైభవాన్ని, హంపి సొబగులను సోయగాలను ఆ ఉద్ధాన పతనాలను మన కళ్లముందు నిలిపారు.. కథకుడిగా తన మొదటి అడుగులతొనే నిరూపించుకొని పటిష్టబాట వేసుకున్న మారుతి పౌరోహితం ఆబాటలో తొట్రుపాటు లేకుండా ప్రయాణించారు.. తమ ముందటి కథా సంకలనం ఇచ్చిన బేస్ తో ఈ నవలను సులువుగా పాఠకుల చెంతకు చేర్చారు.. రాజాస్థానం ఎలా ఉంటుంది, సామ్రాజ్య ఎల్లలు ఎలా, ఎంతవరకు వ్యాపిస్తాయి, ప్రజలకు పాదూషాకు వ్యత్యాసం ఏమిటి, వంటి ఆసక్తికర సంగతులులతో పాటు. భటుల నుంచి మహారాజు, మహారాణులు ధరించే వస్త్రాలు, అలంకరించుకునే నగలు, వినియోగించే ఆయుధాలు, వస్తువుల పేర్లను ఇప్పటి తరాలకు ఎరుకచేశారు. గత వైభవాన్ని పునరావృతం చేయటం అంటే ఇదే కదా...

గతించిన సామ్రాజ్య వైభవాన్ని తట్టిలేపటం కొత్తతరాలకు కానుక అందించటం అభినందనీయం...

ఈనవల చదవటానికి బహుశా నాలుగైదురోజులే పట్టొచ్చు కానీ దీన్ని తీర్చి దిద్దటానికి రచయిత ఎన్నినెలలు శ్రమించి ఉంటారో..అనేక ఆధార గ్రంథాలను మధించి సారాన్ని క్రోడీకరించి తన అను భ వాన్ని అనుభూతుల్ని మేళవించి ఓ శిల్పాన్ని చెక్కారు.. నవల చదువుతుంటే ఇప్పటి అనేక నాగ రికతలకు, నవీనతకు అప్పటి పునాదే ఉండటం ఆశ్చర్యపరిచింది.. ఇప్పుడు వాడుతున్న అవుటర్, ఇన్నర్ రోడ్లు సైతం ఆకాలంలోనే ఉండటం ఈ నవల ద్వారా తెలిసింది.. పాత్రల చిత్రణ, మనస్త త్వాలు, చక్కగా ఎలివేట్ చేశారు..యుద్ధం అత్యంత వినాశకారి అని మంచి సందేశాన్నివ్వటంతోపాటు యుద్ధ వినాశక దృశ్యాన్ని చక్కగా ఆవిష్కరించారు..రాజ్య విస్తరణకోసం, బలాన్ని చాటుకునేందుకు యుద్ధాన్ని ఆహ్వానిస్తే సామాన్యుల జీవితాలు ఎలా నలిగిపోతాయో గట్టి హెచ్చరిక ఈనవలలో సౌండ్ చేసింది.. గత పాఠ్యాంశాలు, క్రిత చరిత్రల్లో విజయనగరాన్ని అత్యంత గొప్ప కీర్తించటం మనకు తెలుసు కానీ ఈనవల దానికి మరో ముఖం.. అంగళ్లలో రతనాలుగా విలసిల్లిన విజయనగర సామ్రాజ్యం కృష్ణ దేవరాయల పాలన అనంతరం పాలనలో పడుపువృత్తిని ప్రోత్సాహించటం, వేశ్యలనుంచి పన్నులు వసూలు చేసి సైనికుల కైజీతాలు చెల్లించటం చరిత్రకు మచ్చ, మరక.. రచయిత యుద్ధ వ్యతిరేకతను అత్యంత ఇష్టంగా ప్రేమించటాన తన కళ్లముందున్న ప్రేమను మరింతగా ఎలివేట్ చేయలేకపోయాడు..

యుద్ధంలో అస్త్రాన్ని జారవిడుచుకున్నట్టుగా అనిపించింది.. కానీ రచయిత యుద్ధ వ్యతిరేకతా కాంక్షకు అది అద్దం పడుతుంది.. టైటిల్ లో ప్రేమ, ఉన్నప్పటికీ నవలలో అది అండర్ కరెంట్ గానే ఉండి యుద్ధ వినాశనం, అది సృష్టించిన విధ్వంసమే ప్రధానంగా ఉంది.. యుద్ధంవల్ల యోధుడకాడు సాటివారిపట్ల కరుణ, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గుణాల కోణంలో యోధుడిగా నిలవాలి అన్న సారాంశం ఈ నవల.. ప్రేమ ప్రధాన వస్తువు అయ్యుంటే నవల ఇంకా ఇంకా బాగుండేది...

నవలలో ప్రేయసీ ప్రియులు ప్రధాన పాత్రలుగా ఉన్నప్పటికీ వాళ్ళు అడపాదడపా వచ్చే పోయే అతిథులుగా మిగిలారు.. కథలో ఆలయ ప్రధాన ద్వారం వద్ద పసుపు సంకేతం ఉంటుంది.. అది రంగు వెలసిపోయి, ప్రేమ వియోగంగా, సంతోషం విషాదంగా మారే సందర్భంలో ఆ పసుపు చిహ్నం వెలసిపోయి రంగు మారుతుంది...సరిగ్గా అక్కడినుంచి కథను మొదలుపెట్టి వాళ్ల ప్రేమ జ్ఞాపకంగా నవల నడక సాగితే హంపి ఒంపు, సొంపులు మరింత మెరిసేవి.. ముగింపు కూడా మరోలా ఉండాల్సింది.. చనిపోయాడనుకొని వియోగ భారంతో ఉన్న కధానయికకు కధానాయకుడు బతికే ఉన్నాడని తెలియటం..బంధీగా ఉన్న అతన్ని అక్కడి మంత్రి ఔదార్యం చూపటం అతను బయటపడే మార్గం అన్వేషించటం..తన నాట్య ప్రదర్శణతో మెప్పించి అతన్ని విడిపించటం.. వివాహం అనంతరం పుట్టిన బిడ్డకు చనిపోయిన వేశ్యపేరు పెట్టటం ఇవన్నీ సినిమాటిక్ గా అనిపించాయి.. నవలను సాధారణ భాషలో రాయటాన రచయిత తాలూకు మాండలిక మాధుర్యాన్ని పాఠకులు కోల్పోయారు.. మాండలికం లేకపోవడం వల్ల నాలాంటి పాఠకులు త్వరగా చదవగలిగారు. పై వాక్యాలు నా అభిప్రాయం మాత్రమే. విమర్శకు ఎల్లలు ఉంటాయనేది నా వాఖ్య...పాఠకుడికి కొన్ని చెప్పే హక్కులు ఉంటాయని కూడా నేను వాదిస్తాను...రచయిత శ్రమని గుర్తిస్తూ ఇంకాస్త ముందుకు వెళ్లేందుకు సలహా మాత్రమే పై సమీక్ష...చాలా రాయాలని రాయలేక మిగిలిపోతున్న... మారుతీ గారు మీకిచ్చిన మాట తీర్చుకున్నఇక చెప్పాల్సింది మీరే..

**సుభాషిణి తోట..**

## యజ్ఞవరాహవతారం, దితి-కశ్యపుల వృత్తాంతం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

### శ్రీ మహాభాగవత కథ-9

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝురి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

బ్రహ్మ కుమారుడైన స్వాయంభవ మనువు ఈ సృష్టికి మొదటి చక్రవర్తి. ఆయన భార్యాసమేతంగా బ్రహ్మకు మొక్కి, జీవరాశుల చావు-పుట్టుకలకు కారణభూతుడైన ఆయన, తన కర్తవ్యం ఏమిటో తెలపమని అడిగాడు. యజ్ఞాలు చేస్తే మాధవుడు ఆనందిస్తాడు కాబట్టి, మనువును యజ్ఞాలు చేయమని చెప్పాడు బ్రహ్మ. అలా చేస్తే ఆయన మనస్సు శుభస్థితిని పొందుతుందనీ, అలాగే ధర్మ మార్గంలో పరిపాలన చేస్తూ సత్పురుషులను రక్షించమనీ చెప్తాడు. అలాగే చేస్తాననీ, కాని తనకు-తన కొడుకులకు నివసించడానికి తగిన స్థలం లేదనీ, మునిగి పోయిన భూమిని పైకెత్తే ఉపాయం ఆలోచించమనీ బ్రహ్మను కోరాడు. అనంత జలరాశి మధ్య లీనమై ఉన్న భూమండలాన్ని పైకి తెచ్చే ఉపాయం ఏమిటని, నీళ్లలో మునిగిన ఈ భూమి ఎలా రక్షించబడుతుందని, పురుషోత్త ముడిని, పుండరీకలోచనుడిని, లక్ష్మీపతిని తన మనస్సులో ధ్యానించసాగాడు బ్రహ్మ. అప్పుడు, ఆయన ముక్కు రంధ్రాల నుండి యజ్ఞవరాహమూర్తి బొటన వేలంత దేహంతో జన్మించి గగనానికి ఎగిరి, క్షణంలో ఏనుగంత అయ్యాడు. అది చూసి, ప్రజానీకాన్ని సృష్టించడానికి నియుక్తులైన మరీచి మొదలైన మునులు, మనువు, ఆయన కుమారులు ఆశ్చర్యపోయారు. అప్పుడా మాయామయ వరాహమూర్తి దిక్కులు పిక్కలిల్లేట్లు గర్జించగా, బ్రహ్మాండమనే తొర్ర ఛేదించబ డింది. ఆ శబ్దాన్ని విన్న మునులు ఋగ్యజుర్సామవేద మంత్రాలతో యజ్ఞవ రాహాన్ని వినుతించారు.



పృథ్వీమండలాన్ని రక్షించడానికి ఆవిర్భవించిన ఆ వరాహమూర్తి అనేక రకాలుగా చెలరేగిపోయాడు. ఇలా చెలరేగుతూ, యజ్ఞరూపంలో యజ్ఞవరాహతారాన్ని పూనిన సర్వేశ్వరుడు, రసాతలంలోకి వెళ్లిపోయిన భూమిని పెళ్లగించడానికి సముద్ర జలాలలోకి ప్రవేశించాడు. ఆయన వేగాన్ని సహించలేని సముద్రుడు తనను రక్షించమని ప్రాధేయపడ్డాడు. రసాతలంలో భూమిని చూశాడు. అక్కడ ఆయనకు ఉగ్రరూపంలో ఉన్న ఘోర రాక్షసుడు ఎదురయ్యాడు. ఆ రాక్షసుడు, ధాత్రీ మండలాన్ని వెతుకుతూ వచ్చిన యజ్ఞావరాహాన్ని చూశాడు. చూసి, తన గదను సాచి వరాహమూర్తి మీదకు విసిరాడు. దాన్ని తప్పించుకున్న యజ్ఞవ రాహం ఉగ్రమైన తన కోరలతో రాక్షసుడిని సంహరించాడు. భూమండలాన్ని తన కోర చివర ధరించి, ఆ జలరాశిని విడిచి బయటకు వచ్చాడు.

ఆ యజ్ఞవరాహమూర్తిని చూసి బ్రహ్మాదులు స్తుతించారు. అనంతరం ఆ యజ్ఞవరాహమూర్తి మహా సముద్ర జలాలను తన కాలి గిట్టలతో ఆక్రమించి, తిరిగి, ధరాతలాన్ని విశ్రాంతిగా నీళ్లమీద నిలిపి, అంతర్ధానమయ్యాడు.

ఈ హరికథ అంతా మైత్రేయుడి ద్వారా విన్న విదురుడు, శుక మహర్షి ద్వారా విన్న పరీక్షిన్మహారాజు, యజ్ఞవరాహ రూపంతో హిరణ్యాక్షుడిని చంపి, ఆ వరా హం తన కోరచివర భూమండలాన్ని ధరించిన విధానం, శ్రీహరికి హిరణ్యా క్షుడితో వైరానికి కల కారణం, వివరంగా చెప్పమని కోరారు. అప్పుడు ఆవిషయా లను వివరంగా తెలియచేశారు వారికి మైత్రేయ, శుకులు.

దక్షప్రజాపతి కూతురైన దితి, ఒక సందర్భంలో, సంతాన కాంక్షతో భర్త కశ్యప ప్రజాపతిని తనకు సంతానం ప్రసాదించమని వేడుకుంది. రుద్ర పూజలో వున్న ఆయన అప్పుడు ఆమె కోరిక తీర్చడానికి సమయం కాదని, కొంచెం సేపు ఆగమనీ చెప్పాడు. ఆ సమయంలో చెయ్యకూడని పని అని భర్త చెప్తున్నా వినకుం డా కామంతో ఆయన వస్త్రాన్ని పట్టుకుని లాగింది. భార్య చేసిన బలవంతపు పని కాదనలేక ఈశ్వరుడికి ఒక నమస్కారం చేసి, ఏకాంతంలో తన భార్య కోరిక తీర్చాడు. తీర్చి సనాతమైన బ్రహ్మ గాయత్రిని జపించాడు. చేయకూడని పని చేసినందుకు మనస్సులో సిగ్గుపడ్డ దితి, ఈశ్వరుడు తనను రక్షించుగాక అని నమస్కారం చేసుకుంది. పిల్లలు లేని ఆమె తనకు నాథుడి వల్ల గర్భం కలిగినం దుకు పట్టరాని సంతోషంతో ఉంది.

సంధ్యావందనాలు పూర్తి చేసుకున్న కశ్యపుడు భార్యకు గర్భం వచ్చినందుకు సంతోషపడకుండా, తప్పు పని చేసినందుకు విచారిస్తూ, భార్యతో ఆమెకు పుట్టబోయే కొడుకులను గురించి చెప్పాడు. భద్రుడు, అనుభద్రుడు అనే ఇద్దరు దుష్టులు ఆమెకు పుట్టుతారనీ, వారి దురాగతాలను సహించలేక శ్రీహరి వాళ్లను సంహరిస్తాడనీ చెప్పాడు. అయితే ఆమె మనస్సులో దీనికి బాధపడవద్దని కూడా చెప్పాడు. ఆమెకు పుట్టబోయే కొడుకుల్లో హిరణ్యకశిపుడి వల్ల జన్మించబోయే సంతానంలో ధార్మికుడైన ఒకడు పుడతాడని, అతడు విష్ణు భక్తుడై వంశానికి కీర్తి ప్రతిష్టలు తెస్తాడని అంటాడు. అతడి కీర్తిప్రతిష్టలు ఈ జగత్తంతా వ్యాపిస్తాయి అని కూడా చెప్పాడు. భర్త మాటలు విన్న దితి, తన మనుమడు సజ్జనుల చేత పొగడబడే పరమ భాగవతుడు అవుతాడని పరమానందాన్ని పొందింది.

క్రమేపీ దితి గర్భం దినదిన ప్రవర్ధమానమయింది. నూరు సంవత్సరాలు గర్భాన్ని ధరించింది. ఆమె గర్భం నుండి, పరమ రమణీయాకృతితో ఒక తేజస్సు బయట కు వచ్చింది. అది భూమ్యాకాశాలను సైతం కప్పేసింది. జరగబోయే విపత్తు నుండి రక్షించమని దేవతలు బ్రహ్మదేవుడిని ప్రార్థించారు. అలా ప్రార్థించిన దేవతలకు బ్రహ్మ సనక సనందనాదుల వృత్తాంతం చెప్పాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## నానీల తీరాన సంపుటి సమీక్ష



**మనసును హత్తుకునే నానీల తీరం**

వచన కవిత్వం రాయటంలో ఉన్నంత స్వేచ్ఛ నానీలు రాయ టంలో ఉండదు. నానీల ప్రక్రియలో అక్షరనియయం లో బడి చక్కని భావాన్నిహృదయానికి హత్తుకునేలా చెప్పాలి. డా.ఎన్ గోపి గారు సృష్టించిన నానీలకు 25 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇవి ఇంకా మెరుస్తూనే ఉన్నాయి. ఒక కవితా ప్రక్రియ ఇన్ని సంవత్సరాలు అద్వితీయంగా కొనసాగుతుందంటే దానికి కారణం అక్షరాల ప్రక్రియలో ఉన్న గమ్మత్తేనని చెప్పవచ్చు. ఎంతో సాధన చేస్తేనే గాని నానీలతో అందర్నీ మెప్పించలేం. పాఠకుల హృదయాల్లో గుర్తుండిపోయే నానీలు రాయాలంటే ఎంతో సాధన అవసరం. అటువంటి సాధనతో ఎన్.లహరి గారు నానీల తీరాన అనే నానీల సంపుటిని మన ముందుకు తీసుకొచ్చారు. మనందరం ఒకసారి ఆమెతో నానీల తీరానికివెళ్లి నానీలతో ఆడుకుందామా...

నేటి ఆధునిక ప్రపంచంలో ప్రస్తుత పరిస్థితులకు అద్దం పట్టేలా **చేతిలో సెల్లు / శపథం చేసింది / అనుబంధాలకు / చిల్లులు పెడతానని!** ఆధునిక యుగములో మనిషి ఎంతెలా చరవాణి బంధీలో చిక్కుకొని బంధాలకు దూరం చేసుకుంటున్నాడో ఈ నాని లో చక్కగా చెప్పారు .చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి చేతిలో సెల్ఫోన్ .ఇంటినిండా మనుషులు పక్క పక్కనే ఉంటున్నా ముఖా ముఖిగా మాట్లాడుకోవడం మర్చిపో తున్నారు . నేటి జనం పక్కవారితో మాట కలపటం మాని, ఎవరి సెల్ ఫోన్లో మాట్లాడుకుంటూ ఎవరి వారేనంటూ ఓ ప్రపంచాను సృష్టించుకొని జీవిస్తున్నారు. ఎంతటి దారుణమైన పరిస్థితులు ఇవి. నిజంగా మనిషి చేతిలో సెల్ ఫోన్ వచ్చి పచ్చటి బంధాల పై మంటలను రాజేసింది.

**ఆలోచన/ విజ్ఞతకు పునాది/ ఆవేశం/ విజ్ఞానానికి సమాధి** కాళోజీ కవి అన్నట్లు "ఒక సిరా చుక్క లక్షల మెదళ్లకు కదలిక". సరైన ఆలోచనతో నీవు అనుకున్నది సాధిస్తావు. అదే ఆవేశం పడ్డావంటే నీ విజ్ఞానానికి సమాధి కట్టుకుంటావని చక్కని సందేశాత్మంగా చెప్పారు. నిజమే కదా నీ ఆవేశం నీ విజ్ఞతను చంపేసి, నిన్ను ఒక మృగములా చేస్తుంది. అదే ఆలోచన చిన్నదైనా దాని ఫలితం అద్భుతంగా ఉంటుంది. ఆలోచన చక్కని మార్గానికి సూచన లాంటిది.

**మా ఇంటికి /అతిథిగా కొత్తకుండ/ వేసవి మొత్తం/ చల్లదనమే** అచ్చమైన పల్లె పరిమళాలు వెదజల్లే నాని ఇది. పట్నం ముసుగులో అందరూ రిఫ్రిజిరేటర్స్ అలవాటు పడిపోయి అచ్చమైన, స్వచ్ఛమైన మట్టి కుండ నీటి రుచిని మర్చిపోతున్నాము. వేసవి ఆరోగ్య సంజీవినిలా ప్రాణం నిలబెట్టే నీటికుండ నీళ్లు త్రాగటం నిజంగా ఆరోగ్యకరం. ఆధునిక పోకడలలో చక్కని ఆరోగ్యాన్ని కాపాడుకోనే వారికీ ఈ నాని ఒక తార్కాణం

**పల్లెగాలి/ పులకింపజేస్తుంది/ అచ్చం/అమ్మ చేతి స్పర్శలా** ఈ నాని లో కవయిత్రి పల్లెను అమ్మతో పోల్చారు. ఎంత అద్భుతమైన పోలిక. పల్లెటూరు పలకరింపులు, ఆప్యాయతలు అచ్చం అమ్మ చేతి స్పర్శ లాగే హృదయాన్ని తాకుతాయి. నేటి కాలుష్య కోరల్లో రణ ధ్వనుల మధ్య జీవనం సాగించే వారు ఆటవిడుపుగా పల్లెలో అడుగు పెడితే ప్రశాంతంగా అమ్మ ఒడిలో నిద్రపోయి-ంనట్లే ఉంటుంది మరి. కవయిత్రి పల్లెటూరి వాతావరణాన్ని ఎంతలా ప్రేమిస్తారో ఈ నానీ చెబుతుంది.

**ఆకర్షణ/ పేక మేడ సుమా/ లొంగిపోతే/ బ్రతుకు చితుకు** యువతకు బాణంగా ఎక్కుపెట్టిన నాని ఇది. నేటి సమా జంలో యువత లేనిపోని ఆకర్షణలకు లోనై, వారి జీవితాలను చిందరవందర చేసుకుంటున్నారు. ఆకర్షణ పేక మేడ వంటిదే. చిన్నగాలి వచ్చినా కూలిపోతుంది. అలాంటి ఆకర్షణలకు లోను కావొద్దంటూ, నీ చక్కని భవిష్యత్ ను పాడుచేసుకోవద్దంటూ చక్కని హితవు పలికారు.

**నీడ కూడా / భయపెడుతుందా?/ ఆత్మ విమర్శ చేసుకో/ తప్పేదో చేసి ఉంటావు.** నీ అంతరాత్మకు మించిన గురువు మరొకరు లేరంటూ ఈ నాని తెలుపుతుంది. తప్పు చేసి కూడా దర్జాగా తిరిగే రోజులివి.నీవు చేయబోయే పనులు చేసే ముందు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకున్నట్లయితే, చేసే తప్పులు సరిదిద్దుకుంటూ, నలుగురికి ఆదర్శంగా నిలుస్తామంటూ మంచి సలహా ఈ నానీ లో ఇచ్చారు.

**వెలిగే కొవ్వొత్తి /మంచి మనిషి ఒక్కటే/ పరులకు/ మేలుచేయటమే..** ఏస్వార్థము అం టని కొవ్వొత్తి తన వెలుగును అందరికీ పం చినట్లే, మంచి మనిషి కూడా ఆపద సమయం లో చేయి అందించాలని, మనిషిగా మనం జన్మించినది సాటి మనిషికి సాయం చేయటమే జీవిత పరమార్థమని చెబుతూ, మనసు నిండా స్వార్థం నింపుకొని మూగ ప్రాణులకు ఉండే కరుణ, దయ, మనిషి లో అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేసారు.

**ఇంటి నిండా/ పూల మొక్కలు ఉన్నాయి/ మనసునిండా/ దిగులు ముళ్ళు**

నేటి బిజీ జీవితాలలో విశాలమైన గదుల్లో నివసిస్తున్న మనుషులకు మనసులు ఇరుకైపోయి మనసులో బాధలను పంచుకునే వారే కరువయ్యారని కవయిత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మనసు విప్పి మాట్లాడే వ్యక్తి లేనప్పుడు ఆ మనసు పడే బాధను చక్కని నానిగా మలిచిన తీరు అద్భుతం.

**చేతి వేళ్ళు /అసూయపడవు/ వాటి ఘనత వాటికే బాగా తెలుసు** ఎవరూ ఎవరికీ తక్కువ కాదు అని చెప్పే నాని ఇది. చాలా మంది నాకు అందం లేదు. నాకు తెలివి లేదు. నేను ఎందుకూ పనికిరానని ఆత్మ న్యూనతా భావంతో బ్రతికేస్తూ ఉంటారు. అటువంటి వారికి ఈ నాని ప్రేరణ లాంటిది. నీలో ఉన్న సామర్థ్యం నీవు తెలుసుకుని ముందుకు అడుగులు వేస్తె నీకు నీవే సాటి, ఎవరూ లేరు నీకు పోటీ అన్నట్లు సాగాలి. ఈ పోటీ ప్రపంచంలో ఎదుటివారితో పోలిక మానుకొని నీ శక్తియుక్తులను తెలుసుకుంటే చక్కని భవిష్యత్తు నీకోసం ఎదురు చూస్తుందని గీతోపదేశం చేశారు.

**విలువల వృక్షానికి /డబ్బు చెదలు/ శిథిలావస్థలో/ ఆధునిక లోకం** డబ్బుకు లోకం దాసోహం ఏనాడో అన్నట్లు ఇది నిజమే. మనీ తోనే ప్రపంచం ముడిపడి ఉంది .మనీ లేకపోతే మనిషి ఒక్క అడుగు కూడా వేయలేని పరిస్థితులు. దారుణమైన విషయం ఏమిటంటే డబ్బు వచ్చి విలువలను మాయం చేసింది. డబ్బుంటే న్యాయం అన్యాయంగా, అన్యాయం న్యాయంగా మారిపోతుంది. ఇది నేటి లోకం పోకడ. విలువలు మాయమై మనిషి తన అవసరాలు తీరకపోతే ఆధునిక మృగంగా మారిపోతున్నాడు. ఇది అత్యంత ప్రమాదం.. నేటి పిల్లలకు అయినా మంచి వలువలు నేర్పి ,రేప టికైనా మంచి సమాజాన్ని తయారు చేద్దాం అంటూ చక్కని సందేశాత్మకమైన నానిని అందించారు.

నానీల తీరాన సంపుటిలో ఎన్. లహరి గారు అన్ని కోణాల నుంచి నానీలు రచించారు. ఆమె కు ఎదురైన అనుభవాలను, ప్రతి రోజు చూసే సంఘటనలను, కళ్ళ ఎదురుగా మిగిలే జ్ఞాపకాలను నానీలకు వస్తువుగా ఎన్నుకున్నారు. అవి నిజంగా పాఠకుల మదిని గెలుసుకుం టాయి. నానీలు రాయటానికి ఆమె చాలా అధ్యయనం, సాధన చేసారు కనుకనే ఆమె రాసిన నానీలన్నీ మెరుస్తున్నాయి. ప్రతి నానీ ఆమె మనసు పొరల్లోంచి వచ్చి మనల్ని పలకరిస్తాయి ఆత్మీయంగా . కొన్ని నానీలు సామాజిక అంశాలకు సంబంధించి ఉంటే, ఎక్కువగా సమాజంలో నేడు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆలోచననాత్మక రీతిలో నానీలను మలిచిన తీరు అద్భుతం. నానీల తీరాన అంటూ మనలను తీరాలకు తీసుకుపోయారు కవయిత్రి లహరిభవిష్యత్తులో మంచి కవయిత్రిగా ఎదుగుతా రని చెప్పటంలో సందేహం లేదు. ఆమెకు నా హృదయపూర్వక అభినందనలు భవిష్యత్తులో మరెన్నో సంపుటాలను తన కలం నుండి జాలువారాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ అభినందనలు తెలుపుతున్నాను.

**ప్రతులకు : యన్. లహరి, 9885535506**

## పుస్తకాల తోటలో..13

**డా:అమ్మిన@77298 83223**

అలనాటి బాల సాహిత్యపు బ్రాండ్ మార్క్ చందమామ పత్రిక కే తన బాలల కథలను అందించి "చందమామ కథల రచయిత"గా ఖ్యాతిగాంచిన మాచిరాజు కామేశ్వరరావు గారు తాను రాసిన కథల్లో 21 కథలను ముచ్చటైన పంచరంగుల కథా చిత్రాలతో ముస్తాబు చేసిన కథా సంపుటి "దేశ సేవ" ,

నిడివి పెద్ద కథలైనా చక్కని వస్తువు ఎంచక్కని కథనంతో ఆబాల గోపాలాన్ని అలరించే కథలు ఇవి, "నగరంలో ఉద్యోగం" కథతో మొదలై "దేశ సేవ" కథతో ముగిసిన ఈ కథా సంపుటిలోని ప్రతి కథ ఒక ఆణిముత్యం అనడంలో అతిశయం లేదు.

నీతి నిజాయితీల ద్వారానే నిజమైన పుణ్యం దక్కుతుంది కానీ గుడికి వెళ్ళడం పుష్కర స్నానాలు చేయడం వల్ల కాదనే హేతువాద సత్యాన్ని చాటిన కథ "గొప్ప మనసు" నేటి కాలానికి ఈ తీరు కథలు అత్యవసరం,

తెలివితేటలు అందరికీ ఉంటాయి కానీ వాటిని అవసరానికి సందర్భోచితంగా ఉపయోగించిన నాడే వాటి విలువ పెరుగుతుంది లేకపోతే ఉండి ప్రయోజనం లేదు అనే లోతైన సత్యాన్ని చాటుతూ సాగిన కథ "నగరంలో ఉద్యోగం" పట్టణాల్లో జరిగే మోసాల తీరును చెబుతూ ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో కూడా ఈ కథ హెచ్చరిస్తుంది.

కేం రెడ్డి యూనివర్సిటీ వారు పాఠ్యాంశంగా స్వీకరించిన కథ "పారిపోయిన దొంగల" లో ఒక జైలరు కూతురు శిక్ష నుంచి తప్పించుకోవడం వల్ల ఎదురయ్యే కష్టాలు దొంగకు వివరించి చెప్పి పారిపోయిన దొంగను మారిపోయిన దొంగగా ఎలా మార్చిందో తెలియాలి అంటే, ఆ కథ వివరంగా చదవాల్సిందే.!!



ఉన్నతనాన్ని అవసరాలకు ఖర్చు చేయనప్పుడు అది ఉన్నా లేనట్టే అని చెబుతూ మన పిసినారి గుణం వల్ల ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతాయో కళ్ళకు కట్టినట్టు వివరిస్తూ చివరికి అతనిలో మార్పుకు తోడ్పడిన గుణపాఠం గురించి చక్కని హాస్యంతో కూడిన కథా కథనం కలగలిపిన కథ "పిసినారితో ప్రయాణం",

మన ఆలోచన మంచిదైతే రోజులన్నీ మంచివే అంతేకానీ ముహూర్తాలను బట్టి మంచి చెడు అనే రోజులు అంటూ ఉండవు, అన్న విషయం వివరించిన మరో హేతువాద దృక్పథపుకథ "మంచి రోజు",

నేటి కాలంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి వారు ఎలా బయటపడాలో చక్కగా వివరించిన మంచి కథ "పిల్లలు తెలుసుకోండి" ధీర అనే అమ్మాయి రాత్రిపూట ఒక అపరిచిత వ్యక్తి చేతికి చిక్కి తనదైన సమయస్ఫూర్తి బడిలో టీచర్ చెప్పిన "గుడ్ టచ్ బ్యాడ్ టచ్" సూత్రం సాయంగా ప్రమాదం నుండి ఎలా బయటపడిందో వివరించే ఈ కథను ప్రతి ఆడపిల్ల తప్పక చదివి తీరాలి,

దేశం అభివృద్ధి అంటే దేశ రాజధాని మాత్రమే అభివృద్ధి చెందటం కాదు ప్రతి ప్రాంతం వారు వారి వారి ప్రాంతాలు అభివృద్ధి చేస్తేనే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందనే చక్కని సందేశం అందిస్తూ దేశ సేవకు అసలైన నిర్వచనం చెప్పిన చక్కని స్ఫూర్తి, యుక్తి,దాయక కథ "దేశ సేవ", ఇలా ప్రతి కథ చక్కని నీతిని కలిగి ఉన్నాయి చందమామలో వచ్చిన ఈ చక్కనైన పిల్లల కథలు ప్రతి ఒక్కరు విధిగా చదవడం సముచితం.

**దేశ సేవ (పిల్లల కథలు):** రచన:మాచిరాజు కామేశ్వరరావు, పేజీలు:96, వెల: 200/- రూ, ప్రతులకు: జె.ఎ పబ్లికేషన్స్, విజయవాడ, 0866- 2439464.

## వెలమల సిమ్మన్నకి 'జ్ఞానజ్యోతి' పురస్కారం



జాతీయ గ్రంథాలయ వారోత్స వాల సందర్భం గా, తెలుగు సాహిత్యరంగంలో అత్యంత విశేష కృషి సల్పుతున్న పరిశోధక రచయితకు 'ఆంధ్ర ప్రదేశ్ రచయితల సంఘం' ఏటా ఇచ్చే 'జ్ఞానజ్యోతి' పురస్కారం 2024కి గాను ప్రముఖ పరిశోధకులు, రచయిత ఆచార్య వెలమల సిమ్మన్నకు ప్రకటించింది. పరిశోధనా రంగంతోపాటు అనేకమంది తెలుగు వెతాళికుల పరిచయ రచనలు, భాషా పరివ్యాప్తికి విశేష ప్రతిభ కనబరిచిన సిమ్మన్న కృషిని గుర్తించి రచయితల సంఘం ఈ పురస్కారానికి ఎన్నిక చేసింది. ఈ పురస్కారం కింద్ర 3,000/- నగ దు, జ్ఞాపిక, సన్మాన పత్రం, శాలువాలతో నవంబర్ 17వ తేది సాయంత్రం విజయవాడలోని మహాత్మ గాంధీ రోడ్డులోగల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో రచయితని సత్కరించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు డా. చిల్లర భవానీదేవి అధ్యక్షతన జరిగే ఈ సభలో రచయితల సంఘం గౌరవాధ్యకక్షులు డా. పాపినేని శివశంకర్, ఠాగూర్ గ్రంథాలయ అధికారి కె.రమా దేవి తదితరులు పాల్గొం టారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం నెలకొల్పిన ఈ 'జ్ఞాన జ్యోతి' పురస్కారం గతంలో బహుగ్రంథకర్త, రచయిత, పరిశోధకుడు గబ్బిట దుర్గాప్రసాద్, చారిత్రక పరిశోధకుడు సయ్యద్ నశీర్ అహమ్మద్, డా. చిల్లర భవానీదేవిలకు అందజేయగా, ఇప్పుడు అందుకుంటున్న సిమ్మన్న నాలుగవ వారు.

## బహుజన సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మర్రిపల్లి శ్రీదేవి

బహుజన సాహిత్య అకాడమీ 2024 సంవత్సరానికి తమ జాతీయ అవార్డు గ్రహీతగా మర్రిపల్లి శ్రీదేవిని ఎంపిక చేసింది. గత 20 ఏళ్ళుగా శ్రీదేవి చేస్తున్న సంఘసేవకు గుర్తింపుగా ఈ గౌరవం లభించినది. 27 వ తేదీన హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన భవన్ లో జరిగిన బి ఎస్ ఏ జాతీయ సదస్సులో ఈపురస్కారాన్ని వారికి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి సినీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘసేవలో పాల్గొంటున్న బహుజన వ్యక్తులను గుర్తించి గత ఏడేళ్లుగా వారికి బి ఎస్ ఏ జాతీయస్థాయి అవార్డును అందజేస్తోందని ఆ సంస్థ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ తెలియజేశారు. సమాజానికి బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీలు చేస్తున్న సేవలకు గుర్తింపు తేవాలనే ఉద్దేశ్యంతో తమ అకాడమీ సామాజిక, సాహిత్య, కళా రంగాల్లో ప్రతిభ కనబరచిన బహుజనులకు ఈ అవార్డు ప్రదానం చేస్తోందని ఆయన అన్నారు. బుద్ధి మాంద్యంతో పుట్టిన పిల్లల ప్రవర్తన, హావభావాలకు అర్థాలు తెలియక వారిని కన్నదవారు తికమకపడుతుంటారు. వారి భాష అర్థమయ్యేలా ఆ తల్లిదండ్రులకు మర్రిపల్లి శ్రీదేవి సూచనలు ఇస్తుంటారు. సెరిబల్ పాల్సీ బాధిత పిల్లల విద్య, స్పీచ్ థెరపీ , బిహేవియర్ థెరపీపై అధ్యయనం చేసిన శ్రీదేవి ఆ తల్లిదండ్రులకు ఉండవలసిన ఓపిక, సహనం, పదాలు పలికించే విధానం తదితర అంశాలపై సలహాలు అందిస్తారు. ఇలాంటి పిల్లలను కన్నామే అని బాధపడేవారికి మనోధైర్యం కలిగించి, పిల్లలను తీర్చిదిద్దే విధానాలు నేర్పించారు. శ్రీదేవి కృషి వల్ల పిల్లలు కొందరు మామూలు స్థాయిని చేరుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. సామాజిక సేవలో ఇదొక విశిష్టమైన అంశంగా పేర్కొనాలి.



సాధారణ గృహిణి అయిన శ్రీదేవి ఇప్పటికే పలు సంస్థల నుండి గౌరవాన్ని అందుకున్నారు. తన పని తాను చేసుకుంటూ ఉండగా ఆ విషయాన్ని తెలుసుకొని బహుజన సాహిత్య అకాడమీ తనకు జాతీయ అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందని శ్రీదేవి అన్నారు. ఈ అవార్డు తన సేవ విస్తృతికి తోడ్పడుతుందని, తన బాధ్యతను మరింత పెంచుతుందని అన్నారు. తనకు తెలిసిన విజ్ఞానాన్ని పంచడానికి ఎప్పటికి సిద్ధంగా ఉంటానంటూ అవార్డు ఇచ్చిన సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు

## యువత ఇకనైనా మేలుకో

చీకటి పారద్రోలుతూ
కాంతులు వెదజల్లుతూ
మళ్లీ వచ్చింది వెలుగుల పండుగ
అమావాస్యను వెన్నెలతో నింపే పండుగ
అందరూ ఉన్నారు సంతోషంగా
దిగులుతో దుఃఖంతో ఉన్న మౌమితా తల్లి తండ్రుల
మాటేమిటి
కన్నీళ్లని అదిమిపెట్టి భయం నీడలో జీవచ్ఛవంలా
బ్రతుకేమిటిజి
వారి గాయపడిన హృదయాలకు
మందేమిటి
న్యాయం జరుగుతుందని చెప్పిన మమతమ్మ
భరోసా ఏమైంది
నిండు జీవితానికి మరణశాసనం లిఖించిన
మృగానికి శిక్ష ఏది
దుష్టశిక్షణ శిష్టరక్షణ
జరిగేదెన్నడుజి
విలపిస్తున్న అభయ ఆత్మ
శాంతించేదెన్నడు
కోర్టులు విచారణలు
పూర్తయ్యేదెన్నడుజి
ఊపిరితిత్తుల వైద్యశాస్త్రంలో ప్రావీణ్యత సాధించిన
వైద్యురాలి ఊపిరి ఆపిన ఆగంతకునికి
ఏ శిక్ష సరియైనది
కన్నపేగుకు వచ్చిన కష్టానికి
ఓదార్పు ఏమిటి
ఈ మారణకాండకు అంతం ఏది
యవతా! ఎటువైపు నీ పయనం?
మత్తులో మునిగిపోయి
జవసత్వాలు ఉడిగిపోయి
భవిష్యత్తు అంటే అగమ్యగోచరమైపోయి
మందుకు బానిసై
మాదకద్రవ్యాలకు బానిసై
నీలి చిత్రాల విషపుకోరలకు బలై
ఆడపిల్లల మానప్రాణాలు హరించి
చెరసాల ఊచలు లెక్కించి
కుటుంబ వ్యవస్థకు తూట్లు పొడుస్తూ
యవ్వన ప్రాయపు గర్వంతో నడుస్తూ
పతనావస్థకు చేరుకుంటూ
ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ట దిగజారుస్తూ
అభ్యున్నతా?
అధోగతా?
మేలుకొలిపే బాధ్యత ఎవరిది
నీది నాది అందరిది

**అరుణ డేనియల్ ,**
**9000606889**

# బిజినెస్

## 3 బిలియన్ డాలర్ల షేర్లను విక్రయించిన జెఫ్ బెజోస్



అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ తన కంపెనీ షేర్లను విక్రయించారు. ఈ- కామర్స్ ప్లాట్‌ఫామ్‌కు సంబంధించిన ప్రధాన వాటాను విక్రయించారు. అమెజాన్ కు చెందిన 3 బిలియన్ డాలర్ల (రూ.25 వేల కోట్లు) విలువైన షేర్లను విక్రయించారు. ఈ విషయాన్ని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. దీంతో, ఇప్పటివరకు అమెజాన్‌లో మొత్తంగా 13 బిలియన్ డాలర్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. అంటే 16 మిలియన్లకు పైగా షేర్లను అమ్మారని తెలుస్తోంది. అమెజాన్ ఇటీవలే ప్రకటించిన మూడో త్రైమాసిక ఫలితాల్లో గణనీయమైన వృద్ధిని కనబర్చింది. దీంతో కంపెనీ షేర్లు భారీగా పెరిగాయి. ఒక్కో షేరు విలువ 200 డాలర్లను తాకింది. మొత్తం మీద అమెజాన్ షేర్లు గతేడాది కంటే 40శాతం కంటే ఎక్కువ లాభపడ్డాయి. **ప్రపంచ సంపన్నుల జాబితాలో రెండో స్థానానికి** ఇకపోతే, షేర్ల అమ్మకం ఫలితంగా బెజోస్ సంపద పెరిగింది. దీంతో ఆయన ప్రపంచ సంపన్నుల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. మొదటి స్థానంలో ఎలాన్ మస్క్ ఉన్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. ప్రస్తుతం 262 బిలియన్ డాలర్ల నికర సంపదతో ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో ఉన్నారు. జెఫ్ బెజోస్ సంపద విలువ 222 బిలియన్ డాలర్లుగా ఉంది. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ 201 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్నారు.

## రెండు రోజులు యూపీఐ సేవలు బంద్




భారతదేశంలో ప్రతిరోజూ వేల కోట్ల రూపాయల విలువైన యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. దీన్ని బట్టి దేశంలో యూపీఐని ఏ స్థాయిలో వాడుతున్నారో పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. యూపీఐ నగదును తీసుకువెళ్లాల్సిన అవసరాన్ని తొలగించడమే కాకుండా లావాదేవీలను మరింత సులభతరం చేసింది. అలాగే సురక్షితంగా చేసింది. కానీ ఈ నెల యుపిఐ రెండు రోజులు పని చేయదని, ప్రజలు యుపిఐ ని ఉపయోగించలేరని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన ఖాతాదారులకు తెలియజేసింది. నవంబర్‌లో రెండు రోజుల పాటు బ్యాంక్ యూపీఐ సేవ ఉపయోగించుకోలేమని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన ఖాతాదారులకు తెలిపింది. బ్యాంక్ వెబ్‌సైట్ నుండి అందిన సమాచారం ప్రకారం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ యుపిఐ సేవ కొన్ని అవసరమైన సిస్టమ్ నిర్వహణ కారణంగా నవంబర్‌లో రెండు రోజుల పాటు మూసివేస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ యుపిఐ సేవను ఉపయోగించే కస్టమర్‌లు నవంబర్ 5, నవంబర్ 23న యూపీఐ నుంచి ఎలాంటి చెల్లింపులు చేయలేరని తెలిపింది. నవంబర్ 5వ తేదీ అర్ధరాత్రి 12.00 గంటల నుండి తెల్లవారుజామున 02.00 గంటల వరకు 2 గంటల పాటు, ఆపై నవంబర్ 23వ తేదీ అర్ధరాత్రి 12.00 గంటల నుండి తెల్లవారుజామున 03.00 గంటల వరకు 3 గంటల పాటు బ్యాంక్ యుపిఐ సేవలు అందుబాటులో ఉండవని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తెలిపింది. అలాగే యూపీఐ సేవలు తీసుకునే దుకాణాదారులు కూడా ఈ సదుపాయం పొందలేరని బ్యాంకు తెలిపింది.

## బంగారం ధర తగ్గిందోచ్..!

### సామాన్యులకు ఊరట కల్గిస్తున్న రేట్లు



నిన్న మొన్నటి వరకు ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం ధరలు గత రెండు రోజుల నుంచి తగ్గుతూ కాస్త ఊరట కలిగిస్తున్నాయి.. ఇక కార్తీక మాసం మొదలైంది. పెళ్లిల్ల సీజన్ వచ్చేసింది. ఈ మాసంలో బంగారం కొనుగోలు చేసే వారు ఎక్కువే.. గోల్డ్ కొనేవారికి గుడ్ న్యూస్ అనే చెప్పాలి. నవంబర్ 1 నుంచి బగారం ధరలు )తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు తగ్గినట్లు బులియన్ మార్కెట్లు చెబుతున్నాయి. శనివారం నాడు బంగారం ధర 150 మేర తగ్గింది. ఆదివారం కూడ బంగారం ధరలు స్థిరంగానే ఉన్నాయి. 22 క్యారెట్ల తులం పసిడి ధర రూ.73, 700 ఉంది. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.80, 400 వద్ద కొనసాగుతోంది. ఇక ఈరోజు వివిధ నగరాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో చూసేద్దాం.

**పసిడి ధరలు..** ఢిల్లీలో 22 క్యారెట్ల తులం పసిడి ధర రూ.73, 800 వద్ద కొనసాగుతోంది. అలాగే 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 80, 550 వద్ద ట్రేడింగ్‌లో ఉంది. ముంబైలో 22 క్యారెట్ల తులం పసిడి ధర రూ.73, 700 ఉంది. 24 క్యారెట్ల తులం పుత్తడి ధర రూ. 80, 400 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో గోల్డ్ రేట్స్.. 22 క్యారెట్ల తులం పసిడి ధర రూ. 73, 700 ఉంది. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 80, 400 వద్ద కొనసాగుతోంది.బెంగుళూరులో 22 క్యారెట్ల తులం పసిడి ధర రూ. 73, 700 ఉంది. 24 క్యారెట్ల తులం పసిడి ధర(Gold Price) రూ.80, 400 వద్ద కొనసాగుతోంది.

**తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్ రేట్స్..** హైదరాబాద్‌లో 22 క్యారెట్ల పది గ్రాముల పుత్తడి ధర రూ.73, 700 ఉండగా.. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 80, 400 వద్ద కొనసాగుతోంది. విజయవాడలో 22 క్యారెట్ల పది గ్రాముల పుత్తడి ధర రూ.73, 700 ఉండగా.. 24 క్యారెట్ల తులం పుత్తడి ధర రూ.80, 400 వద్ద కొనసాగుతోంది. వైజాగ్‌లో 22 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ రేటు రూ. 73, 700 ఉంది. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 80, 400 వద్ద స్థిరంగా ఉంది.

**వెండిధరలు చూస్తే..** ప్రధాన నగరాల్లో వెండి ధరలు(స్థిరంగా ఉన్నాయి. తెలంగాణ, చెన్నై, విజయవాడ, కేరళ, లో కిలో వెండి ధర రూ.1,06,000 వద్ద కొనసాగుతోంది. బెంగుళూరు, ఢిల్లీ, కోల్ కత్తాలో కిలో వెండి ధర రూ.97,000 ఉంది.

## భారతీయ కంపెనీలపై అమెరికా వేటు

రష్యాతో సైనిక సంబంధాల కారణంగా పలు భారతీయ కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించగా, దీనిపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికాతో మాట్లాడుతున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈ భారతీయ కంపెనీలు రష్యా సైనిక-పారిశ్రామిక స్థాపనకు మద్దతు ఇస్తున్నాయని అమెరికా ఆరోపిస్తోంది. ఈ విషయమై అమెరికాతో భారత్ సంప్రదింపులు జరుపుతోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. వ్యూహాత్మక వాణిజ్యం, నాన్-ప్రొలిఫెరేషన్ నియంత్రణలపై భారత్‌కు 'బలమైన చట్టపరమైన, నియంత్రణ ఫ్రేమ్‌వర్క్' ఉందని ఆయన అన్నారు. భారత్ మూడు ప్రధాన బహుపాక్షిక నాన్-ప్రొలిఫెరేషన్ ఎగుమతి నియంత్రణ పాలనలలో కూడా సభ్యులుగా ఉన్నామని స్పష్టం చేశారు. జైస్వాల్ మాట్లాడుతూ.. "భారతదేశం స్థాపించిన నాన్-ప్రొలిఫెరేషన్ ఆధారాలకు అనుగుణంగా, ఎగుమతి నియంత్రణ నిబంధనల గురించి భారతీయ కంపెనీలకు అవగాహన కల్పించడానికి అన్ని సంబంధిత విభాగాలు,ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం. అమలు చేస్తున్న కొత్త చర్యల గురించి కూడా తెలియజేస్తాం. కొన్ని పరిస్థితులలో భారతీయ కంపెనీలను ప్రభావితం చేయవచ్చు." అని పేర్కొన్నారు.

**అసలు విషయం ఏమిటి?** చైనా, స్విట్జర్లాండ్, థాయ్‌లాండ్, టర్కీ దేశాలకు చెందిన కంపెనీలపై కూడా రష్యాకు అధునాతన సాంకేతికత, పరికరాలను సరఫరా చేసినందుకు ఆంక్షలు విధించినట్లు యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. గ్లోబల్ పైరసీ నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించడంతో పాటు, రష్యా యొక్క సైనిక-పారిశ్రామిక స్థావరం కోసం దేశీయ రష్యన్ దిగుమతిదారులు, కీలక వస్తువులు, ఇతర వస్తువుల ఉత్పత్తిదారులను కూడా ఈ చర్య లక్ష్యంగా చేసుకుంటుందని ప్రకటన తెలిపింది.

## బిఎస్ఎన్ఎల్ సరికొత్త ప్లాన్

### ఒక్కసారి రీఛార్జ్ చేస్తే ఏడాదంతా ఫ్రీ!

సామాన్యుల కోసం బీఎస్ఎన్ఎల్ సరికొత్త ప్లాన్ అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేటు టెలికాం సంస్థలు ఇష్టానురీతిగా రీఛార్జ్ ధరలు పెంచేశాయి. కానీ కేంద్రం ఆధ్వర్యంలో నడిచే బీఎస్ఎన్ఎల్ మాత్రం ఆ ప్రయత్నం చేయలేదు. ఎలాంటి ఛార్జీలు పెంచకుండా మెరుగైన సేవలు అందించేందుకు ప్రయత్నిస్తోంది. తాజాగా ఒక్కసారి రీఛార్జ్ చేస్తే ఏడాదంతా ఉచితంగా సేవలు ఉపయోగించుకునేలా కొత్త ప్లాన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్ వాలిడిటీ 365 రోజులు ఉంటుంది. ఇప్పటికే ప్రైవేట్ టెలికాం కంపెనీలు రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను పెంచిన తర్వాత చాలా మంది వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ వైపు ఆకర్షితులవుతున్నారు. ఈ నేపథ్యంలో మరింత మంది యూజర్లను ఆకట్టుకునేందుకు ఏడాదిపాటు ప్రయోజనాలు అందించే చౌకైన రీఛార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ ధర రూ. 1,198. ఈ రీఛార్జ్ ప్లాన్ చెల్లుబాటు 365 రోజులు. దేశవ్యాప్తంగా ఏ నంబర్‌కు అయినా కాల్ చేయడానికి వినియోగదారులకు ప్రతి నెలా 300 ఉచిత నిమిషాలు లభిస్తాయి. అలాగే ప్రతి నెలా 3జీబీ హై స్పీడ్ 3జి/4జి డేటాను పొందుతారు. అంతేకాకుండా ప్రతి నెలా 30 ఉచిత ఎస్ఎంఎస్‌ల సౌకర్యాన్ని కూడా పొందవచ్చు. అలాగే రూ.1999తో అందించే బీఎస్ఎన్ఎల్ ఒక సంవత్సరం ప్లాన్ ధరను కూడా తగ్గించింది. ఇంతకు ముందు రూ. 1999 ఉండగా ఇప్పుడు రూ. 100 తగ్గించి. రూ. 1899కే ఏడాది ప్యాకేజీ అందుబాటులోకి తెచ్చింది.

## పోలియోకు వ్యతిరేకంగా కొనసాగుతున్న పోరాటం




హైదరాబాద్ : భారతదేశంలోని మేఘాలయలో ఇటీవల బయట పడిన పోలియో కేసు నేపథ్యంలో, పోలియోమైలిటిస్ వల్ల కలిగే నిరంతర ముప్పును గుర్తించడం చాలా అవసరం. పోలియో, ఒక తీవ్రమైన వైరల్ అంటువ్యాధి. ప్రధానంగా ఐదేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఇది కోలుకోలేని పక్షవాతం మరియు కొన్ని సందర్భాల్లో మరణానికి దారితీస్తుంది. దశాబ్దాలుగా పురోగతి ఉన్నప్పటికీ, ఈ వ్యాధి ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా మాత్రం మిగిలిపోయింది, ముఖ్యంగా పోలియో రహిత భారతదేశం వంటి దేశాలలో ఇది మరలా రాకుండా నివారించడానికి అప్రమత్తంగా ఉండాలి. హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌లో పీడియాట్రిక్స్ చీఫ్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ నితిన్ చావ్లా మాట్లాడుతూ, "భారతదేశం యొక్క పోలియో రహిత హోదా అనేది నిబద్ధత మరియు సమిష్టి చర్యతో మనం ఏమి సాధించగలమనే దానికి నిదర్శనం. కానీ పోలియోపై పోరాటం మనం సాధించిన దాని గురించి మాత్రమే కాదు-ఇది వేగాన్ని కొనసాగించడం. టీకా ద్వారా నిరంతరం అప్రమత్తంగా ఉండటమే పునరుజ్జీవనాన్ని నిరోధించడానికి ఏకైక మార్గం అని మన గత విజయం గుర్తు చేసేందుకు ఉపయోగపడుతుంది" అని అన్నారు. డాక్టర్ నితిన్ చావ్లా నొక్కిచెబుతూ , ప్రతి బిడ్డకు టీకా వేయడానికి ప్రజా అవగాహన కీలకం. రొటీన్ ఇమ్యునైజేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వలన పోలియో నుండి బలమైన రక్షణ ఏర్పడుతుందన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అడ్వైజరీ కమిటీ ఆన్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యునైజేషన్ (ప్రాక్టీసెస్సి ఫార్సు చేయబడిన టీకా షెడ్యూల్‌ను ఖచ్చితంగా అనుసరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. ఇందులో నోటి ద్వారా పోలియో వ్యాక్సిన్ , 6, 10 మరియు 14 వారాలలో నిష్క్రియాత్మక పోలియో వ్యాక్సిన్ , 16-18 నెలలలో మరియు మళ్లీ 4-6 సంవత్సరాలలో బూస్టర్లు వేయించాలి.

## కోకా-కోలా ఇండియా మహిళా కిసాన్ దివస్ వేడుక




న్యూఢిల్లీ మహిళా కిసాన్ దివస్‌ను పురస్కరించుకుని, కోకా-కోలా ఇండియా మహిళా రైతుల విశేషమైన కృషికి మరియు సుస్థిర వ్యవసాయం వైపు వారి ప్రయాణాలకు ధన్యవాదాలు తెలియజేయడానికి ప్రఖ్యాత చిత్రకారుడు పిఎస్ రాథోడ్ తో కలిసి పనిచేసింది. ఈ కళాకారుడి కాన్వాస్ -రెజీనా, రాణి, సువర్ణ, ప్రీతి, బసంతి- అనే ఐదుగురు మహిళా రైతులను ప్రముఖంగా చాటిచెప్పింది. విభిన్న భారతీయ రాష్ట్రాల నుండి వచ్చి న వీరితో కాన్వాస్ పై ఆకర్షణీయమైన ఇలస్ట్రేషన్ ప్రాణం పోసుకుంది.కష్టనష్టాలను తట్టుకోవడం, పరివర్తనకు సంబంధించిన స్ఫూర్తిదాయకమైన కథలు ఈ కార్యక్రమానికి గుండె కాయ గా ఉన్నాయి. కొడగులో రాణి బంజరు భూమిని అభివృద్ధి చెందుతున్న కాఫీ తోటగా పునరుజ్జీవింపజేసింది. స్థిర మైన ఆదాయాన్ని పొందుతూ తన వ్యక్తిగత నష్టాన్ని అభివృద్ధి చెందుతున్న సంస్థగా మార్చింది. ఆమె అంకిత భావం, నాయకత్వం ఆమెకు మడికేరి హైలాండ్స్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీకి బోర్డు డైరెక్టర్‌గా స్థానం సంపాదిం చింది. కొల్హాపూర్‌లో, చిన్నకారు రైతు నుండి విజయవంతమైన వ్యాపారవేత్తగా సువర్ణ ప్రయాణం సుస్థిర పద్ధతుల శక్తిని ప్రదర్శిస్తుంది. ఆమె వినూత్నమైన వర్మీకంపోస్టింగ్‌ని ఉపయోగించడం వల్ల నేల సారం పెరిగింది. అది ఆమె చెరకు, కూరగాయల దిగుబడిని గణనీయంగా పెంచింది. ఆమె కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్ని చేకూర్చింది. మహిళలు సుస్థిర వ్యవసాయంలో మాత్రమే నాయకులు కాదుబీ వారు వారి కమ్యూనిటీలలో మార్పులో కూడా కీలకంగా వ్యవహరించారు. మంచి వ్యవసాయ పద్ధతులను (జీఏపీలు) అవలంబించడం ద్వారా, వీరు ఆహార భద్ర తను పెంపొందించుకుంటారు. తమ కుటుంబాల శ్రేయస్సును మెరుగుపరుస్తారు. ఉద్యోగాలను సృష్టిస్తారు. స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తారు. వ్యవసాయంలో మహిళలు చూపే తీవ్ర ప్రభావాన్ని వివరిస్తారు. ఈ ప్రాజెక్ట్ గురించి చిత్రకారుడు పిఎస్ రాథోడ్ తన ఆలోచనలను ఇలా పంచుకున్నారు. "ఈ స్కెచ్‌లను రూపొం దించడం ఒక కళాత్మక సవాలు కంటే ఎక్కువబీ ఈ మహిళలు కలిగి ఉన్న ధైర్యం, వినూత్నతలను సంగ్రహించ డానికి ఇది ఒక అవకాశం. నా పని వారి శక్తిని, భారతీయ వ్యవసాయానికి సుస్థిర భవిష్యత్తును రూపొందించ డంలో వారు పోషించే కీలక పాత్రను ప్రతిబింబిస్తుందని నేను ఆశిస్తున్నాను." కోకా-కోలా ఇండియా & సౌత్‌వెస్ట్ ఆసియా ( సీనియర్ డైరెక్టర్ (సీఎస్ఆర్ అండ్ సస్టైనబిలిటీ) రాజేష్ అయాపిల్ల ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మహిళా రైతులు మన కమ్యూనిటీలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వ్యవసాయానికి వారి కీలక సహకారానికి మద్దతు ఇస్తున్నందుకు మేం గర్విస్తున్నాం. ది కోకా-కోలా ఇండియా ఫౌండేషన్ ఆనందనతో కలిసి గత దశాబ్ద కాలంగా మేం చేసిన పని ద్వారా, వ్యవసాయ పద్ధతులలో ఆవిష్కరణలు, కోలుకునే తత్వాన్ని పెంపొందించడంలో ఈ మహిళలు ఎంత శక్తివంతంగా ఉన్నారో ప్రత్యక్షంగా చూశాం. వారి అంకితభావం కుటుంబాలను నిలబెట్టడమే కాకుండా వారి పర్యావరణ వ్యవస్థలో సమాజానికి ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది" అని అన్నారు.

## గత రికార్డ్స్ బ్రేక్ చేసిన ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024




బెంగళూరు : తమ నెల రోజుల పాటు కొనసాగే అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ (ఏజిఐఎఫ్) 2024 దేశవ్యాప్తంగా ఉన్న తమ కస్టమర్లు, విక్రేతలు మరియు బ్రాండ్ భాగస్వాముల కోసం ఇంతకు ముందు ఎన్నడూ లేనంత ఉత్తమమైన షాపింగ్ సంబరంగా నిలిచిందని అమేజాన్ ఇండియా ఈ రోజు ప్రకటించింది. ఏజిఐఎఫ్ 2024 సెప్టెంబర్ 27 నుండి ప్రారంభమైంది. 24 గంటల ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ తో, ల్యాప్ టాప్స్, టివిలు, స్మార్ట్ ఫోన్లు, ఫ్యాషన్ మరియు బ్యూటీ, హోమ్ డెకార్, ఉపకరణాలు, ఫర్నిచర్, కిరాణా వంటి శ్రేణులలో ప్రముఖ బ్రాండ్స్ నుండి 25,000కి పైగా కొత్త విడుదలలు పొందడానిక కస్టమర్లకు అవకాశం ఇచ్చింది. ఏజిఐఎఫ్ 2024 కూడా విక్రేతల విజయం కోసం కొత్త మైలురాళ్లను ఏర్పాటు చేసింది మరియు గత ఏడాదితో పోల్చినప్పుడు విక్రయాల్లో ఒక కోటిని అధిగమించిన విక్రేతలు 70%కి పైగా పెరిగారు. ఈ ఆన్ లైన్ మార్కెట్ ప్రదేశం తమ వేగవంతమైన డెలివరీ సామర్థ్యాలకు మద్దతుగా, అదే రోజు లేదా మరుసటి రోజు లోగా భారతదేశంవ్యాప్తంగా ఉన్న ప్రైమ్ సభ్యులకు 3 కోట్లకు పైగా ఉత్పత్తులను డెలివరీ చేసింది - ఇది గత ఏడాదితో పోల్చినప్పుడు 26% పెంపుదల. "ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 భారతదేశపు గొప్ప షాపింగ్ వ్యవస్థగా మారింది, ఇంతకు ముందున్న రికార్డ్స్ అన్నింటినీ బద్దలు కొట్టింది. రోజూవారీ అవసరాలు నుండి అత్యధిక విలువ గల కొనుగోళ్ల వరకు, దేశవ్యాప్తంగా వచ్చిన ఈ అనూహ్యమైన ప్రతిస్పందన అమేజాన్ ఇండియాతో కస్టమర్ల యొక్క లోతైన నమ్మకాన్ని సూచిస్తోంది. విస్తృతమైన ఎంపిక, సాటిలేని విలువ, వేగవంతమైన డెలివరీ మరియు నిరంతర ఆవిష్కరణ ద్వారా సాటిలేని షాపింగ్ అనుభవాన్ని కేటాయించడంలో ఏజిఐఎఫ్ మా అభిరుచికి ఉదాహరణగా నిలిచింది. కస్టమర్లు, విక్రేతలు మరియు భాగస్వాములు యొక్క మా పూర్తి వ్యవస్థ కోసం గొప్ప విలువను అందించే మరిన్ని అవకాశాలను సృష్టించడానికి మేము కట్టుబడ్డాము" అని సౌరభ్ శ్రీవాత్సవ, వైస్ ప్రెసిడెంట్-కాటగిరీస్, అమేజాన్ ఇండియా అన్నారు.

## అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్!

- ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్
- రూ.1.4 లక్షల కోట్ల భారీ పెట్టుబడి
- 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యం




అమరావతి ఏపీలో భారీ పెట్టుబడికి రంగం సిద్ధమైంది. ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ ఏఎమ్/ఎన్ఎస్ ఇండియా ఏపీలోని అనకాపల్లి జిల్లాలో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్ట్‌ను స్థాపించడానికి రెడీ అయ్యాయి. పెట్టుబడుల వేటలో కూటమి సర్కార్, మంత్రి నారా లోకేశ్ ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఏపీ పెట్టుబడులకు స్వర్గధామమని పదే పదే చెబుతున్న సీఎం చంద్రబాబు... ఆ దిశగా కంపెనీలను ఆకర్షించే పనిపడ్డారు. ఇటీవల అమెరికా పర్యటించిన ఐటీ మంత్రి నారా లోకేశ్...ప్రపంచంలోనే టాప్ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యి పెట్టుబడులను ఆహ్వానించారు. రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడి ఏపీ కూటమి సర్కార్ ప్రయత్నాలు ఫలించి పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో దేశంలోనే అతి పెద్ద పెట్టుబడి రూ.లక్షా 40 వేల కోట్ల ప్రాజెక్టు ఏపీకి రాబోతున్నట్లు తెలుస్తోంది. ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ ఏఎం/ఎన్ఎస్ ఇండియా అనకాపల్లిలో భారీ స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిసింది. అనకాపల్లి జిల్లాలో రూ.1.4 లక్షల కోట్లతో 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ భావిస్తున్నాయి. మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ సీఈవో ఆదిత్య మిట్టల్ జూమ్ కాల్ మీటింగ్ లో స్టీల్ ప్రాజెక్ట్ పై చర్చించారు. ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఏపీలోని నక్కపల్లిలో రూ.1.4 లక్షల కోట్లతో స్టీల్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసేందుకు వీరి మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఉక్కు దిగ్గజాల అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ పెట్టుబడులలో ఇది ఒకటి. ఈ ప్లాంట్ గుజరాత్‌లోని హజీరా ప్లాంట్ కంటే పెద్దదిగా తెలుస్తోంది.

**రెండు దశల్లో పెట్టుబడి?** ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో రూ.80 వేల కోట్ల పెట్టుబడితో ఏడాదికి 7.3 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో బ్లాస్ట్ ఫర్నేస్ స్టీల్ ప్లాంట్‌ను నక్కపల్లిలో ఏర్పాటు చేస్తారు. తొలి దశ కోసం ఈ కంపెనీ 2,600 ఎకరాల భూమిని కోరినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులో భాగంగా రెండో దశలో రూ. 60 వేల కోట్ల పెట్టుబడితో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు ఉత్పత్తిని పెంచనున్నారు. ఇందులో అదనంగా 2,000 ఎకరాల భూమిని ఈ సంస్థ కోరుతుంది. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ పక్కన దాదాపు 1,800 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. ఈ భూమిని పరిశీలించాలని ప్రభుత్వ వర్గాలు కంపెనీ ప్రతినిధులకు సూచించినట్లు సమాచారం.

**85 వేల మందికి ఉపాధి:** అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్రతినిధులు ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. ఈ చర్చలు కొలిక్కి వస్తే 2029 నాటికి స్టీల్ ప్లాంట్ లో ఉత్పత్తి ప్రారంభించడానికి కంపెనీలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం మాత్రం ముందుగా ఉత్పత్తి మొదలుపెట్టాలని కోరుతుంది. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా 25 వేల మందికి, పరోక్షంగా 60 వేల మందికి ఉపాధి దొరుకుతుంది. ఒడిశా, ఛత్తీస్‌గడ్ నుంచి ముడి ఖనిజాన్ని పైపు లైన్ల ద్వారా ఇక్కడకు తీసుకొచ్చి స్టీల్ ఉత్పత్తి చేసే అవకాశముందని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

## డుగ్గు.. డుగ్గుమంటూ రానున్న కొత్త రాయల్ ఎన్‌ఫీల్డ్

రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిళ్లకు భారతీయ కస్టమర్లలో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. వీటిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350, బుల్లెట్ 350, హంటర్ 350, హిమాలయా 450 వంటి మోటార్ సైకిళ్లు బాగా ప్రాచుర్యం పొందాయి. మీరు కూడా భవిష్యత్తులో కొత్త రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ కొనాలని ఆలోచిస్తుంటే మీకో గుడ్ న్యూస్. రాయల్ ఎన్‌ఫీల్డ్ రాబోయే రోజుల్లో తన 650సీసీ మోటార్ సైకిల్ సెగ్మెంట్‌ను విస్తరించబోతోంది. వార్తా వెబ్సైట్ గాడివాడిలో ప్రచురితమైన ఒక వార్త ప్రకారం, కంపెనీ ఈ విభాగంలో 3 మోటార్సైకిళ్లను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. అలాంటి 3 రాయల్ ఎన్‌ఫీల్డ్ 650సీసీ మోటార్ సైకిళ్ల గురించి తెలుసుకుందాం.

**రాయల్ ఎన్‌ఫీల్డ్ బేర్ 650** రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇటీవల తన 650సీసీ ప్లాట్ ఫామ్ పై ఆధారపడిన ఐదో బైక్‌ను బేర్ 650 పేరుతో ఆవిష్కరించింది. రాబోయే రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇంటర్సెప్టర్ బేర్ 650 బైక్ ముందు భాగంలో 19-అంగుళాల వీల్, వెనుక భాగంలో 17-అంగుళాల వీల్ కలిగి ఉంటుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ 648 సీసీ సమాంతర ట్విన్ ఇంజిన్ ను కలిగి ఉంటుంది. ఇది 56.5 ఎన్ఎమ్ గరిష్ట టార్క్, 47 బిహెచ్‌పీ గరిష్ట శక్తిని ఉత్పత్తి చేస్తుంది.

**రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650** రాయల్ ఎన్‌ఫీల్డ్ తన బెస్ట్ సెల్లింగ్ క్లాసిక్ 350 పెద్ద వెర్షన్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. రాబోయే రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 బైకులో 648సీసీ ప్యారలల్-ట్విన్ ఇంజన్ ఉంటుంది. ఇది గరిష్టంగా 47.4 బిహెచ్‌పీ శక్తిని, 52.4 ఎన్ఎమ్ గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. రాబోయే రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 భారత రోడ్లపై అనేకసార్లు స్పాట్ టెస్ట్ చేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 రెట్రో చార్మ్ డిజైన్‌ను కొనసాగిస్తుందని అనేక మీడియా నివేదికలు పేర్కొన్నాయి.

**రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 650** వచ్చే ఏడాది అంటే 2025లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 650ను విడుదల చేయడానికి కంపెనీ సన్నాహాలు చేస్తోంది. రాబోయే రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 650 భారత రోడ్లపై టెస్టింగ్ సమయంలో చాలాసార్లు కనిపించింది. బుల్లెట్ 650 బైకులో 648 సీసీ ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉండనుంది. ఇది గరిష్టంగా 47.4 బిహెచ్‌పీ శక్తిని, 52.4 ఎన్ఎమ్ గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మోటార్ సైకిల్ ఇంజిన్ 6-స్పీడ్ గేర్ బాక్స్‌తో వస్తుంది.

## బి కొత్తకోటలో రిలయన్స్ ట్రెండ్స్ ప్రారంభం




భారత దేశంలో అతి పెద్ద మరియు వేగముగా వృద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్ మరియు యాక్ససరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ అన్నమయ్య జిల్లాలోని బి కొత్తకోట, లో నూతన స్టోర్ ని ప్రారంభించింది. ఈ స్టోర్ బి కొత్తకోట ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో మరియు తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉంది. ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చు ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3499 షాపింగ్ చేస్తే రూ.249 కి ఆకర్షనీయమైన బహుమతి పొందవచ్చు. అంతేకాదు రూ.4500 కొనుగోలు పై వినియోగదారులు రూ.1500 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారు.

## స్టాక్ మార్కెట్‌లపై సర్వత్రా ఆసక్తి

- అమెరికా ఎన్నికల వేళ
- గత వారం స్వల్పంగా పెరిగిన షేర్ మార్కెట్
- ఈ వారం పలు షేర్లపై కన్నేసిన ఇన్వెస్టర్లు



ఇటివల దీపావళి వేళ స్టాక్ మార్కెట్ల పాజిటివ్ ట్రెండ్ తర్వాత సోమవారం వీటి ధోరణి ఎలా ఉంటుందోనని మదుపర్లు ఆసక్తితో ఉన్నారు. ఎందుకంటే నవంబర్ 5న అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. దీంతోపాటు వడ్డీరేట్లపై ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం, విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ల కార్యకలాపాలు, దేశీయ కంపెనీల త్రైమాసిక ఫలితాలు కూడా ఈ వారం స్టాక్ మార్కెట్ల దిశను నిర్దేశించనున్నాయి. ఈ వారం కీలక ఈవెంట్లు ఉన్నాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా నవంబర్ 5న జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే అందరి దృష్టి ఉందని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రీసెర్చ్ హెడ్ సంతోష్ మీనా అన్నారు. ఇది కాకుండా భౌగోళిక రాజకీయ ఒత్తిళ్లు, ముడి చమురు ధరలు కూడా మార్కెట్‌పై ప్రభావం చూపుతాయన్నారు. దేశీయంగా చూస్తే రెండో త్రైమాసిక ఫలితాలు కూడా చాలా కీలకం కానున్నాయని సంతోష్ మీనా చెప్పారు.

**త్రైమాసిక ఫలితాలు** దేశీయంగా డాక్టర్ రెడ్డీస్, టైటాన్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్‌తో సహా ఇతర కంపెనీలు ఈ వారం త్రైమాసిక ఫలితాలను ప్రకటిస్తాయి. అలాగే హెచ్‌డిఎఫ్‌సి మాన్యుఫ్యాక్చరింగ్ పిఎంఐసర్వీసెస్ వంటి కీలక గణాంకాలు విడుదల కానున్నాయి. ఇవి మార్కెట్ పాయింట్ నుంచి ముఖ్యమైనవి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నిరంతర విక్రయాల కారణంగా గత నెలలో ప్రధాన సూచీలు తమ ఆల్‌టైమ్ గరిష్టాల నుంచి ఏడు శాతానికి పైగా పడిపోయాయి.

**ఎన్నికల ప్రభావం** అమెరికా అధ్యక్ష ఎన్నికలపై గ్లోబల్ మార్కెట్లు కొద్దిరోజుల పాటు ప్రతిస్పందిస్తాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయకుమార్ పేర్కొన్నారు. ఆ తర్వాత అమెరికా స్థూల జాతీయోత్పత్తి వృద్ధి, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లపై ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వంటి అంశాలు మార్కెట్ కదలికలను ప్రభావితం చేస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**లక్ష కోట్లకు పైగా విక్రయం** గత వారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు దాదాపు రూ.14,000 కోట్లను విక్రయించారు. అక్టోబర్‌లో ఎఫ్ఐఐలు మొత్తం రూ.1.2 లక్షల కోట్లకు విక్రయించారు. గత నెలలో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్‌లో రూ.1.07 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు.

**నిపుణులు ఏమన్నారంటే..** నిఫ్టీ 50 ఇండెక్స్ 24,500 స్థాయిని దాటలేక పోతున్నదని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ రీసెర్చ్ హెడ్ సంతోష్ మీనా చెబుతున్నారు. ప్రస్తుతం సపోర్ట్ లెవల్ 24,000 నుంచి 23,900 వరకు ఉందన్నారు. ఇది బ్రేక్ చేస్తే నిఫ్టీ తన 200 రోజుల మూవింగ్ యావరేజ్ 23,500 స్థాయికి వెళ్లవచ్చన్నారు. అదే సమయంలో 24,500 మధ్య 24,650 బలమైన నిరోధ స్థాయిలు ఉన్నట్లు వెల్లడించారు.

**బ్యాంక్ నిఫ్టీ** ఈ వారం బ్యాంక్ నిఫ్టీ బలాన్ని ప్రదర్శించి 1.75 శాతం లాభంతో ముగిసిందని మాస్టర్ క్యాపిటల్ సర్వీసెస్ డైరెక్టర్ పాలకా అరోరా చోప్రా తెలిపారు. దీని బలమైన మద్దతు 51,000 స్థాయిలో ఉందన్నారు. ఇది విచ్ఛిన్నమైతే 50,500 స్థాయిలను చూడవచ్చన్నారు. అదే సమయంలో ఎగువ స్థాయిలలో 51,800 నుంచి 52,300 వరకు రావచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## క్రెడిట్‌కార్డు హోల్డర్లకు ఐసీఐసీఐ బ్యాంకు షాక్

ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగింది. ముఖ్యంగా ప్రతి ఉద్యోగస్తుడికి ఓ క్రెడిట్ కార్డు ఉంటుందంటే వీటి వినియోగం ఎలా ఉందో? అర్థం చేసుకోవచ్చు. క్రెడిట్ కార్డుదారులను ప్రోత్సహించేందుకు చాలా బ్యాంకులు క్రెడిట్ కార్డుల వినియోగం ప్రత్యేక ఆఫర్లను ఇస్తున్నాయి. కానీ ఐసీఐసీఐ బ్యాంకు మాత్రం ఇటీవల తన క్రెడిట్ కార్డుల నిబంధనలు సవరించింది. ముఖ్యంగా కొన్ని సేవలపై ప్రత్యేక చార్జీలను విధించింది. ఈ నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంకు క్రెడిట్ కార్డు తాజా నిబంధనల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఐసీఐసీఐ బ్యాంకు క్రెడిట్ కార్డుల నిబంధనలను మార్చింది. వివిధ క్రెడిట్ కార్డ్‌లపై ప్రోత్సాహకాలను తగ్గించింది. బీమా, ఆహార కొనుగోళ్లు, విమానాశ్రయ లాంజ్ యాక్సెస్, ఇంధన సర్‌చార్జ్ మినహాయింపు, లేట్ పేమెంట్ జరిమానాలు వంటి సేవలపై తాజా నిబంధనలు ప్రభావం చూపుతాయి. ఐసీఐసీఐ బ్యాంక్ ఇప్పటికే తన క్రెడిట్ కార్డ్ కస్టమర్లకు మార్పుల గురించి ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేసింది. ముఖ్యంగా యుటిలిటీ ఖర్చుల కోసం రివార్డ్ పాయింట్లను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. రూ.80000 రివార్డ్ పాయింట్‌ల పరిమితిని ప్రస్తుతం రూ.40,000కు తగ్గించారు. అలాగే కిరాణా %ం% డిపార్ట్‌మెంటల్ స్టోర్‌ల కోసం నెలకు రూ.40,000 వరకు రివార్డ్ పాయింట్‌లను పొంవచ్చని చెబుతున్నారు. అయితే కిరాణా, డిపార్ట్‌మెంటల్ స్టోర్‌ల కోసం నెలకు రూ.20,000 వరకు ఖర్చు చేసే రివార్డ్ పాయింట్‌లను ప్రస్తుత సంపాదన రేటు ప్రకారం పొంవచ్చు. ప్రభుత్వ సంబంధిత ఖర్చులు మినహా ఐసీఐసీఐ బ్యాంక్ ఎమరాల్డే ప్రైవేట్ మెటల్ క్రెడిట్ కార్డ్ ఖర్చులపై మీరు రివార్డ్ పాయింట్‌లను పొందవచ్చని ఐసీఐసీఐ తాజా నోట్‌లో పేర్కొంది. ఇంధనంపై ఇంధన సర్‌ఛార్జ్ మినహాయింపులు నెలకు రూ. 50,000కు మాత్రమే పరిమిం చేసింది. అలాగే రూ. 100కు మించిన ఖర్చులకు ఇంధన సర్‌చార్జి మినహాయింపు ఉండదు. అలాగే స్పా యాక్సెస్ అందించే డ్రీమ్ ఫోక్స్ కార్డుపై ఇక ఆ సేవలు అందుబాటులో ఉండవు. వార్షిక రుసుము రివర్సల్, ప్రయోజనాల కోసం ఖర్చు థ్రెషోల్డ్ క్రెడిట్ కార్డ్ ద్వారా చేసిన అద్దె, విద్యా చెల్లింపులను మినహాయిస్తుంది. వార్షిక రుసుముకు సంబంధించిన రివర్సల్ కోసం ఖర్చు థ్రెషోల్డ్ రూ.లఓకు సవరించారు. మీ క్రెడిట్ కార్డ్ నుండి అంతర్జాతీయ విద్యా చెల్లింపులతో సహా పాఠశాల లేదా కళాశాలకు నేరుగా చేసిన చెల్లింపులకు రుసుము వసూలు చేయరు. అయితే, థర్డ్‌పార్టీ యాప్‌ల ద్వారా చేసిన విద్య చెల్లింపులకు లావాదేవీ మొత్తంలో 1 శాతం రుసుము వసూలు చేస్తారు. ఇంధన లావాదేవీకి రూ.10 వేలుకు మించి చేస్తే 1 శాతం రుసులు వసూలు చేస్తారు. అలాగే యాడ్ ఆన్ కార్డులకు వార్షిక రుసుము కింద రూ. 199 వసూలు చేస్తారు. లేట్ పేమెంట్స్ చార్జీలను కూడా పేమెంట్ బకాయికు అనుగుణంగా రూ.100 నుంచి రూ.1100 వరకు పెంచారు. అలాగే విమానాశ్రయాల్లో దేశీయ లాంజ్ యాక్సెస్ కోసం త్రైమాసికానికి కచ్చితంగా రూ.75 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అలాగే రివాల్వింగ్ క్రెడిట్ సదుపాయం కోసం రిటైల్ లావాదేవీలు, నగదు అడ్వాన్స్‌లు నెలకు 3.75 శాతానికి సవరించారు.

# బీసీల అణచివేత కోసమే నీట్, సంస్కృతం




చెన్నై: నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ పై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ పరీక్షను ఆయన సంస్కృత భాషతో పోల్చారు. బీసీ, గ్రామీణ, అణగారిన వర్గాల అభ్యర్థులను అవకాశాలకు దూరం చేసేందుకు నీట్ పరీక్ష, సంస్కృత భాషలను ఉపయోగిస్తున్నారని ఉదయనిధి విమర్శించారు. “1920వ దశకంలో సంస్కృత భాష తప్పనిసరిగా తెలిసిన వారికే వైద్య విద్యా కోర్సుల్లో అడ్మిషన్లు ఇచ్చేవారు. ఆ విధానం వల్ల ఆనాడు ఎంతోమంది బీసీలు వైద్యవిద్యకు దూరమయ్యారు” అని ఆయన చెప్పారు. “ద్రవిడ రాజకీయాలు - భాష, సాహిత్య భావనలు” అనే అంశంపై కేరళలోని కోజికోడ్లో ఏర్పాటు చేసిన సదస్సులో ఉదయనిధి ఈ కామెంట్స్ చేశారు. తమిళ సాహిత్యం, భాష అనేవి ద్రవిడ రాజకీయాలకు పునాది రాళ్లు అని ఆయన చెప్పారు. తమిళనాడు, కేరళ దేశంలోనే అత్యంత ప్రగతిశీలక రాష్ట్రాలు అని తెలిపారు. ఈ రెండు రాష్ట్రాలు ఫాసిస్ట్, మతవాద శక్తులను పాలనకు దూరంగా ఉంచడంలో సక్సెస్ అయ్యాయన్నారు.

**బాలీవుడ్ పై హాట్ కామెంట్స్:** బాలీవుడ్ చిత్ర పరిశ్రమపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు దక్షిణాదిలో చిత్ర పరిశ్రమలు ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. బాలీవుడ్లో కేవలం హిందీ సినిమాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. మరాఠీ, భోజ్పురి, బిహారీ, హర్యానా, గుజరాత్ సినిమాలను తొక్కేస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. ఉత్తరాదిలో కొన్ని రాష్ట్రాలకు సొంత పరిశ్రమలే లేవు అని అన్నారు. ఆయా రాష్ట్రాలు తమ సొంత భాషను రక్షించుకోవడంలో విఫలమైతే ఆ స్థానాన్ని హిందీ ఆక్రమించే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

### టీబీ వ్యాధి నివారణలో..

# భారత్ పురోగతి అద్భుతం

● వినూత్న రీతిలో ప్రయత్నాల వల్లే టీబీ తగ్గుదల ● అంకితభావం, వినూత్న పద్ధతుల్లో కృషి ఫలితంగానే సాధ్యమైంది
● ఉమ్మడి స్ఫూర్తితో టీబీపై పోరాటాన్ని కొనసాగిస్తాం ● ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ స్పందన



ఢిల్లీ: టీబీ (క్షయ) నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన వెల్లడించారు. అంకితభావం, వినూత్న రీతిలో ప్రయత్నాల ఫలితంగానే దేశంలో టీబీ తగ్గుదలకు కారణమని అన్నారు. ఇకపై కూడా ‘ఉమ్మడి స్ఫూర్తి’తో టీబీ రహిత భారత్ కోసం పోరాడతామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ స్పందించారు. టీబీ నివారణలో భారత్ సాధించిన అద్భుతమైన పురోగతిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందంటూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టుపై ప్రధాని మోదీ ఈ మేరకు స్పందించారు. కాగా దేశంలో 2015 నుంచి 2023 మధ్య కాలంలో టీబీ వ్యాప్తి రేటు 17.7 శాతం మేర తగ్గిందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టీబీ తగ్గుదల రేటు 8.3 శాతం ఉండగా భారత్లో రెట్టింపు ఫలితం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తమ ప్రభుత్వం ‘ని-క్షయ్ పోషణ్ యోజన’ వంటి కీలకమైన కార్యక్రమాలను చేపడుతోందని, తద్వారా జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని విస్తరించిందని నడ్డా ప్రస్తావించారు. ఇక మల్టీ-డ్రగ్ రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ చికిత్స కోసం కొత్తగా ‘బీపీఏఎల్ఎం డ్రగ్ కోర్స్’ ని ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. క్షయవ్యాధిపై జరుగుతున్న పోరాటంలో నిబద్ధతతో కీలక పాత్ర పోషిస్తున్న ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆరోగ్య కార్యకర్తల అవిశ్రాంత ప్రయత్నాలను తాను గుర్తిస్తున్నట్టు నడ్డా చెప్పారు.

# ఝార్ఖండ్లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి

● యూనిఫాం సివిల్ కోడ్కు గిరిజనులను దూరంగా ఉంచుతాం ● అక్రమ వలసదారులతో గిరిజన జనాభా తగ్గిపోతోంది
● చొరబాటుదారులను తరిమి కొడతాం ● రాంచీ ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా



రాంచీ: ఝార?ండ్లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న చొరబాటుదారులను తరిమికొడతామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. సోరెన్ ప్రభుత్వ పాలనలో అక్రమ వలసదారుల సంఖ్య ఎక్కువ అవుతున్నందు వల్ల సంతాల్ పరగణాలో గిరిజన జనాభా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చట్టం తెస్తుందని తెలిపారు. అక్రమార్కులు ఇక్కడికి వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్లిళ్లు చేసుకొని భూములను ఆక్రమించుకుంటున్నారని షా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని అరికట్టకపోతే రాష్ట్ర సంస్కృతికి, ఉపాధికి, ఆడబిడ్డలకు భద్రత ఉండదని అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫాం సివిల్ కోడ్) ప్రవేశపెడతామని..

అయితే గిరిజనులను దానికి దూరంగా ఉంచుతామన్నారు. రాంచీలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా ‘సంకల్ప్ పత్ర’ పేరుతో బీజేపీ మ్యానిఫెస్టో విడుదల చేశారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా భాజపా సంక్షేమ పథకాలను రూపొందిస్తోందని అన్నారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. పేపర్ లీక్లకు పాల్పడుతున్న వారిపై సీబీఐ, సిట్ సోదాలు నిర్వహించి, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విఫలమయ్యారని మండిపడ్డారు. వారికి తగిన బుద్ధి చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీను గెలిపించాలని కోరారు.

మహిళలను వేధించే చొరబాటుదారులను తలకిందులుగా వేలాడదీస్తామని హెచ్చరించారు. జేఎంఎం ప్రభుత్వం తప్పుడు విధానాల వల్ల ఎక్సైజ్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ సమయంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. నక్సలిజానికి కొందరు ఆజ్యం పోస్తున్నారని ఆరోపిస్తూ.. 2026 మార్చి నాటికి ఈ సమస్యను నిర్మూలిస్తామని ఉద్ఘాటించారు

.“ఇటీవలి లోక్సభ ఎన్నికల ఫలితాల ప్రకారం చూస్తే.. ఝార?ండ్ ఎన్నికల్లో 81 స్థానాల్లో ఎన్డీయే 52 కైవసం చేసుకుంటుంది. అధికారంలోకి రాగానే అవినీతి నేతలను కటకటాల వెనక్కు పంపుతాం. రూ.1.36 లక్షల కోట్లు బొగ్గు గనుల బకాయిలు క్లియర్ చేయమని హేమంత్ సోరెన్ కోరుతున్నారు. కానీ, కేంద్రం ఇప్పటికే ఝార?ండ్కు రూ.3.80 లక్షల కోట్లు కేటాయించింది” అని అమిత్ షా పేర్కొన్నారు.

ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీయే, ఇండియా కూటములకు అగ్ని పరీక్షగా మారాయి. ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) అధినేత హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ఇండియా కూటమితోపాటు జైరాం మహతో ఏర్పాటు చేసిన కూటమి బీజేపీకి సవాలు విసురుతుండగా.. హిందుత్వతోపాటు జేఎంఎం నేతల అవినీతి అంశాలు ఇండియా కూటమిని కలవరపెడుతున్నాయి. ఝార?ండ్లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ నెల 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

**బీజేపీ మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు**
రూ.500లకే గ్యాస్ సిలిండర్
ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగావకాశాలు
మహిళలకు ప్రతి నెలా రూ.2,100
ఉమ్మడి పౌరస్మృతి అమలు

### తండ్రి హంతకురాలిని ప్రేమతో

# కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంక

● వయనాడ్ ఉప ఎన్నిక ప్రేమ, ద్వేషాల మధ్య జరుగుతున్న పోరాటం ● కోపంతో ద్వేషంతో కాదు.. వినయం, ఆప్యాయతతో రాజ్యాంగాన్ని రాశారు ● దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం జరుగుతోంది ● ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్లో రాహుల్ గాంధీ



వయనాడ్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం దేశంలో ప్రధాన పోరాటమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కోపంతోనో ద్వేషంతోనో రాజ్యాంగం రాయలేదని, వినయం, ఆప్యాయతతో రాశారన్నారు. సోదరి ప్రియాంకకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వయనాడ్లోని మనంతవడిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ప్రసంగించిన రాహుల్.. తమ తండ్రి హత్య కేసులో దోషిని (నళినిని ఉద్దేశిస్తూ) కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంక అని కొనియాడారు. వయనాడ్లో జరుగుతున్న ఎన్నిక ప్రేమ, ద్వేషాల మధ్య జరుగుతోన్న పోరాటమన్నారు. “మా నాన్న (రాజీవ్ గాంధీ) హత్యకేసులో దోషిగా తేలిన వ్యక్తిని కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంకా గాంధీ. నళినిని కలిసిన తర్వాత నా దగ్గరకు వచ్చిన ప్రియాంక ఎంతో భావోద్వేగానికి గురయ్యింది. అంతేకాదు, ఆమెను చూస్తే బాధేసినట్లు చెప్పింది” అని రాహుల్ గాంధీ గుర్తు చేసుకున్నారు. ప్రియాంకను సోదరిగా పొందడం తన అదృష్టమని, ఇప్పుడు వయనాడ్లో విజయం సాధిస్తే అత్యుత్తమ ఎంపీగాను ఉంటారని చెప్పారు. దేశంలో ఇప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం జరుగుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ద్వేషంతోనో, కోపంతోనే రాజ్యాంగాన్ని రాయలేదని.. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడి, ఏళ్లపాటు జైళ్లలో గడిపిన వారు వినయంతో, ప్రేమతో దీనిని రాశారన్నారు. అందుకే మనకు కావాల్సింది ద్వేషపూరిత రాజకీయాలు కాదని, ప్రేమ, ఆప్యాయతతో కూడిన రాజకీయాలు అవసరమన్నారు.

### ఎలాగైనా అధికారంలో కొనసాగడమే

# ప్రధాని మోడీ లక్ష్యం

● వ్యాపార వేత్తల ప్రయోజనాలకే మోడీ ప్రాధాన్యత ● పారిశ్రామిక వేత్తల కోసం మాత్రమే కేంద్రం పనిచేస్తోంది ● కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ



వయనాడ్: కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల శ్రేయస్సు కంటే బడా వ్యాపార వేత్తల ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. ప్రజలను విభజించడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడం,ప్రజాస్వామ్య సంస్థలను అణచివేయడం ద్వారా అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రియాంక ప్రసంగించారు.‘మోడీ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల కోసం మాత్రమే పని చేస్తోంది. ప్రజలకు మెరుగైన జీవితాన్ని అందించడం మోడీ ఉద్దేశం కాదు. కొత్త ఉద్యోగాలు సృష్టించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఆయన పని చేయడం లేదు. మెరుగైన ఆరోగ్యం, విద్య కోసం కార్యక్రమాలు చేపట్టడం లేదు.ప్రజలను విభజించి అధికారంలో కొనసాగేందుకు మాత్రమే మొగ్గుచూపుతున్నారు’అని వ్యాఖ్యానించారు.‘ఏ మతానికి చెందిన వారైనా అందరూ కలిసి జీవించే భూమి వయనాడ్. పజాస్సి రాజా, తలక్కల్ చంతు, ఎడచెన కుంకన్ వంటి నాయకుల స్ఫూర్తి కలిగిన బలమైన చరిత్ర మీకు ఉంది. ఎల్లప్పుడూ సరైన దాని కోసం పోరాడారు.అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తారు. సమానత్వం కోసం నినదించారు’ అని కొనియాడారు. వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం మెండుగా ఉందన్నారు.

# జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం

● ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉంది ● డీఎంకేతోపాటు బీజేపీ పై టీవీకే అధినేత విజయ్ ● జిల్లా ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులతో తొలిసారి సమావేశం ● పార్టీ బలోపేతంపై 26 తీర్మానాల ఆమోదం



చెన్నై: దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ‘జమిలి’ ప్రతిపాదనను ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ వ్యతిరేకించారు. ఒకే దేశం - ఒకే ఎన్నికను అమలు చేసే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని, ఈ చర్యను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తన పార్టీ జిల్లా ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులతో ఆదివారం తొలిసారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీకేని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ప్రజలకు చేరువయ్యే అంశాలపై ప్రధానంగా చర్చించి 26 తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా డీఎంకే, భాజపా పాలనపై మండిపడిన విజయ్.. తమిళనాడులో శాంతిభద్రతల అంశంపై విమర్శలు గుప్పించారు. తమిళనాడులో కులగణన చేపట్టాలని కోరిన ఆయన.. పరందూర్ విమానాశ్రయం ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిర్దేశిత గడువు నిర్దేశించుకొని క్రమంగా మద్యం దుకాణాలను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, భాజపా సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీరుపైనా విమర్శలు చేశారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ రివ్యూలో ఉన్న వక్ఫ్ సవరణ బిల్లు- 2024ను ఫెడరలిజంపై దాడిగా పేర్కొన్నారు. ఈ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ను రద్దు చేయాలన్న డిమాండ్కు మద్దతుగా నిలిచిన విజయ్.. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాలోకి మార్చాలని కోరారు. తమిళనాడు ప్రజల సామరస్యత, ఐక్యత కోసం పనిచేసే తమ పార్టీ సిద్ధాంతం లౌకిక వాదం, సామాజిక న్యాయమేనన్నారు.

# కేంద్ర మంత్రి సురేష్ గోపిపై కేసు

● అంబులెన్స్లో ఉత్సవానికి హాజరయ్యారని అభియోగాలు ● కేరళలో ప్రసిద్ధమైన ఉత్సవం త్రిశ్శూర్ పూరం
● కేంద్రమంత్రి కోసం ఉత్సవానికి అంతరాయం కలిగించినట్లు ఆరోపణలు ● కేసు నమోదు చేసిన పోలీసులు
● ప్రతిపక్షాల ఆరోపణలను ఖండించిన కేంద్ర మంత్రి సురేష్ గోపి



తిరువనంతపురం: కేంద్రమంత్రి సురేశ్ గోపి పై కేసు నమోదైంది. ఆయన అంబులెన్స్ లో త్రిశ్శూర్ ఉత్సవానికి రావడమే అందుకు కారణం. రాజకీయపక్షాల ఫిర్యాదు మేరకు తాజాగా కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. త్రిశ్శూర్ పూరం అనేది కేరళలో ప్రసిద్ధమైన ఉత్సవం. లోక్సభ ఎన్నికల సమయంలో త్రిశ్శూర్ నుంచి పోటీకి దిగిన సురేశ్ గోపి.. ఈ ఉత్సవానికి తన వాహనంలో కాకుండా అంబులెన్స్లో వచ్చారు.

దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. సురేశ్ గోపికి సహాయం చేసేందుకే ఉత్సవానికి అంతరాయం కలిగించినట్లు ఆరోపించాయి. నాటి నుంచి దీనిపై వివాదం నడుస్తోంది. తాజాగా దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

**అవన్నీ అవాస్తవాలు:** దీనిపై సురేశ్ గోపి స్పందించారు. అవన్నీ ఆరోపణలంటూ తోసిపుచ్చారు. “ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు నేను అంబులెన్స్లో ఉత్సవానికి రాలేదు. అవన్నీ అవాస్తవాలు. నా సొంత కారులోనే అక్కడికి వచ్చాను. నేను అంబులెన్స్లో రావడం ఎవరైనా చూశారా..? ఒకవేళ చూస్తే అందుకు తగిన ఆధారాలు చూపించాలి.

మీరు నిజాన్ని బయటపెట్టాలంటే.. సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని పోలీసుల విచారణ సరిపోదు. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను సీబీఐకు అప్పగించాలి. నేను అన్నింటికీ సిద్ధంగా ఉన్నా” అంటూ సవాల్ విసిరారు. సార్వత్రిక ఎన్నికల్లో త్రిశ్శూరు నుంచి సురేశ్ గోపి విజయం సాధించారు. సీపీఐ నేత వీఎస్ సునీల్ మార్పై దాదాపు 70వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే.

ఉత్తరాదిలో బలంగా ఉన్న కాషాయ పార్టీ.. ఈ ఎన్నికల్లో త్రిశ్శూర్లో గెలవడంతో కేరళలో తొలిసారి ఖాతా తెరిచింది.

## జైరాం రమేశ్ సంచలన వ్యాఖ్యలు

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వేళ కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికార కూటమి ‘మహాయుతి’పై విరుచుకుపడ్డారు. ఈ కూటమి ద్రోహంతో ఏర్పాటైందని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో జరిగిన వైఫల్యాలను మహారాష్ట్ర ప్రజలు మన్నించరని అన్నారు. బీజేపీ, శివసేన (షిండే వర్గం), ఎన్సీపీ (అజిత్ వర్గం) సారథ్యంలో కొనసాగుతున్న మహాయుతి కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆరోపించారు.

పెద్ద హామీలేవీ అమలు చేయలేదని ఆరోపించారు. మరత్వాడా నుంచి ప్రతి గ్రామానికీ తాగునీటి పంపిణీకి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. మరత్వాడాలో 600 కు పైగా గ్రామాలు, 178 చిన్న చిన్న గ్రామాల్లో నీటి ఎద్దడి ఉందన్నారు.

ఈ ఏడాది వేసవి నాటికి ఐదేళ్లు గడిచినా..

ఇంతవరకు తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించలేకపోయారన్నారు.

గతేడాది రిజర్వాయర్లలో 40 శాతం తాగునీరు ఉండగా.. ప్రస్తుతం 19 శాతం మాత్రమే ఉందని పేర్కొన్నారు.

జలయుక్త్ శివిర్ అని వాగ్దానం చేసి.. జల్ముక్త్ శివిర్గా మార్చారన్నారు. రైతులను నిర్లక్ష్యం చేశారన్నారు.

# భారత్ కీలకం అని కమల గుర్తించారు

### ప్రపంచంలోనే భారత్ భాగస్వామ్యం అతి ముఖ్యం: నీల్ మఖిజ



వాషింగ్టన్: ప్రపంచంలోనే భారత్-అమెరికా సంబంధాలు అత్యంత కీలకమైనవని డెమోక్రటిక్ పార్టీ నీల్ మఖిజ పేర్కొన్నారు. కమలా హారిస్ విజయం సాధిస్తే ఈ సంబంధాలను తర్వాతి దశకు తీసుకెళతారన్నారు. ఆమె ఇప్పటికే ఇరు దేశాల భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని గుర్తించారన్నారు. ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. హారిస్కు అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా మఖిజాకు పేరుంది. ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానాన్ని తీవ్రంగా విమర్శించే వ్యక్తిగా అతడికి పేరుంది. అమెరికా రక్షణ, పర్యావరణ వంటి ప్రపంచ సమస్యల విషయంలో భారత్తో కలిసి అమెరికా పనిచేయాల్సిన అవసరాన్ని హారిస్ గుర్తించారని మఖిజ వెల్లడించారు. అదే సమయంలో ట్రంప్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని అభివర్ణించారు. ఆయన చీకటి కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని మనం చూశామన్నారు. కనీసం ఎన్నికల్లో ఓటు హక్కు కూడా లేనివారిని బలిపశువులు చేశారని ఆరోపించారు. దేశంలో సమస్యలకు వలసదారులనే ట్రంప్ సాకుగా చూపుతున్నారని తప్పుపట్టారు. అది వాస్తవం కాదని.. ఆయన కేవలం ఉద్రిక్తతలను రాజేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక వలస పాలసీలను కఠినతరం చేసి.. అతి భారీ స్థాయిలో వలసదారులను సాగనంపుతామంటున్నారని గుర్తు చేశారు. మఖాజి ప్రస్తుతం మాంటగోమెరీ కౌంటీ కమిషనర్గా పనిచేస్తున్నారు. అంతేకాదు.. ఛైర్ ఆఫ్ ది బోర్డ్ ఆఫ్ ఎలక్షన్స్గా కూడా వ్యవహరిస్తున్నారు. పెన్సిల్వేనియా చరిత్రలో ఆ పదవికి ఎన్నికైన అతి పిన్నవయస్కుడు ఆయనే. ఒక వేళ కమల ఎన్నికైతే అతడు ఆమె కేబినెట్లో కచ్చితంగా ఉంటాడని డెమోక్రాట్లు విశ్వసిస్తున్నారు.

# దీపావళి వేడుకల్లో కెనడా ప్రధాని



టొరంటో: కెనడాలో భారతీయులు నిర్వహించిన దీపావళి వేడుకల్లో ప్రధాని జస్టిన్ ట్రూడో పాల్గొన్నారు. ఖలీస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై భారత్- కెనడా మధ్య దౌత్య వివాదం కొనసాగుతున్న వేళ ఈ ఆసక్తికర పరిణామం జరిగింది. హ్యాపీ దీపావళి.. ఈ వారం వారితో సంబరాలు జరుపుకున్నాను.. ప్రత్యేక క్షణాలు గడిపానని ఎక్స్ (ట్విట్టర్)లో ట్రూడో రాసుకొచ్చారు. ఈ సందర్భంగా చేతికి కట్టుకున్న తాళ్లను వీడియోలో చూపించారు. గత కొన్ని నెలలుగా కెనడాలోని పలు దేవాలయాలను తాను సందర్శించా.. గత కొన్ని నెలల్లో నేను మూడు హిందూ ఆలయాలను సందర్శించినప్పుడు కట్టిన తాళ్లు ఇవి అని చెప్పుకొచ్చారు. ఇవి తెగిపోయే వరకు వాటిని నేను తొలగించనని కెనడా ప్రధాని వెల్లడించారు. దీపావళి సంబరాల దృశ్యాలను కూడా ఆ పోస్టులో పంచుకున్నాడు ట్రూడో. గతంలో ఆయన దీపావళి సందేశంలో ఇండో- కెనడా కమ్యూనిటీ లేకపోతే దేశంలో దీపావళి సాధ్యం కాదు అన్నారు. వీరు ఆర్టిస్టులుగా, వ్యాపారవేత్తలుగా, డాక్టర్లుగా, టీచర్లుగా, లీడర్లా, సంస్కృతిపరంగా కెనడాలో బెస్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే, మరోవైపు భారత్- కెనడా సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో అక్కడి ప్రతిపక్షం కూడా తొలుత దీపావళి వేడుకలకు దూరంగా ఉంది. ది ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా కెనడా (ఓఎఫ్ఐసీ) పార్లమెంట్ హాల్లో తలపెట్టిన దీపావళి సెలబ్రేషన్స్ కి హాజరుకానని ప్రతిపక్ష నేత పియర్రె పొయిలీవ్రే తెలిపారు. దీనిపై తీవ్ర స్థాయిలో విమర్శలు రావడంతో ఆయన కార్యాలయం రియాక్ట్ అయింది. దీంతో ఆయన కూడా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భారీ సంఖ్యలో భారతీయులు హాజరయ్యారు.

# ఇరాన్ దుందుడుకు అగ్రరాజ్యం అడ్డు



దుబాయ్ః అమెరికా కు చెందిన భారీ యుద్ధ విమానాలు బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్లు పశ్చిమాసియాకు చేరుకున్నాయి. అమెరికా సైన్యానికి చెందిన సెంట్రల్ కమాండ్ ఈ విషయాన్ని ప్రకటించింది. ఇరాన్ను ఎదుర్కొనేందుకు తాము ఈ విమానాలను మోహరిస్తామని అగ్రరాజ్యం హెచ్చరించిన కేవలం 24 గంటల్లోనే ఇవి గల్ఫ్ ప్రాంతానికి చేరుకోవడం గమనార్హం.“మినాటో ఎయిర్ బేస్లోని 5వ బాంబ్ వింగ్కు చెందిన బి-52 స్ట్రాటజిక్ బాంబర్లు ఇప్పుడే సెంట్రల్ కమాండ్ ఏరియాకు చేరుకున్నాయి” అని సెంట్ కామ్ ఎక్స్లో పోస్టు చేసింది. శుక్రవారం సాయంత్రం బాంబర్లను ఆ ప్రాంతానికి పంపిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. వీటితోపాటు ఫైటర్ జెట్లు, ట్యాంకర్ ఎయిర్ క్రాఫ్ట్, బాలిస్టిక్ మిసైల్స్ కూడా తరలించింది. ఈ సందర్భంగా పెంటగాన్ ప్రతినిధి మేజర్ జనరల్ పాట్ రైడర్ మాట్లాడుతూ “ఇరాన్, దాని మద్దతున్న సంస్థలు అమెరికా సైన్యం లేదా మా దేశ ప్రయోజనాలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే అడ్డుకుని మా వారిని కాపాడుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు. అమెరికా బాంబర్లను తరలిస్తున్న విషయం తెలియగానే ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్రరాజ్యానికి గట్టి సమాధానం చెబుతామని ఆ దేశ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ హెచ్చరించారు. తాము అణు విధానాన్ని పునః పరిశీలించాల్సి ఉంటుందని ఖమేనీ సలహాదారు కమాల్ ఖర్రాజ్ పేర్కొన్నారు.

# ఛత్తీస్గఢ్లో పోలీసులపై మావోయిస్టుల దాడి

### ఆయుధాలు లాక్కొని జంప్..!



రాయ్ పుర్ః ఛత్తీస్గఢ్లోని నక్సల్స్ ప్రభావిత సుక్మా జిల్లాలో ఆదివారం(అక్టోబర్ 3) నక్సలైట్లు భారీ ఘటనకు పాల్పడ్డారు. జహాన్లోని జాగర్గుండ గ్రామంలోని ఆదివారం మార్కెట్లో సాధారణ దుస్తుల్లో ఉన్న నక్సలైట్లు ఇద్దరు పోలీసులపై పదునైన ఆయుధాలతో దాడి చేశారు. నక్సలైట్ల దాడిలో ఇద్దరు పోలీసులకూ గాయాలయ్యాయి. ఆ తర్వాత మావోయిస్టులు వారి వద్ద ఉన్న అధికారిక రైఫిల్ తీసుకుని ఘటనా స్థలం నుంచి పారిపోయారు. పిటిఐ కథనం ప్రకారం, నక్సల్స్ దాడి తర్వాత వారపు మార్కెట్లో గందరగోళం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన పోలీసులను ఆస్పత్రికి తరలించారు. వీక్లీ మార్కెట్ను దృష్టిలో ఉంచుకుని అక్కడ పోలీసులను మోహరించినట్లు అధికారులు తెలిపారు. విధులు నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుళ్లపై పదునైన ఆయుధంతో మావోయిస్టులు దాడి చేశారని స్థానిక పోలీసులు తెలిపారు. నక్సలైట్ల యాక్షన్ టీమ్ కానిస్టేబుళ్లు కరాటం దేవా, సోధి కన్నలపై పదునైన ఆయుధాలతో దాడి చేసి, ఆపై వారి రైఫిళ్లను దోచుకుని పారిపోయారని పోలీసు అధికారి తెలిపారు. అక్కడ మోహరించిన ఇతర భద్రతా సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి దాడి చేసిన వారి కోసం వెతకడం ప్రారంభించారు. ఘటనా స్థలంలో పోలీసు బలగాల మోహరింపును పెంచారు. దీంతో పాటు నక్సలైట్ల ఆచూకీ కోసం పలు చోట్ల తనిఖీలు చేస్తున్నారు. నక్సలైట్ల దాడిలో గాయపడిన ఇద్దరు కానిస్టేబుళ్లను మొదట స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు, అయితే తరువాత వారిని రాయ్పూర్కు రిఫర్ చేశారు. ప్రస్తుతం ఇద్దరు పోలీసులు రాయ్పూర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడిలో గాయపడిన ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లను జాగర్గుండ పోలీస్ స్టేషన్కు చెందిన వారుగా గుర్తించారు.




# తెలంగాణలో కుల గణన గ్రామాల్లో పెరిగిన హడావుడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సమగ్ర, సామాజిక, ఆర్థిక, కులగణనకు తెలంగాణ సర్కారు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. కులాల వారీగా జనాభాను లెక్కించడం మాత్రమే కాదు. త్వరలో చేపట్టనున్న జనగణన కార్యక్రమాన్ని బహుళ ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది.రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు అర్హుల ఎంపిక, హెల్త్ ప్రొఫైల్ డాటా సేకరణ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, మహిళలకు రూ.రెండున్నర వేల ఆర్థిక భృూతి తదితర కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని కులగణన రోడ్ మ్యాపు రూపొందించారు. ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు ఇచ్చారు. ఆ ప్రకారం కలెక్టర్లు తమతమ జిల్లాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకున్నారు. ఏడు కీలక విభాగాల అధికారుల సంయుక్త భాగస్వామ్యంతో సమగ్ర కులగణన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. అందుకుగాను సుమారు 85 వేల పైచిలుకు అధికారు లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు, ముఖ్యంగా మెగా హెల్త్ చెకప్ లో ఉపయోగపడేలా ఈ కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయి సమాచార సేకరణ చేయనున్నారు. సమగ్ర ప్రభుత్వాదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం కులగణనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటింటి కుటుంబ సర్వేకోసం అవసరమైన వనరులను, రికార్డులను గ్రామాలకు పంపించారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడంతో త్వరలో జరగనున్న సమగ్ర కుల గణనలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వా ములు కావాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. భవిష్యత్తులో అన్ని పథకాలకు ఈ సర్వే, మెగా హెల్త్ చెకప్ ఉపయోగ పడుతుందన్నారు.

# సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు

- మెస్ ఛార్జీలు పెంచినందుకు బీసీ కాలేజ్ హాస్టల్ విద్యార్థుల సంబరాలు
- రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘాల హర్షం
- హాస్టళ్లు, గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ విద్యార్థుల, గురుకుల విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచినందుకు నగరంలోని కాలేజీ హాస్టల్ విద్యార్థులు ర్యాలీలు జరిపి సంబరాలు జరిపారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని వివిధ బీసీ/ఎస్సీ కాలేజీ హాస్టల్ నుంచి విద్యార్థులు వందలాది విద్యార్థులు ర్యాలీగా బీసీ భవన్ కు తరలివచ్చారు. గత నాలుగు సంవత్సరాలుగా ఇప్పటివరకు 390 సార్లు ధర్నాలు - ర్యాలీలు జరిపారు. ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం దిగి మా ఉద్యమాలకు స్పందించి పెంచినందుకు రాష్ట్రంలోని ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టళ్ళ, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాం.

ఈ పెంపుదల గతం కంటే మంచిగా ఉంది అన్నారు. గురుకులాలు మరియు హాస్టళ్ళలో చదువుకొని 7 లక్షల 65వల మంది విద్యార్థులకు ఈ పెంపుదల ప్రయోజనం చేకూర్చుతుంది. కాలేజీ హాస్టళ్ళకు 1500 నుండి 2100, గురుకుల హాస్టళ్ళలో 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 900 నుండి 1330, 8వ తరగతి నుండి 10వ తరగతి కి 1100 నుండి 1540 పెంచారు. అదే విధంగా కాస్మోటిక్ ఛార్జీలు పెంపుదల పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నాం అన్నారు.


మంచిగా మెనూ తయారు చేసి పౌష్టిక ఆహారం పెట్టాలన్నారు. హాస్టల్ సౌకర్యాలు పెంచాలని ముఖ్యమంత్రి శ్రద్ధ తీసుకోవడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ హాస్టళ్లు, గురుకులాలకు స్వంత భవనాలు కట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు. కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కూడా ప్రైవేటు సంస్థలకు, వ్యక్తులకు అధికారులు లంచాలు తిని దారదత్తం చేస్తున్నారు. దొరల కార్లు వెళ్లడానికి మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కోకాపేట్‌లో ఫ్లై ఓవర్లు, స్కై ఓవర్స్‌ను వేలకోట్ల రూపాయలతో వెచ్చించి కడుతున్నారు. కానీ చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు కావల సిన విద్యార్థులను బందెల దొడ్డిలో పశువులను తొలినట్లు ఒక్కొక్క రూంలో 20 నుంచి 50 మందిని వుంచుతున్నారు. భవిష్యత్ దిబ్బ తిస్తున్నారు. చదువు దెబ్బ తింటుంది. ఆరోగ్యం దెబ్బ తింటుంది. అందుకే సొంత భవనాలు నిర్మించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బి.సి విద్యార్థి అధ్యక్షులు, విద్యార్థి నాయకులు కె. శివ, ఆర్. కవిత, బలరామ్, మల్లేశ్ , సిహెచ్ శ్రీనివాస్, నవీన్ కుమార్, వినయ్ గౌడ్, సురేశ్, శివ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జంగా రాఘవరెడ్డి కూతురు పెళ్లికి హాజరైన

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హన్మకొండ జిల్లా మడికొండలోని సత్యసాయి గార్డెన్స్ లో జరిగిన తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, సుజాత దంపతుల కూతురి వివాహ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గార్లతో కలిసి హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ. ఈ సందర్భంగా నూతన దంపతులకు మంత్రి సురేఖ పట్టు వస్త్రాలు బహూకరించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఈ వివాహ వేడుకలో పాల్గొన్నారు.

# రైతులను పట్టించుకోని రేవంత్ సర్కార్

## తడిసిన వడ్లను కొనుగోలు చేయాలి : మాజీ మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రైతును ముఖ్యమంత్రి రేవంతడ్డి రోడ్డును పడేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్రావు మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరీశ్రావు మాట్లాడుతూ.. తడిసిన వడ్లను ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదన్నారు. అయితే ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తడిసిన వడ్లు కొనుగోలు చేయ్యాలంటూ తీవ్ర ఒత్తిడి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా హరీశ్ రావు గుర్తు చేశారు.

ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అలా.. అధికారంలో ఉన్నప్పుడు ఇలా వ్యవహరించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. రైతు బంధు, వడ్లకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ సర్కార్ను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కల్లాల వద్ద వడ్ల కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలు కోసం కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో ఈ రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. రైతుల పరిస్థితి గాల్లో దీపంలాగా మారిందన్నారు. రైతులకు వడ్ల కోసం మంచి బస్తాలు సైతం ఈ ప్రభుత్వం అందించడం లేదంటే.. ఈ ప్రభుత్వ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వానికి రైతుల మద్దతు కావాలి.. కానీ వారు పండించే వడ్లకు మాత్రం కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్రావు సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు.. క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తానని ఇదే రైతులకు ఇదే రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ నేటికి అమలు కావడం లేదని చెప్పారు. అయితే ప్రభుత్వం రైతులకు ఇస్తున్న బస్తాలు నాణ్యత లేకపోవడంతో.. క్వింటాకు రూ. 1000 మేర రైతు నష్ట పోతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

## త్వరలోనే న్యూ ఎనర్జీ పాలసీని

# తీసుకొస్తాం

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వచ్చే ఏడాది మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లో మంత్రుల బృందం పర్యటించిది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. యాదాద్రి పవర్ ప్లాంట్ స్టేషన్ లోని స్టేజి-1 లో అవుతున్న విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేసే కార్యక్రమం ఈరోజు విజయవంతంగా జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ను దృష్టిలో పెట్టుకొని 2028-29 నాటికి 22,288 మెగావాట్లు అవకాశం ఉంటుందని అంచనా వేశారు. విద్యుత్తుకు ఇబ్బంది రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాతావరణం కలుషితం కాకుండా 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో న్యూఎనర్జీ పాలసీని త్వరలోనే తీసుకువస్తామని స్పష్టం చేశారు. న్యూ ఎనర్జీ పాలసీని తీసుకురావడంలో మేధావులు విద్యుత్తు నిష్ణాతులతో చర్చించి వారి అభిప్రా యాలు తీసుకొని శాసనసభలో చర్చించి అందరి అభిప్రాయంతో న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువస్తామన్నారు.

# పల్లె పల్లెలో ఉద్యమాన్ని నిర్మాణం చేస్తాం

- దేశ వ్యాప్త కుల గణన, చట్ట సభల్లో బీసీల వాటా కోసం పోరాటం చేస్తాం
- ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి
- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా క్యాతం మహేందర్ నియామకం
- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేంద్రంపై అలుపెరుగని పోరాటం చేస్తామని నల్ల చట్టాలతో బీసీలను మోసం చేస్తున్న మోడీ సర్కార్ మెడలు వంచుతమని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు, ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు, అయిదు శాతం కూడా లేని బీసీలకు పది శాతం రిజర్వేషన్ కోసం ఈడమ్యుఎస్ రిజర్వేషన్లు తెచ్చి బీసీలకు ఉద్యోగాల నియామకాల్లో మోసం చేస్తున్నరని ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు, బీసీ ప్రధాన మంత్రి నని చెప్పుకొనే నరేంద్ర మోడీ బిసిలపై కక్ష సాధింపు చర్యలకు ఎందుకు పాల్పడుతున్నాడని అన్నారు, కుల గణన చేయాలని, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశ వ్యాప్తంగా బీసీలు పోరాటం చేస్తుంటే ఆ పోరాటాలను ఏమాత్రం పట్టించుకోకుండా రాజ్యాంగ వ్యతిరేకంగా రిజర్వేషన్, అగ్రవర్ణాలకు అధికారం కట్టబెట్టే కుట్రలో భాగంగా సామాజిక న్యాయం లేని మహిళ బిల్లును, పేద వర్గాలపై కక్ష సాధించే పౌరసత్వ బిల్లు, పేదలను విద్యకు దూరం చేసే నూతన విద్య విధానాలు లాంటి చట్టాలను మాత్రం తెచ్చి బలహీన వర్గాలను ఇంకా పేదరికంలో బానిసత్వంలో ఉంచాలనే ఎజెండాను సాగిస్తున్నారని అన్నారు, దేశ వ్యాప్త కుల గణన, చట్ట సభల్లో బీసీల వాటా, అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు అవకాశాలు కల్పించెందుకు పోరాటం చేస్తామని అన్నారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా క్యాత మహేందర్ నియామకం. బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా క్యాతం మహేందర్ ఎన్నిక.... జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ప్రెస్ క్లబ్ లో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని నియమించిన జాతీయ అధ్యక్షుడు జక్కాని సంజయ్ కుమార్ జిల్లా కన్వీనర్ గా ఖ్యాత మహేందర్, కో కన్వీనర్ లుగా సామల హరీష్, చెన్నావెన అనిల్ కుమార్, బండి రాజులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..ఈ నాయకులు అన్ని మండలాలలో, గ్రామాలలో కమిటీలను నియమించడం కోసం పనిచేయాలని గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని నిర్మాణం చేయాలని జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు... ఈ కార్యక్రమంలో చెప్పాను ఇప్పకాయల సాగర్, అశోక్, శంకర్, వినయ్, మొగ్రి తిరుపతి, తుమ్మ లపల్లి నవీన్, సాంబారి నాగరాజు, వైనాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బామ్మర్ది టిల్లు.. బావ సొల్లు

## బీఆర్ఎస్ నేతలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బామ్మర్ది టిల్లు.. బావ సొల్లు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సందించారు. ఇచ్చిన హామీల మీద బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఇచ్చిన రెండు మేనిఫెస్టోలు.. తమ ప్రభుత్వ ఒక్కో మేనిఫెస్టో తీసుకుని చర్చకు రావాలి.. తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఆదివారం గాంధీభవన్లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పది నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని స్పష్టం చేశారు.కేసీఆర్ పదేళ్లలో పది సార్లు కూడా సచివాలయంలో కూర్చున్న దాఖలాలు లేవని విమర్శలు చేశారు. తెలంగాణకు ఎంత వడ్డీ ఉంది అనేది నెల రోజుల తర్వాత తేలిందని అన్నారు.నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను తుంగలో తొక్కారని మండిపడ్డారు. చివరకు అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పుకొచ్చారని అన్నారు. నా కోసం కన్నవా అని మీ బామ్మర్ది అంటాడు.. హమాలీ పని చేసుకోండి అని మీ మంత్రి అంటారు. మా ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాల లెక్కలు చెబుతాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ట్వీట్కి రేవంత్ రెడ్డి స్పందిస్తే.. దానికి హరీష్ రావు ట్వీట్ చేశారు. మా ప్రభుత్వం మీద అపవాదు వేయడం తప్ప మెరుగైన పాలన అందించేలా సలహాలు ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ హయాంలో రుణమాఫీకి వడ్డీ మాత్రమే కట్టారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఎన్ని కష్టాలు ఎదురైనా రుణమాఫీ చేశారు. మీకన్నా మెరుగైన పాలన అందించామా లేదా చెప్పండి. బీఆర్ఎస్ అధ్యక్ష పదవికి నోటిఫికేషన్ పడింది. దానికోసం బావ, బామ్మర్ది మధ్య పోటీ పెరిగింది.బీఆర్ఎస్ పార్టీనీ తెలంగాణ కోసం పెట్టలేదు. కలెక్షన్లు.. కమీషన్లు దండుకోవడానికి ఆ పార్టీ పెట్టారు. గతంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ అలయన్స్లో రబ్బరు చెప్పుల హరీష్ రావును మంత్రి అయ్యాడు అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# హైదరాబాద్‌లోని డైట్ కళాశాలలో ప్రవేశానికి అభ్యర్థులకు వెబ్ కౌన్సలింగ్ అవకాశం కల్పించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రం లోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థలు మరియు ప్రైవేట్ కళాశాలల్లో డిప్లొమా ఇన్ ఎలమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశానికి గత జులై 10వ తేదీన డిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. అయితే ఈ నెల 23 వ తేది నుండి వెబ్ కౌన్సెలింగ్ కై కన్వీనర్ ప్రకటించిన అనుమతి పొందిన కళాశాలల జాబితాలో 9 జిల్లాలకు చెందిన 9 ప్రభుత్వ డైట్లు మరియు ప్రైవేట్ కళాశాలల పేర్లు మాత్రమే ఉన్నాయి. కాగా హైదరాబ్ నేరేడ్మెట్ కు చెందిన ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ పేరు లేకపోవడం మరీ దారుణమని, ఏఒక్క ప్రైవేట్ కళాశాల పేరు కూ డ లేదని పేర్కొన్నారు.గత 60 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న ఈ ఉపాధ్యాయ శిక్షణా సంస్థను ప్రభుత్వం తన రాజకీయ లబ్ది కోసం మూసివేసే కుట్ర చేస్తున్నట్లు తోస్తున్నదని అన్నారు. ఈ చర్య వల్ల ఉపాధ్యాయ విద్య పట్ల ప్రభుత్వ వైఖరి స్పష్టమ వుతుందన్నారు. ఈ సంస్థలో డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్స్ మొదటి సంవత్సరంలో తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మీడియంలో 50 సీట్ల చొప్పున మొత్తం 150 సీ ట్లున్నాయి. హైదరాబాద్ రాష్ట్ర రాజధాని కావడంతో, ప్రధానంగా ఓల్డ్ సిటీ కి చెందిన ముస్లిం మైనారిటీ, స్థానిక బీసీ, ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన మరియు ఇతర జిల్లాలకు చెందిన విద్యార్థులు మెరుగైన విద్యావకాశాల కోసం డైట్ హైదరాబాద్ పై ఆధారపడతారు. ఈ కారణంగా వికారాబాద్, మహబూబ్నగర్ లాంటి ఇతర జిల్లాలకు వెళ్లవలసిరావడం వలన అనేక సమస్య లెదుర్కొనవలసి వస్తుంది. ఇప్పటి కైనా ప్రభుత్వం, జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, తెలంగాణా విద్యా కమిష న్, ప్రొఫెసర్ కోదండరామ్, విద్యావేత్తలు, సంబంధిత పాఠ శాల విద్యాధికారులు, మేల్కొని అభ్యర్థులు వెబ్ ఆపసన్ ద్వారా ఈ కళాశాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాలని రాష్ట్ర గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కస్తూరి రవీందర్, ఉపాధ్యక్షుడు జహీరుద్దీన్ లు పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డిని విమర్శించే మొగోడు బీజేపీలో లేడు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. దొంగ లెక్కలతో రుణమాఫీ చేశామని ప్రభుత్వం అంటోంది. రుణమాఫీని దేశం మొత్తం చెప్పుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డివిమర్శించారు.

ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతుభరోసా ఇవ్వమని రైతులు మొత్తుకుంటున్నారు. రైతులు పండించిన పత్తిని ప్రభుత్వం కొనడం లేదు. వరి ధాన్యం కేంద్రాలు లేకపోవడంతో రైతులు ధాన్యం కల్లాల్లో ఆరబోసుకుంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటి వరకు మిల్లర్లతో చర్చలు చేయలేదు.వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు సమీక్ష చేయలేదని పేర్కొన్నారు. పత్తి రైతులకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ద్రోహం చేశాయని మండిపడ్డారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో ఎంజాయ్ చేస్తున్నారు . పక్క రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం చేస్తూ ప్రజలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఫోర్త్ సిటీ, ఫిఫ్త్ సిటీ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అడ్డగోలుగా విద్యుత్ కోతలు ఉన్నాయి. 2014 కు ముందు ఉన్న పరిస్థితులు తెలంగాణలో ఉన్నాయన్నారు.

రేవంత్ రెడ్డిని విమర్శించే మొగోడు బీజేపీలో లేడని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ అందరికీ కాలేదని, వ్యవసాయ శాఖామంత్రి అంటున్నారు. రెండు లక్షల మందికి రుణమాఫీ అయిందని సీఎం రేవంత్ రెడ్డి దబాయిస్తున్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని రేవంత్ రెడ్డి ఆపలేరని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి తప్పులను సోషల్ మీడియా ఎత్తిచూపుతోంది. రేవంత్ రెడ్డికి ముసళ్ల పండుగ ముందుందని తెలిపారు.

# ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం

## కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఆగ్రహం




తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ పనుల్లో నిబంధనలు ఉల్లంఘించడంపై ఆయన మండిపడ్డారు. అంచనాలను పెంచారని హాహాకారాలు చేసినోళ్లు, అవినీతి జరిగిందని బురదజల్లిన వారు.. కాళేశ్వరం మీద కక్షగట్టిన రైతుల పొట్టగొట్టినవాళ్లు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్లీ వలసలకు పచ్చజెండా ఊపారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగంపట్టించినవాళ్లు.. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారని నిలదీశారు. సుద్దపూస ముచ్చట్లు చెప్పే మీరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ప్రశ్నించారు. ఒక మీటింగ్ లో త్వరగా టెండర్లు పిలవాలి అని ఆదేశిస్తారని.. మరో మీటింగ్లో ఇదేంటి అంటూ నంగనాచి మాటలు మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు పూర్తి అయ్యి కోటి ఏకరాలకు జీవం పోస్తున్న కాళేశ్వరం పై కమిషన్ లు వేసి విచారణ చేస్తున్న మీపై ఇప్పుడు ఏ కమిషన్ వెయ్యాలని నిలదీశారు. ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం అంటూ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డా.అంబేడ్కర్ మ్యూజియంను తొలగిస్తే సహించేది లేదు

## దళిత, బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్వరాజ్ మైదానం లోని బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ విగ్రహం. మ్యూజియం ను తొలగించాలని చూస్తే.. బాబు. పవన్ కళ్యాణ్ సర్కార్ పైన తిరుగబాటు తప్పదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ హెచ్చరించారు. డాక్టర్. అంబేద్కర్ మహా సామజిక న్యాయ శిల్పి సముదాయముని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా దేశానికీ తలమానికి లాంటి అద్భుతమైన మహా విగ్రహం ను గత ప్రభుత్వం నిర్మించడం జరిగిందని హర్షం వ్యక్తం చేసారు.

ఐతే ప్రస్తుతం చంద్రబాబు. పవన్. బీజేపీ సర్కార్ అంబేద్కర్ మహావిగ్రాహం ను చూసి బెంబేలు చెందుతున్నారని... ఈ భూమి మీద ప్రభుత్వం లోని కొంతమంది పెద్దలు కన్ను పడిందని. ఈ విగ్రహం ను.మ్యూజియం ను తొలగించి ఇరవై ఎకరాల భూమిని ప్రైవేట్ కార్పొరేట్ కాంట్రాక్టు లకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపణలు చేసారు నగరం నడిబొడ్డులో ఉన్న ఆ మహనీయుని విగ్రహం. మ్యూజియం కు ఎటువంటి హాని జరిగితే. ప్రభుత్వం పైన దేశవ్యాప్తగా అంబేద్కర్ వాదులు దళిత బహుజన సమాజం ఉద్యమం.చేస్తారని కృష్ణ స్వరూప్ ప్రకటించారు. ఈ మైదానం లోని అంబేద్కర్ విగ్రహం.మ్యూజియం లో మంచినీరు. ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని. మైదానం లోని కన్వెన్షన్ హాల్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని ఆందోళన వ్యక్తం చేసారు. కన్వెన్షన్ హాల్లో ప్రజలకు ఉచిత భోజనం సదుపాయాలు తో కూడిన అంశం ముడిపడి ఉన్నందున.. ఈ మిగులు ప్రాజెక్ట్ ను పూర్తి చేయడానికి. మైదానం లో మౌలిక సదుపాయాలు కల్పనకు.మ్యూజియ నిర్వహనకు ఐదు వందల కోట్ల రూపాయలు బడ్జెట్ ను ప్రతీ ఏడాది నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. అంబేద్కర్ విగ్రహం. మ్యూజియం ను తొలగించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే జాతీయ స్థాయిలో ప్రభుత్వం నకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని. కోర్ట్ లోనూ పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఈ మైదానం లో మ్యూజియం నిర్వహణ.సక్రమంగా లేదని.. దీనిపైన విజయవాడ మున్సిపల్ కమీషనర్. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల కృష్ణ బాబు. పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పాడ రామచంద్ర రెడ్డి.మీడియా విభాగం జిల్లా ఇంచార్జ్ అంజిబాబు. తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లా వీధులలో హిందూ జనవాహిని

- తమకు భద్రత కరువంటూ ఆందోళనలు
- హిందూ మైనార్టీలపై దాష్టీకాలు ఆపాలని డిమాండ్లు

రాజకీయ సంక్షోభం నేపథ్యంలో హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందువులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయి. దాంతో, అక్కడి హిందువులు కూడా ఆందోళనల బాట పట్టారు. 'సేవ్ హిందూస్' అంటూ నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. 3 నెలల్లో 2000కు పైగా దాడులు మైరార్టీలైన హిందూ జనాళిపై జరిగాయి. దీంతో భద్రతను కోరుతూ హిందువులు వీధుల్లోకి వచ్చారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీ గ్రూప్ బంగ్లాదేశ్ హిందూ బౌద్ధ క్రైస్తవ ఐక్యత మండలి ఆగస్టు 4 నుంచి హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని తెలిపింది. ఈ దాడులు పెరుగుతుండడంతో శనివారం ఢాకాలో హిందువులు రోడ్డుమీదకు వచ్చారు. భారీ ర్యాలీ నిర్వహించి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేము ఎవరు, బెంగాలీ బెంగాలీ" అని నినాదాలు చేస్తూ, హిందువులపై హింసను ఆపాలని కోరుతూ ప్లకార్డులు పట్టుకున్నారు. భారతదేశం పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో.. హిందూ మైనారిటీలు ప్రభుత్వం తమని రక్షించాలని రక్షణ కోరుతూ ర్యాలీ నిర్వహించారు.

ముస్లింలు మెజారిటీగా ఉన్న బంగ్లాదేశ్‌లోని మధ్యంతర ప్రభుత్వం.. తమపై జరుగుతున్న దాడులను, వేధింపుల నుంచి తమను రక్షించాలని.. హిందూ సమాజ నాయకులపై దేశద్రోహం కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు హిందూ సమాజానికి చెందిన సుమారు 300 మంది శనివారం ఢాకాలో సమావేశమయ్యారు. ఆగస్టు నెలలో బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు జరిగినప్పటి నుంచి హిందూ సమాజంపై వేలాది దాడులు జరిగాయని హిందూ సంఘాల ర్యాలీ పేర్కొంది. హిందువులపై దాడులకు సంబంధించి దేశంలోని మైనారిటీ గ్రూప్ బంగ్లాదేశ్ హిందూ బౌద్ధ క్రైస్తవ ఐక్యత కౌన్సిల్ ఆగస్టు 4 నుండి హిందువులపై 2,000 కంటే ఎక్కువ దాడులు జరిగాయని తెలిపింది. తాత్కాలిక ప్రభుత్వం ఈ దాడుల నుంచి తమకు రక్షణ కల్పించాలని ఢాకాలో హిందువులు రోడ్డుమీదకు వచ్చారు. భారీ ర్యాలీ నిర్వహించి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### హిందూ సంఘాల 8డిమాండ్లు ఇవే..

- మైనారిటీలపై దాడులతో ప్రమేయం ఉన్న వారిపై చర్యలను వేగవంతం చేసేందుకు ట్రిబ్యునల్ ఏర్పాటు
- దాడుల బాధితులకు పరిహారం, పునరావసం కల్పించడం.
- తక్షణం మైనారిటీల పరిరక్షణ చట్టం తీసుకురావడం.
- మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏర్పాటు.
- విద్యా సంస్థలు, హాస్టళ్లలో మైనారిటీలు ప్రార్థనలు చేసుకునేలా ఆరాధనా స్థలాలు, ప్రేయర్ రూమ్‌ల ఏర్పాటు
- హిందూ బుద్ధిస్ట్, క్రిస్టియన్ వెల్ఫేర్ ట్రస్టులకు చేయూత
- ప్రాపర్టీ రికవరీ అండ్ ప్రిజర్వేషన్ యాక్ట్, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఎన్‌ట్రస్టెడ్ ప్రాపర్టీ యాక్ట్‌ను సక్రమంగా అమలు చేయడం.
- సంస్కృతి, పాలి ఎడ్యుకేషన్ బోర్డును ఆధునీకరించడం, దుర్గాపూజకు 5 రోజుల సెలవుదినాలు ప్రకటించడం.

### ప్రభుత్వానికి 8 డిమాండ్లు

బంగ్లాదేశ్‌లోని హిందూ కార్యకర్తలు ఢాకాలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నారు. మైనారిటీల రక్షణ కోసం చట్టం చేయడంతోపాటు 8 అంశాలపై ప్రభుత్వం నుంచి డిమాండ్ చేస్తున్నారు. మైనారిటీలకు మంత్రిత్వ శాఖ కావాలన్న డిమాండ్ కూడా ఆ అంశాల్లో ఒకటిగా ఉంది. ముస్లిం మెజారిటీ దేశమైన మొత్తం జనాభా 170 మిలియన్లు. అందులో 91 శాతం ముస్లిం జనాభా, 8 శాతం హిందువుల జనాభా ఉన్నారు.

### తొలిసారి వీధుల్లోకి వచ్చిన లక్షలాది హిందువులు



బంగ్లాదేశ్ లో తొలిసారి వీధుల్లోకి వచ్చిన లక్షలాది హిందువులు.. భారీ ర్యాలీ అంతకంతకూ పెరిగిపోతున్న దాడులు.. తమ స్వేచ్ఛను హరిస్తున్న వారిపై ఇంతకాలం మౌనంగా ఉన్న బంగ్లాదేశ్ హిందువులు ఒక్కసారి వీధుల్లోకి వచ్చారు అంతకంతకూ పెరిగిపోతున్న దాడులు.. తమ స్వేచ్ఛను హరిస్తున్న వారిపై ఇంతకాలం మౌనంగా ఉన్న బంగ్లాదేశ్ హిందువులు ఒక్కసారి వీధుల్లోకి వచ్చారు. తమ సమస్యల పరిష్కారం కోసం గళం విప్పిన వారు.. తమకు జరుగుతున్న అన్యాయాలపై గళం వినిపించేందుకు బయటకు వచ్చిన వారి తీరు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. బంగ్లాదేశ్ సనాతన్ జాగరణ్ మంచ్ ఇచ్చిన పిలుపుతో కదిలిన బంగ్లా హిందువులు.. మైనార్టీలుగా ఉన్న తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమ డిమాండ్లపై బంగ్లాదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే లక్షలాదిగా చిట్టగాంగ్ వీధుల్లోకి వచ్చిన తాము.. దేశ రాజధాని ఢాకా వైపు కవాతు చేస్తామని వారు స్పష్టం చేశారు. చారిత్రక లాల్‌డిఘి మైదానంలో చేపట్టిన ఈ నిరసన ర్యాలీకి కారణం.. షేక్ హసీనా బహిష్కరణ తర్వాత తమపై జరుగుతున్న దురాగతాలే. కనుచూపు జనంతో లక్షలాదిగా తరలి వచ్చిన వైనం.. ఆ దేశంలో మైనార్టీలపై సాగే దురాగతాలకు నిదర్శనంగా పేర్కొంటున్నారు. బంగ్లాదేశ్ చరిత్రలో మైనార్టీలైన హిందువులు నిర్వహించిన అతి పెద్ద నిరసన కార్యక్రమాల్లో ఇది పెద్దదిగా చెబుతున్నారు.

గత ఆగస్టు ఐదున షేక్ హసీనా పదవీచ్యుతురాలైన తర్వాత మైనారిటీలపై భౌతికదాడులు, లూటీలు, విధ్వంసకాండలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. మైనార్టీ హక్కులకు భంగం కలగనీయమని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయినప్పటికీ.. దాడుల ఘటనలు అదేపనిగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బంగ్లాలోని హిందువులు సంఘటితంగా భారీ ప్రదర్శకు దిగటం ఇదే తొలిసారి. తాజాగా జరుపుతున్న నిరసనల వేళ.. వారు ఎనిమిది డిమాండ్లను తెర మీదకు తీసుకొచ్చారు. తమ డిమాండ్ల విషయంలో తాత్కాలిక ప్రభుత్వం సానుకూలంగా స్పందించే వరకు






వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసింది. మహ్మద్ యూనస్ సారథ్యంలోని ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూస్తున్న హిందూసంఘాలు.. ఈసారి తాము తగ్గేదేలేదని స్పష్టం చేస్తున్నారు.

### వారి డిమాండ్లు మాకు తెల్సు

బంగ్లాదేశ్ లో మైనార్టీలుగా ఉన్న హిందువులు లక్షలాదిగా వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతున్న వేళ.. దేశ పర్యావరణ శాఖా మంత్రి సైయద్ రిజ్వాన హసన్ స్పందించారు. హిందూ సమాజం డిమాండ్లను తాము తెలుసుకున్నామని.. వారికి హామీగా దుర్గాపూజకు రెండు రోజులు సెలవులు ప్రకటించామన్నారు. బంగ్లాదేశ్ చరిత్రలో రెండ్రోజులు సెలవు ప్రకటించటం ఇదే తొలిసారిగా ఆయన పేర్కొన్నారు. మరోవైపు తమ దేశంలో జరుగుతున్న హిందువుల నిరసన ర్యాలీని వివాదాస్పద రచయిత్రి తస్లీమా నస్రీన్ తన ఎక్స్ ఖాతాలో వీడియోను షేర్ చేశారు. ఇదిలా ఉండగా..బంగ్లా హిందువులు అక్కడి నుంచి పారిపోకూడదని ఆర్ ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే వ్యాఖ్యానించారు. వారిరక్షణకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. అంతేకాదు బంగ్లాదేశ్ హిందువుల భద్రతకు ఐక్యరాజ్యసమితి హామీ ఇవ్వాలన్న డిమాండ్ ను తెర మీదకు తీసుకొచ్చారు. హిందువులపై దాడులకు సంబంధించి, దేశంలోని మైనారిటీ గ్రూప్ బంగ్లాదేశ్ హిందూ బౌద్ధ క్రైస్తవ ఐక్యత కౌన్సిల్ ఆగస్టు 4 నుండి హిందువులపై 2,000 కంటే ఎక్కువ దాడులు జరిగాయని తెలిపింది. "మా నేల, మా తల్లి బంగ్లాదేశ్. మేము మా అమ్మను ఎప్పటికీ విడిచిపెట్టము" అని నిరసన ర్యాలీలో కనిపించిన ప్లకార్డులలో ఒకటి. "బంగ్లాదేశీ హిందూ సమాజాన్ని రక్షించండి. హిందువులను రక్షించండి!" మరొక అప్పీల్ చదవబడింది. ఆదివారం నాటి నిరసనలలో దేశంలోని ప్రముఖ మైనారిటీ సమూహం అయిన హిందువుల నేతృత్వంలోని అనేక మైనారిటీలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై విస్తృతంగా మరియు లక్ష్యంగా హింసకు పాల్పడినట్లు నివేదికలు వచ్చాయి, ఈ విషయాన్ని దృష్టికి తీసుకువెళ్లింది, ఇది మైనారిటీలను రక్షించడానికి మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక బంగ్లాదేశ్ ప్రభుత్వానికి పిలుపునిచ్చింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి అధిపతిగా ప్రమాణం చేసిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఆర్థికవేత్త యూనస్ కూడా మైనారిటీ వర్గాలపై దాడులను ఖండించారు, వాటిని "హీనమైనది" అని అభివర్ణించారు.



### విశ్వ వ్యాప్తంగా ఆందోళనలు

మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో దేశంలో మానవ హక్కులపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల అధికారులు, ఇతర హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. బంగ్లాదేశ్‌లోని హిందు వులు, ఇతర మైనారిటీ కమ్యూనిటీలు మధ్యంతర ప్రభుత్వం తమకు తగిన రక్షణ కల్పించలేదని అన్నారు. షేక్ హసీనాను అధి కారం నుండి తొలగించిన తర్వాత రాడికల్ ఇస్లాంవాదులు మరింత ప్రభావం చూపుతున్నారని వారు అన్నారు. పొరుగు దేశంలో హిందువులపై జరుగుతున్న అకృత్యాలపై ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ పరిస్థితిపై భారత్ మాత్రమే కాదు అమెరికా కూడా వ్యాఖ్యానించింది. బంగ్లా దేశ్‌లో షేక్ హసీనా పదవీ నుంచి వైదొలిగినప్పటి నుండి మానవ హక్కులను తాను పర్యవేక్షిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ అన్నారు. అలా గే, ఇటీవలి ఎన్నికల్లో అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కూడా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలపై వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్‌లో హిందువులు, క్రైస్తవులు ఇతర మైనారిటీలపై జరుగుతున్న అనాగరిక హింసను నేను తీవ్రంగా ఖండిస్తున్నానని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

### మేము ఎక్కడికీ వెళ్లము

ప్రధానమంత్రి పదవికి అవామీ లీగ్ నాయకురాలు షేక్ హసీనా రాజీనామా చేయడం మరియు దక్షిణాసియా దేశంలో కోటా సంబంధిత సమస్యపై హింసాత్మక నిరసనల స్పిల్‌ఓవర్‌లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజం ఆందోళనతో గడిపింది. ఓడరేవు నగరమైన చిట్టగాంగ్‌లో ఆదివారం పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి, 'బంగ్లాదేశ్ మా మాతృభూమి మరియు మేము ఎక్కడికీ వెళ్లము' అని ప్రకటిస్తూనే వారి జీవితాలు, ఆస్తులు మరియు ప్రార్థనా స్థలాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.



"వారు ఈ దేశ ప్రజలు కాదా? మీరు (విద్యార్థులు) ఈ దేశాన్ని రక్షించగలిగారుబీ మీరు కొన్ని కుటుంబాలను రక్షించలేరా? వారు నా సోదరులు. మేము కలిసి పోరాడాము మరియు మేము కలిసి ఉంటాము," నోబెల్ బహుమతి గ్రహీత ఇటీవల బంగ్లాదేశ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు చెప్పారు. ఆదివారం, హిందువులు మరియు ఇతర మైనారిటీలు – బంగ్లాదేశ్ హిందూ, బుద్ధ, క్రిస్టియన్ యూనిటీ గ్రూప్ ఆధ్వర్యంలో – బంగ్లాదేశ్‌లో హిందువులపై ఆరోపించిన దాడులకు వ్యతిరేకంగా ఆగస్టు 5 న హింసాత్మక నిరసనల తరువాత షేక్ హసీనా రాజీనామా చేసిన తరువాత భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.

### ప్రధాని మోడీ ఆందోళన

బంగ్లాదేశ్‌లోని హిందువులు, ఇతర మైనారిటీ కమ్యూనిటీలు మధ్యంతర ప్రభుత్వం తమకు తగిన రక్షణ కల్పించలేదని.. షేక్ హసీనాను అధికారం నుంచి తొలగించిన తర్వాత రాడికల్ ఇస్లాంవాదులు మరింత ప్రభావం చూపుతున్నారని చెప్పారు. పొరుగు దేశంలో హిందువులపై జరుగుతున్న అకృత్యాలపై ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. హాస్యాస్పదంగా దేశంలో ప్రస్తుత అశాంతిని పరిగణనలోకి తీసుకుంటే ౦ నిరసనల సమయంలో 'అమర్ సోనార్ బంగ్లా' ప్లకార్డు కూడా ప్రదర్శించబడింది. 'మై గోల్డెన్ బెంగాల్'కి అనువదించబడినది, ఇది భారత జాతీయ గీతానికి స్వరకర్త అయిన నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన బంగ్లాదేశ్ జాతీయ గీతం.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో, 9391618181**



## భారత్ ప్లేయర్లపై బాల్ టాంపరింగ్ ఆరోపణలు.. అంపైర్‌పై ఇషాన్ కిషన్ ఆగ్రహం!

భారత్ , ఆస్ట్రేలియా జట్ల మధ్య అనధికారిక తొలి టెస్టు నాలుగో రోజు ఆటలో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. బంతిని మారుస్తూ అంపైర్ తీసుకున్న నిర్ణయాన్ని ఇషాన్ కిషన్ తప్పుబట్టాడు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆటగాళ్లను ఉద్దేశించి ఫీల్డ్ అంపైర్ బాల్ టాంపరింగ్ ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. దీంతో మైదానంలోనే ఇషాన్ కిషన్ అంపైర్పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. బంతిపై రుద్దినట్లు కనిపించడంతో భారత ఆటగాళ్లపై అంపైర్ క్రెయిగ్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. పరస్పరం చేసుకున్న వ్యాఖ్యలు స్టంప్స్ మైక్రో రికార్డు కావడం గమనార్హం.

బంతి మార్పుపై భారత ఆటగాళ్లు అడుగుతున్న సమయంలో అంపైర్ స్పందిస్తూ.. చర్చలకు తావులేదు. వెళ్లి ఆడండి. ఇక్కడేమీ చర్చా కార్యక్రమం జరగడం లేదు అని వ్యాఖ్యానించాడు. ఆ వెంటనే ఇషాన్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. మేం ఇదే బంతితో ఆడాలా? మీ నిర్ణయం అత్యంత మూర్ఖత్వం అని అన్నాడు. మీ వల్లే బంతి పాడైంది. నువ్వే (ఇషాన్ను ఉద్దేశించి) స్క్రాచ్ చేశావు. అందుకే బంతిని మార్చాం. కేవలం మీ చర్యల వల్లే బంతి మార్పు జరిగింది అని అంపైర్ వెల్లడించాడు. ఈ క్రమంలో టాంపరింగ్ ఆరోపణలు నిజమైతే భారత ఏ ఆటగాళ్లపై వేటు పడే అవకాశం లేకపోలేదు. దీనిపై ఇటు క్రికెట్ ఆస్ట్రేలియా లేదా బీసీసీఐ అధికారికంగా స్పందించలేదు. ఆస్ట్రేలియా తో రెండు అనధికారిక టెస్టుల సిరీస్ బరిలోకి దిగిన భారత్కు తొలి మ్యాచ్లోనే ఓటమి ఎదురైంది. టీమ్‌ఇండియా నిర్దేశించిన 225 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్ కేవలం 3 వికెట్లను మాత్రమే కోల్పోయి విజయం సాధించింది. భారత్ జట్టును రుతురాజ్ గైక్వాడ్ నడిపిస్తున్న సంగతి తెలిసిందే.

# భారత్‌ను క్లీన్ స్వీప్ చేసిన కివీస్



- 25 పరుగులతో కివిస్ విజయం
- మూడో టెస్టులోనూ భారత్ ఘోర పరాజయం..
- చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్

న్యూజిలాండ్ చేతిలో 0–3 తో వైట్ వాష్ కు గురైన భారత జట్టు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కోల్పోయి రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 62.50 శాతంతో తొలి స్థానానికి చేరుకుంది. టీమిండియా 58.33 శాతంతో సెకండ్ ప్లేస్లో ఉంది. శ్రీలంక (55.56) మూడో స్థానంలో ఉంది. భారత్పై టెస్టు సిరీస్ను నెగ్గిన కివీస్ 54.55 శాతంతో నాలుగో ప్లేస్ కు చేరింది. ఇక ఆ తర్వాత దక్షిణాఫ్రికా 54.17 శాతంతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఇకీ టోర్నీలో భారత్కు కఠిన సవాల్ ఎదురుకానుంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా టీమ్ఇండియా ఆసీస్తో ఐదు టెస్టుల్లో తలపడనుంది. సైకిల్లో భారత్కు ఇదే చివరి సిరీస్. ఇందులో కనీసం 4 టెస్టుల్లో గెలిచి.. మరొక దానిని డ్రాగా ముగించాల్సి ఉంటుంది. ఒక్కటి ఓడినా.. ఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి.

24 ఏళ్ల తర్వాత..

భారత్తో జరిగిన మూడు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ను న్యూజిలాండ్ 3–0 తేడాతో గెలుచుకుంది. ఈ సిరీస్లో తొలి మ్యాచ్లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించగా, రెండో మ్యాచ్లో 113 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇప్పుడు మూడో మ్యాచ్లో 25 పరుగుల తేడాతో విజయం సాధించింది. కాగా భారత జట్టు టెస్ట్ క్రికెట్ ఆడి 92 సంవత్సరాలు అవుతోంది. కానీ స్వదేశంలో 3–0 తేడాతో 3 మ్యాచ్ల సిరీస్ను ఎప్పుడూ కోల్పోలేదు. అయితే ఈసారి స్వదేశంలో భారత జట్టును ఓడించి న్యూజిలాండ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. అంతకుముందు 1958లో వెస్టిండీస్తో జరిగిన సిరీస్లో భారత్ 3–0 తేడాతో ఓడిపోయింది, అయితే ఇది 5 మ్యాచ్ల సిరీస్. అలాగే ఆ సిరీస్లోని రెండు మ్యాచ్లు డ్రాగా ముగిశాయి.

## 10 వికెట్లు పడగొట్టిన జడ్డూ భాయ్..
## కపిల్ దేవ్ రికార్డు బ్రేక్



టీమిండియా ఆల్రౌండర్ రవీంద్ర జడేజా వరుసగా రికార్డులు సృష్టిస్తున్నారు. ముంబైలోని వాంఖడే స్టేడియంలో న్యూజిలాండ్ బ్యాటర్లను వణికించిన జడ్డూ 24 గంటల్లోనే సుదీర్ఘ ఫార్మాట్లో మరో ఘనత సాధించాడు. వాంఖడే టెస్టులో కివీస్ పై రెండో ఇన్నింగ్స్లోనూ ఐదు వికెట్లు తీసి టెస్టుల్లో 15వ సారి ఈ ప్రదర్శన చేశాడు జడేజా. దీంతో భారత్ తరఫున టెస్టుల్లో నాలుగోసారి 10 వికెట్లు తీసిన బౌలర్గా జడ్డూ భాయ్ చరిత్ర సృష్టించాడు. తద్వారా భారత దిగ్గజం కపిల్ దేవ్ రికార్డును బ్రేక్ చేశాడు. టెస్టుల్లో విశేషంగా రాణిస్తున్న జడేజా కీలకమైన టెస్టులో సత్తా చాటి కివీస్ ను దెబ్బ కొట్టాడు. తొలి ఇన్నింగ్స్లో 6 వికెట్లు, రెండో ఇన్నింగ్స్లో 5 వికెట్లు తీసుకుని నాలుగోసారి 10 వికెట్ల ఫీట్ ను అందుకున్నాడు.

కాగా, ప్రస్తుతం అనిల్ కుంబ్లే ఏడు సార్లు 10 వికెట్లు తీసి తొలి స్థానంలో కొనసాగుతున్నారు. రవిచంద్రన్ అశ్విన్ 6 సార్లు 10 వికెట్లతో సెకండ్ ప్లేస్ లో కొనసాగుతున్నాడు. మూడో స్థానంలో హర్భజన్ సింగ్ ఉన్నాడు. ఇక, అనిల్ కుంబ్లే 63 మ్యాచుల్లో, అశ్విన్ 65 మ్యాచుల్లో ఈ ఘనత సాధించగా.. జడేజా కేవలం 49 మ్యాచుల్లో 4వసారి 10 వికెట్లను తీసుకున్నాడు. అలాగే, కపిల్ దేవ్ 65 మ్యాచుల్లో రెండు సార్లు పది వికెట్లు తీసుకున్నాడు. సిరీస్లో చివరిదైన మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్లో గ్లెన్ ఫిలిప్స్ను ఔట్ చేసిన జడేజా 14 సారి ఐదు వికెట్లను పడగొట్టాడు. దాంతో, టెస్టుల్లో ఐదో బౌలర్గా జడ్డూ భాయ్ చరిత్ర సృష్టించాడు. భారత వెటరన్ పేసర్లు జహీర్ ఖాన్ , ఇషాంత్ శర్మల రికార్డులు కనిపించకుండా పోయాయి.

## పంత్ ఔట్ నిర్ణయం వివాదాస్పదం...
## డీఆర్ఎస్‌పై అనుమానాలు!



: న్యూజిలాండ్తో మూడో టెస్టులో రిషభ్ పంత్ (64: 57 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్స్) దూకుడుగా ఆడాడు. 147 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో టాప్ ఆర్డర్ బ్యాటర్లు విఫలమైన వేళ.. పంత్ మాత్రమే రాణించాడు. కానీ, అజాజ్ పటేల్ బౌలింగ్లో వికెట్ కీపర్ క్యాచ్ పట్టడంతో పెవిలియన్కు చేరాడు. అయితే, తొలుత అంపైర్ నాటౌట్గా ప్రకటించాడు. కానీ, న్యూజిలాండ్ మాత్రం డీఆర్ఎస్ తీసుకుంది. బంతి బ్యాట్ అంచున టచ్ అయి ప్యాడ్లను తాకినట్లు సమీక్షలో తేలింది.

కానీ, అదే సమయంలో బ్యాట్ కూడా ప్యాడ్ను తాకినట్లు ఉందనే అనుమానం పంత్ ఫీల్డ్ అంపైర్ దృష్టికి తీసుకెళ్లాడు. కానీ, థర్డ్ అంపైర్ మాత్రం పంత్ను ఔట్గానే ప్రకటించాడు. ఇప్పుడిదే సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. ప్యాడ్లను తాకినప్పుడే స్పైక్స్ వచ్చాయని.. బ్యాట్ను తాకలేదనేది భారత క్రికెట్ అభిమానుల అభిప్రాయం. ఈ వికెట్తో అజాజ్ పటేల్ ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. తొలి ఇన్నింగ్స్లో కూడా ఈ ఫీట్ను సాధించాడు.

# కెప్టెన్‌గా ఓటమికి నాదే బాధ్యత...

## కెరీర్‌లో ఇదే అథమ దశ : రోహిత్



న్యూజిలాండ్తో మూడు టెస్టుల సిరీస్ను భారత్ కోల్పోయింది. ముంబయిలోని వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్లో 147 పరుగుల టార్గెట్ను ఛేదించడంలో విఫలం కావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్లో కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడాడు. సిరీస్ ఓటమి, పంత్ ఔట్, ఆసీస్ పర్యటనపై స్పందించాడు. టెస్టు సిరీస్ వైట్వాష్ కావడానికి కెప్టెన్గా తానే బాధ్యత వహిస్తానని.. తన కెరీర్లో ఇదే అథమ దశ ఇదేనని వ్యాఖ్యానించాడు.

సిరీస్ ఓటమిని జీర్ణించుకోవడం చాలా కష్టం. మరీ ముఖ్యంగా గెలుస్తామనుకున్న ఇలాంటి మ్యాచ్ను కోల్పోవడం బాధిస్తుంది. మా స్థాయి క్రికెట్ను ఆడలేదనేది మాత్రం సుస్పష్టం. ఇలాంటి పిచ్పై ఎలా ఆడాలనేది పంత్, వాషింగ్టన్ సుందర్ చూపించారు. ఇంకాస్త యాక్టివ్గా ఉండాల్సింది. గత నాలుగైదేళ్లుగా దీనిపై చర్చిస్తూనే ఉన్నాం. కెప్టెన్గా, ఆటగాడిగా నా ఉత్తమ ప్రదర్శన లేదనుకుంటా. జట్టును సరైన మార్గంలో నడిపించలేదు. ఈ ఓటమికి పూర్తి బాధ్యత కెప్టెన్గా నాదే. సిరీస్ను కోల్పోయినా కొన్ని సానుకూలతలు ఉన్నాయి. మా బౌలర్లు మంచిగానే బంతులేశారు. జట్టుగా మేం సఫలం కాలేకపోయాం అని రోహిత్ వెల్లడించాడు.

ఈ స్థానంలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది: లేథమ్

సిరీస్ను క్లీన్స్వీప్ చేసినందుకు ఎంతో సంతోషంగా ఉంది. మూడు మ్యాచ్లోనూ మా ఆటగాళ్లు అద్భుతంగా ఆడారు. బెంగళూరు టెస్టులో పేసర్లు కీలకపాత్ర పోషించారు. వేర్వేరు సమయాల్లో వేర్వేరు ఆటగాళ్లు రాణించారు. అజాజ్ పటేల్ ముంబయిలో బౌలింగ్ చేయడాన్ని ఆస్వాదించాడు. జట్టు ఆల్రౌండ్ ప్రదర్శన చేసింది. భవిష్యత్లో కూడా ఈ విధంగా ముందుకుసాగిలనుకుంటున్నాం. బ్యాటింగ్లో కొంచెం దూకుడు ప్రదర్శించాం. బౌలింగ్లో భారత ఆటగాళ్లు ఎలా ఆడుతున్నారో అర్థం చేసుకుని మా వంతు కృషి చేయడానికి ప్రయత్నించాం. ఈ స్థానంలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉన్నాం అని న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లేథమ్ అన్నాడు.

## డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో
## రెండో స్థానానికి పడిపోయిన భారత్




న్యూజిలాండ్తో టెస్టు సిరీస్ ఓటమి టీమిండియా.. మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరుకుందామనే ఆశలకు గండికొట్టేలా కనిపిస్తుంది. ఈ సిరీస్ ముందు వరకు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో తొలి స్థానంలో నిలిచిన టీమిండియా.. ఇప్పుడు 0–3 తేడాతో సిరీస్ను కోల్పోవడంతో సెకండ్ ప్లేస్ లోకి పడిపోయింది.

ప్రస్తుతం ఆస్ట్రేలియా 62.50 శాతంతో మొదటి స్థానానికి చేరుకుంది. భారత్ 58.33 శాతంతో రెండో స్థానంలో నిలిచింది.

శ్రీలంక (55.56) మూడో స్థానంలో కొనసాగుతుంది. భారత్పై టెస్టు సిరీస్ను గెలిచిన కివీస్ 54.55 శాతంతో నాలుగో ప్లేస్ కు చేరింది. ఆ తర్వాత సౌతాఫ్రికా54.17 శాతంతో 5వ స్థానంలో కొనసాగుతోంది. అయితే, వరుసగా మూడు టెస్టుల్లో ఓడిపోవడంతో.. ఇతర జట్లు ముందుకు దూసుకు రావడంతో టీమిండియాకు కఠిన సవాల్ ఎదురు అయ్యే అవకాశం ఉంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ ఆసీస్తో ఐదు టెస్టుల్లో పోటీ పడబోతుంది. సైకిల్లో భారత్కు ఇదే లాస్ట్ సిరీస్. కనీసం 4 టెస్టుల్లో గెలిస్తే.. మరొక దానిని డ్రాగా ముగించాల్సి ఉంది.. ఒక్కటి ఓడినా.. డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మరింత క్లిష్టంగా మారిపోతాయి.



## అభిమాని బైక్‌పై ధోనీ రయ్ రయ్..

టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి సంబంధించిన ఏ విషయమైనా ఆసక్తికరమే. అతడు ఏం చేసినా అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తుంటారు. తాజాగా మిస్టర్ కూల్కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్గా మారింది.

ధోనీ అభిమాని ఒకరు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ కొన్నారు. దానిపై సంతకం చేయాలంటూ మహీని కోరాడు.

అందుకు ధోనీ సమ్మతించాడు. బైక్ చాలా బాగుందంటూ.. ఎంతో జాగ్రత్తగా దానిపై సంతకం చేశాడు. ఆ తర్వాత బైక్పై అభిమానిని ఎక్కించుకుని ఒక రైడ్కు వెళ్లాడు.

ఈ వీడియో చూసిన అభిమానులు.. సూపర్ ధోనీ.. నిజంగా మీది గోల్డెన్ హార్ట్ , బైక్ చాలా బాగుంది..

దానిపై మహీ రైడ్ కిరాక్, ఎలాంటి గర్వం లేకుండా మిస్టర్ కూల్ ఎప్పుడూ అభిమానులకు దగ్గరగా ఉంటాడు.

అతడి సింప్లిసిటీకి మేమంతా ఫిదా అంటూ పోస్టు చేశారు. కాగా.. మహీకి ఆటతో పాటు.. బైక్లంటే కూడా ప్రాణం. నచ్చిన బైక్ కనిపిస్తే చాలు..

వెంటనే దాన్ని తన గ్యారేజ్కు తీసుకెళ్తాడు. ఇలా రాంచీ ఫామ్హౌజ్లో భారీ కలెక్షనే ఉంది.

## వెస్టిండీస్‌కు చుక్కలు చూపించిన
# లివింగ్‌స్టోన్..
### 37 ఏళ్ల తర్వాత ఆ పనిచేసిన ఇంగ్లాండ్



లియామ్ లివింగ్స్టోన్ కెప్టెన్ అయిన తర్వాత తన బ్యాటింగ్ విన్యాసాలను మొదలుపెట్టాడు. లివింగ్స్టోన్ చెలరేగి సెంచరీ చేయడంతో, ఆంటిగ్వాలోని సర్ వివియన్ రిచర్డ్స్ స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో వెస్టిండీస్ను ఓడించింది. ఈ అద్భుత విజయం తర్వాత ఇంగ్లండ్ సిరీస్ను 1–1తో సమం చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 328 పరుగులు చేసింది. అయితే లక్ష్యాన్ని ఇంగ్లండ్ 47.3 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి సాధించింది.329 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 160 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. అయితే దీని తర్వాత కెప్టెన్ లివింగ్స్టోన్, శామ్ కర్రాన్తో కలిసి ఐదో వికెట్కు 107 బంతుల్లో 140 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు. లివింగ్స్టోన్ 85 బంతుల్లో 124 పరుగులతో అజేయంగా సెంచరీ చేశాడు. లివింగ్స్టోన్ తన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్లో 9 సిక్సు, 5 ఫోర్లు కొట్టాడు. కేవలం 77 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. వన్డేల్లో అతనికి ఇదే తొలి సెంచరీ. లివింగ్స్టోన్తో పాటు ఫిల్ సాల్ట్ 59 బంతుల్లో 59 పరుగులు, జాకబ్ బెథాల్ 57 బంతుల్లో 55 పరుగులు, సామ్ కుర్రాన్ 55 బంతుల్లో 55 పరుగుల ముఖ్యమైన ఇన్నింగ్స్ను ఆడారు. అంతకుముందు వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ 127 బంతుల్లో 117 పరుగులతో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. 127 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అతనితో పాటు, కేసీ కార్తీ 77 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్స్ సహాయంతో 71 పరుగులు, షెఫ్రన్ రూథర్ఫోర్డ్ 36 బంతుల్లో 54 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు.

ఇక ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ కెప్టెన్ లియామ్ లివింగ్స్టోన్ తన తొమ్మిది మంది బౌలర్లను ఉపయోగించాడు. వన్డే క్రికెట్ చరిత్రలో 37 ఏళ్ల తర్వాత ఒక జట్టు తన 9 మంది బౌలర్లను ఉపయోగించడం ఇది కనిపించింది. ఇంతకుముందు, 1987 వన్డే ప్రపంచకప్లో ఇంగ్లండ్ కెప్టెన్ మైక్ గాటింగ్ శ్రీలంకతో జరిగిన మ్యాచ్లో 9 మంది బౌలర్లను ఉపయోగించినప్పుడు ఇది కనిపించింది. వెస్టిండీస్తో జరిగిన మూడో వన్డేలో ఇంగ్లండ్ తరఫున నలుగురు బౌలర్లు మాత్రమే విజయం సాధించారు. విజిటింగ్ టీమ్లో జాన్ టర్నర్, ఆదిల్ రషీద్ చెరో రెండు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్, లియామ్ లివింగ్స్టోన్ ఒక్కో వికెట్ తీశారు.

# రోహిత్.. కోహ్లీ.. ఆస్ట్రేలియా టూరే ఆఖరా?



టీ20 ప్రపంచ కప్ తర్వాత భారత స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీ20లకు వీడ్కోలు పలికారు. అప్పుడందరూ వద్దంటూ ఆవేదన చెందారు. అంతలా వారి మీద, వారి ఆటతీరు మీద అభిమానులు నమ్మకం చూపించారు. అయితే ఇప్పుడు అదే ఫ్యాన్స్.. వాళ్లిద్దరూ జట్టును వీడాల్సిందే అంటున్నారు. అయితే అది టెస్టుల విషయంలో. దానికి కారణం వాళ్ల ఆటతీరు, జట్టు పట్ల చూపిస్తున్న నిబద్ధత. ఒక దశలో జట్టుకు బలంలా కనిపించిన ఇద్దరు.. ఇప్పుడు భారమయ్యారు అంటే అతిశయోక్తి కాదు.

ఏదొక టెస్టులో విఫలమైతే.. సరేలే ఒక్కోసారి ఇలా అవుతుంది అనుకుంటాం. కానీ మొత్తం సిరీస్లో ఆటతీరు అలానే ఉంటే, ఇంకా చెప్పాలంటే వరుస సిరీసుల్లో అలానే ఆడుతుంటే.. కచ్చితంగా ఆట మీద విమర్శలు వస్తాయి. ఇప్పుడు విరాట్, రోహిత్ ఆటతీరు విషయంలో అలాంటి వ్యాఖ్యలే వినిపిస్తున్నాయి. వందకుపైగా టెస్టులు ఆడిన పరుగుల వీరుడు ఒకరైతే, దూకుడే మంత్రంగా వీరవిహారం చేసే కెప్టెన్ మరొకరు. కానీ, న్యూజిలాండ్తో టెస్టు సిరీస్లో వారి ప్రదర్శన మరీ తీసికట్టుగా తయారైంది. స్పిన్, పేస్ తేడా లేకుండా వికెట్లను సులువుగా సమర్పించుకున్నారు. ఓ పక్క యశస్వి, గిల్ లాంటి కుర్రాళ్లు క్రీజ్లో నిలబడి పోరాడుతుంటే.. మరోవైపు ఈ ఇద్దరూ ఎప్పుడు పెవిలియన్కి వెళ్లిపోదామా అన్నట్లుగా వికెట్లు పారేసుకున్నారు.

రోహిత్ శర్మ న్యూజిలాండ్తో మూడు టెస్టుల సిరీస్లో చేసిన పరుగులు 91 పరుగులు. సగటు 15.17 మాత్రమే. విరాట్ కోహ్లీ 15.50 సగటుతో 93 పరుగులు చేశాడు. ఓ సిరీస్లో వీరి అత్యంత దారుణమైన ప్రదర్శన ఇదే. విరాట్ కోహ్లీ నాలుగు సార్లు స్పిన్నర్లకు వికెట్ ఇవ్వగా.. ఒకసారి పేసర్ బౌలింగ్లో ఔటయ్యాడు. మరోసారి రనౌట్ రూపంలో పెవిలియన్కు చేరాడు. రోహిత్ అయితే తన బలహీనతను కొనసాగిస్తూనే ఉన్నాడు. పేసర్లు వేసే ఇన్కమింగ్ డెలివరీలు, షార్ట్ బంతులకు తలొంచేస్తున్నాడు. పేసర్లకు నాలుగు, స్పిన్నర్లకు రెండు స్లారు ఔటయ్యాడు.

ప్రస్తుత క్యాలెండర్ ఇయర్లో విరాట్ ఆరు టెస్టుల్లో కేవలం 250 పరుగులే సాధించాడు. అత్యధిక వ్యక్తిగత స్కోరు 70 మాత్రమే. ఇక కెప్టెన్ రోహిత్ పరిస్థితి కాస్త నయం. 11 టెస్టుల్లో 588 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలూ ఉన్నాయి. అయితే దూకుడు మంత్రాన్ని అన్నిచోట్లా వాడి అనవసరంగా ఔట్ అయిపోయాడు. వీరిద్దరితో పోలిస్తే యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్ (1,119), శుభ్మన్ గిల్ (806) చాలా బెటర్.

కఠిన నిర్ణయాలు?

భారత జట్టులో స్థానానికి తీవ్రమైన పోటీ ఉంది. యువ క్రికెటర్లు అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో 35 ఏళ్ల కోహ్లీ.. 37 ఏళ్ల రోహిత్ ఇంకా జట్టుకు మూల స్తంభాల్లా ఉండాలి. కుర్రాళ్లకు పాఠాలు చెప్పాల్సిన ఇద్దరూ.. ఓటమి పాఠాలు కూడా నేర్చుకోవడం లేదు. దీంతో వారిద్దరి స్థానాల్లో కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే డిమాండ్లూ పెరిగాయి. మరోవైపు ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్లో మూడోసారి ఫైనల్కు వెళ్లాలనే లక్ష్యంతో ఉన్న భారత్కు కివీస్తో సిరీస్ కోల్పోవడం ఇబ్బందిగా మారింది. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలోనూ సీనియర్లు మంచి ప్రదర్శన ఇవ్వకపోతే అదే వారికి చివరి సిరీస్ అయ్యే ప్రమాదం ఉంది.

జట్టు మంచి కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికీ వెనుకాడనే పేరున్న గౌతమ్ గంభీర్ ఇప్పుడు ప్రధాన కోచ్గా ఉన్నాడు. దీంతో ఇప్పటికిప్పుడు కాకపోయినా.. ఆస్ట్రేలియా పర్యటన తర్వాత సీనియర్ల విషయంలో నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఉంది అంటున్నారు. అయితే మేనేజ్మెంట్ కఠిన నిర్ణయం తీసుకోబోయే ముందే రోకో (రోహిత్ – కోహ్లీ) టెస్టులకూ వీడ్కోలు పలికినా ఆశ్చర్యపోనక్కర్లేదనే వాదనలూ వినిపిస్తున్నాయి. గతంలో స్టార్ క్రికెటర్లు సచిన్ తెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీ, రాహుల్ ద్రవిడ్ లాంటి వాళ్లు చాలామంది తమను తీసేసే ముందే.. జట్టును నుంచి తప్పుకొన్న విషయం తెలిసిందే.

# "ధూం ధాం" వినోదాన్ని గ్యారెంటీగా అందిస్తుంది

## - దర్శకుడు సాయికిషోర్ మచ్చా




చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో "ధూం ధాం" సినిమా హైలైట్స్ ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ సాయికిషోర్ మచ్చా.

- నేను శ్రీను వైట్ల గారి దగ్గర వర్క్ చేశాను. ఉషా కిరణ్ మూవీస్ లో ఓ సినిమాకు ప్లాన్ చేశాం. అది కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత శర్వానంద్ హీరోగా నటించిన శ్రీకారం మూవీకి డైరెక్షన్ టీమ్ ను లీడ్ చేశాను. ఆ తర్వాత త్రిష హీరోయిన్ గా నటించిన బృందా సిరీస్ కు వర్క్ చేశాను. ఇలా మూవీస్ కు వర్క్ చేస్తున్న టైమ్ లో రైటర్ గోపీమోహన్ గారు "ధూం ధాం" సినిమా ప్రాజెక్ట్ గురించి చెప్పారు. కథ నాకు బాగా కనెక్ట్ అయ్యింది. అలా ఈ సినిమా మొదలైంది.

- మొత్తం షూటింగ్ అమెరికాలో చేయాలని ముందుగా అనుకున్నాం. అయితే అనుమతుల కోసం ఆరు నెలలు ప్రయత్నించినా కుదరలేదు. ఆ తర్వాత యూరప్ లో షూటింగ్ చేద్దామని పోలెండ్ ను సెలెక్ట్ చేసుకున్నాం. అక్కడ చిత్రీకరణ జరిపాం. పోలెండ్ లో కూడా మాకు ఇండియా ఉన్నట్లు భోజన, ఇతర వసతులు కల్పించారు నిర్మాత రామ్ కుమార్. ఆయన గురించి, ఆయన మంచితనం గురించి, సినిమా మీద ఉన్న ప్యాషన్ గురించి నేను ఎంత చెప్పినా తక్కువే.

- తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం నేపథ్యంలో సాగే కథ ఇది. దాంతో పాటు మంచి ప్రేమ కథ ఉంటుంది. తండ్రీ కొడుకుల అనుబంధం కారణంగా వల్ల నాయిక జీవితంలో ఒక అనుకోని ఘటన జరుగుతుంది. దాన్ని సరిదిద్దేందుకు హీరో ఎలాంటి ప్రయత్నం చేశాడు అనేది కథ. సినిమా సరదాగా మొదలై ఇంటర్వెల్ దాకా మంచి సాంగ్స్, లవ్ ట్రాక్ తో ప్లెజెంట్ గా వెళ్తుంది. ఇంటర్వెల్ నుంచి పెళ్లి ఇంట జరిగే సందడి మిమ్మల్ని హిలేరియస్ గా నవ్విస్తుంది. వెన్నెల కిషోర్ సెకండాఫ్ లో బాగా నవ్విస్తాడు.

- ఈ మధ్య మనం థ్రిల్లర్, పేట్రియాటిక్, స్కామ్ మూవీస్ చూస్తున్నాం. వాటిలో కామెడీ మిస్ అయ్యాం. ఆ మిస్ అయిన ఎంటర్ టైన్ మెంట్ "ధూం ధాం" సినిమాలో చూస్తారు. మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. మా ప్రొడ్యూసర్ రామ్ కుమార్ గారికి మైత్రీ నవీన్ గారు మంచి ఫ్రెండ్. అలా కాంటాక్ట్ అయి సినిమా చూపించాం. వారికి బాగా నచ్చి రిలీజ్ చేసేందుకు ముందుకొచ్చారు.

- హీరో చేతన్ మంచి టాలెంటెడ్ హీరో. అతనిలో నటుడిగా మంచి టైమింగ్ ఉంది. తండ్రి కోసం కొడుకు పడే ఒక ఆరాటాన్ని తన పాత్రలో చూస్తారు. కామెడీ, ఫైట్స్, రొమాంటిక్, ఎమోషనల్..ఇలా ప్రతి సీన్ లో చేతన్ బాగా నటించాడు. అతనికి ఈ సినిమా మంచి ల్యాండ్ మార్క్ మూవీ అవుతుంది. హెబా పటేల్ కూడా తన క్యారెక్టర్ లో ఆకట్టుకునేలా నటించింది. సెట్ లో కూడా తను చాలా యాక్టివ్ గా ఉండేది.

# తెలుగులో కవిన్ బ్లడీ బెగ్గర్

కోలీవుడ్ టాలెంటెడ్ నటుడు కవిన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న తాజా చిత్రం బ్లడీ బెగ్గర్ ఈ సినిమాను శివ బాలన్ ముత్తుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు స్టార్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ నిర్మాణ బాధ్యతలను తీసుకోగా ఫిలమెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ ప్రాజెక్ట్ నిర్మితమవుతోంది దీపావళి పండుగకు తమిళ్ వెర్షన్ థియేటర్లలో విడుదలై మంచి మౌత్ టాక్ సొంతం చేసుకుంది. ఇప్పుడు తెలుగు వెర్షన్ విడుదల తేదీ కూడా ఖరా రైంది తెలుగులో బ్లడీ బెగ్గర్ చిత్రం నవంబర్ 7న విడుదల కానుంది. ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులకు ఏసియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పీ ద్వారా అందించనున్నారు. ఇది వరకు విడుదలైన ఈ సినిమా పోస్టర్స్, ఫస్ట్ పీక్ పేరుతో విడుదలైన టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది జెన్ మార్టిన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా ఈ ప్రాజెక్ట్ నెల్సన్ దిలీప్‌కుమార్ తొలి ప్రొడక్షన్ వెంచర్ కావడం మరో విశేషం బ్లడీ బెగ్గర్.



# యాక్షన్ థ్రిల్లర్ "కిల్లర్" జ్యోతి పూర్వజ్

పలు సూపర్ హిట్ సీరియల్స్, సినిమాల్లో నటించి పాన్ ఇండియా వీక్షకుల ఆదరణ పొందడంతో పాటు సోషల్ మీడియాలో ఎంతో క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ జ్యోతి పూర్వజ్. ఆమె ప్రధాన పాత్రలో "శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఏయు అండ్‌ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. పూర్వాజ్ "కిల్లర్" చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ రోజు "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ నుంచి జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ తో పాటు మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు."కిల్లర్" మూవీ మోషన్ పోస్టర్ ఎలా ఉందో చూస్తే - చేతిలో గొడ్డలి పట్టుకున్న పవర్ ఫుల్ వుమెన్ రోబోను పరిచయం చేశారు. ఆ రోబో జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ గా మారడం ఆసక్తికరంగా ఉంది. జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ లుక్ లో ఆమె ఒక భుజానికి వెజిటేబుల్స్ బ్యాగ్, మరో చేతిలో గొడ్డలి పట్టుకుని ఉంది.



# బాలయ్య క్లైమాక్స్



టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ.. ప్రస్తుతం ఎన్.బి.కె. 109 మూవీతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా అఖండ-2 పూజా కార్యక్రమాలు జరగ్గా.. ఇప్పుడు ఎన్.బి.కె. 109 సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నారు బాలయ్య. పక్కా మాస్ ఎంటర్టైనర్ గా చిత్రాన్ని బాబీ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నడూ చూడని రీతిలో బాలయ్యను వైలెంట్ గా చూపిస్తానని బాబీ ఇప్పటికే పలుమార్లు తెలిపారు. అయితే కొద్ది రోజుల క్రితం విడుదలైన గ్లింప్స్.. మంచి రెస్పాన్స్ అందుకుంది. అందులో బాలయ్యను ఓ రేంజ్ లో చూపించారు మేకర్స్. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానున్న ఎన్.బి.కె. 109 మూవీకి డాకు మహారాజ్, వీర మాస్, సర్కార్ సీతారాంలో ఏదో ఒక టైటిల్ ఫిక్స్ చేశారని కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. దీపావళికి అనౌన్స్మెంట్ వస్తుందని అంతా అనుకోగా.. రాలేదు. దీపావళి పండగకు టైటిల్ ను విజువల్స్ తో సహా రూపొందించి అనౌన్స్ చేద్దామనుకున్నామని, సీజీ వర్క్ అవ్వలేకపోవడం వల్ల ఇవ్వలేకపోతున్నామని ఎన్.బి.కె. 109 నిర్మాత నాగ వంశీ రీసెంట్ గా తెలిపారు. నవంబర్ రెండో వారంలో అప్డేట్ ఇస్తామని చెప్పారు. దీంతో అంతా అప్డేట్ కోసం వెయిట్ చేస్తున్నారు. అదే సమయంలో ఇప్పుడు కొత్త అప్డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సినిమా క్లైమాక్స్ ను షూట్ చేయడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేస్తున్న మేకర్స్.. కొత్త షెడ్యూల్ లో క్లైమాక్స్ ను చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అందుకు బాలయ్య కూడా పవర్ ఫుల్ గా సిద్ధం అవుతున్నారని వార్తలు వస్తున్నాయి. నెవ్వర్ బిఫోర్ అనేలా క్లైమాక్స్ ను మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ షూట్ అయ్యాక.. బాలయ్య తన డబ్బింగ్ పార్ట్ ను పూర్తి చేయనున్నట్లు టాక్.

# అందరికి మంచి థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ రహస్యం ఇదం జగత్



ఇటీవల తమ ప్రమోషన్ కంటెంట్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్స్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో నేటి తరం ప్రేక్షకులను అలరించే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వున్నాయని ఈ చిత్రం ప్రమోషన్ కంటెంట్ చూస్తే అర్థమవుతోంది. మన పురాణాలు, ఇతిహాసాల గురించి... శ్రీచక్రం గురించి చర్చిస్తూ ఓ కొత్త అనుభూతిని కలిగించడానికి రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. నవంబరు 8న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్శ్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు, ట్రైలర్‌కు అనూహ్యమైన స్పందన వస్తోంది. ఈ ట్రైలర్‌కు ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్‌తో పాటు హీరో సుధీర్‌బాబు తదితరలు ప్రశంసలు కురిపించారు. దర్శకుడు కోమల్ ఆర్ భరద్వాజ్ సినిమా పట్ల ఎంతో పాషన్ వున్న వ్యక్తి. ఈ చిత్రం కోసం ఆయన ఎంతో కష్ట పడ్డాడు. తప్పకుండా ఈ చిత్రం కోమల్ దర్శకత్వ ప్రతిభను నిరూపిస్తుంది. భవిష్యత్‌లో ఆయన నుండి మరిన్ని మంచి సినిమాలు ఎక్స్‌పెక్ట్ చేయ వచ్చు. ఈ సినిమా చిత్రీకరణ మొత్తం యూఎస్‌లోనే జరిగింది. చిత్రీకరణ సమయంలో ఎన్నో ఛాలెంజ్‌లను ఫేస్ చేశాం. అమెరికాలో ఫుల్‌టైమ్ పనిచేస్తూ సినిమా పట్ల పాషన్ వున్న యూఎస్‌లో వున్న వాళ్లకు ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. అందరం ఎంతో తపనతో చేసిన సినిమా ఇది. తప్పకుండా మీరందరు సినిమాను ఎంజాయ్ చేస్తారనే నమ్మకం వుంది' అన్నారు.



# ఎవరూ ఉచితంగా చేయరు

**బాహుబలిలో మనోహరి గీతంలో నర్తించిన నోరా ఫతేహికి ఇటు తెలుగులోను భారీ ఫాలోయింగ్ ఏర్పడింది. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో మతులు చెడగొట్టిన ఈ బ్యూటీ హిందీ డ్యాన్స్ రియాలిటీ షోలలో జడ్జిగా అదరగొడుతూ భారీగా ఆర్జిస్తోంది. మొరాకో నుంచి ముంబైకి ప్రయాణమైన ఈ బ్యూటీ అంతకుముందు కుటుంబ పోషణ కోసం చాలా ఉద్యోగాలు చేసింది. చివరికి షాపింగ్ మాల్ లో కూడా పని చేసానని తెలిపింది. నోరా ఫతేహి ఇటీవల బాలీవుడ్‌లో తన కఠినమైన ప్రయాణం గురించి ఓపెన్‌గా మాట్లాడింది. మెల్‌బోర్న్‌లోని ఐఎఫ్ఎఫ్ఎమ్‌లో రాజీవ్ మసంద్‌తో జరిగిన చిట్ చాట్ లో నోరా చెప్పిన సంగతులు అవాక్కయ్యేలా చేసాయి.**

సినీపరిశ్రమలో ప్రవేశించినప్పుడు కొత్త వ్యక్తిగా తాను అనేక క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కొందో కూడా తెలిపింది. నోరా తనకు సహాయం చేయగలరని భావించిన వ్యక్తులను కలుసుకుంది. కానీ వారిలో హిడెన్ ఉద్దేశ్యాలు వేరుగా ఉన్నాయి. కొందరు ఆమెను పెద్ద ప్రొడక్షన్ హౌస్‌లతో కనెక్ట్ చేస్తామని వాగ్దానం చేశారు. అయితే ఇది భయానక పరిస్థితులకు దారితీసింది. ఇది క్రేజీ లీక్ అప్పటికి నోరాకు కేవలం 22 సంవత్సరాలు. కెనడా నుండి భారతదేశానికి అప్పుడే కొత్తగా వచ్చింది. అయితే ఇక్కడ అవకాశాల కోసం ప్రయత్నించే క్రమంలో కొందరు తప్పుడు వ్యక్తులను నమ్మేసిందట. వారంతా మంచి ఉద్దేశాలను కలిగి ఉన్నారని భావించినట్టు నోరా చెప్పింది. ఇప్పుడు నేను మీతో ఎందుకు వస్తున్నాను? నా నుండి నీకు ఏమి కావాలి? ... అంటే.. స్పష్టంగా.. ఎవరూ ఉచితంగా ఏమీ చేయరు.. ఏదో ఒకటి ఆశిస్తారు. కానీ ఆ సమయంలో దేవుడు ఈ వ్యక్తిని నా దగ్గరకు పంపారు అనుకుని నేను చాలా మంది ఇడియట్‌లను అనుసరించాను!అని చెప్పింది. ఈ వ్యక్తులు ఆమెను సరైన వ్యక్తులకు పరిచయం చేసినా కానీ.. వారిలో కొందరు ప్రతిఫలంగా ఏదైనా కావాలని ఆశించారు. అది అసురక్షి తంగా అనిపించింది.. అని నోరా తెలిపింది. ఇది నన్ను నిజంగా భయానక పరిస్థితులలోకి నెట్టింది. చివరికి ఆ వ్యక్తి చెయ్యండి.. దీని నుండి నాకేమీ రాదు అని అనేవారు. ఇది నిజంగా విచిత్రమైనది అని నోరా గతానుభవాలను గుర్తుచేసుకుంది. నోరా చివరికి నిరాశ పడకుండా ఉండటం నేర్చుకుంది. ఎందుకంటే దీనివల్ల ఇబ్బంది ఎదురవుతుంది తప్ప ప్రయోజనం ఉండదు. నిరాశ చెందక తాను నటనకు సిద్ధంగా ఉన్నానని బలంగా అనుకునేదిట. అయితే చదువుకోవడానికి ఇంటికి తిరిగి వెళ్లిపో వాలని కూడా సిద్ధమైంది. కానీ పరిస్థితులు తనను తాను సరిదిద్దుకునేందుకు సహకరించాయని తెలిపింది. అయితే పరిశ్రమలో తాను ఎదుర్కొన్న తిరస్కరణ అనుభవాలు మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపాయి. దానిని భరించేందుకు చికిత్స కోసం నిపుణుడిని ఆశ్రయించింది. మరో కత్రినా కైఫ్ అవ్వాలనుకుంటున్నావా? అని కొందరు ప్రశ్నించినట్టు కూడా గుర్తు చేసుకుంది నోరా.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.